తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

మంగళవారం 09.04.2024 | సంపుటి : 10 సంచిక : 270 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్









# నా సర్కారుపై కుట్ర జరుగుతోంది

## భాజపా, బీఆర్ఎస్‌లు గూడుపుఠాణీ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణ



- కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశా
- రూ.4 వేల కోట్లతో ప్రాజెక్టును తీసుకొచ్చా
- గ్యారెంటీలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు
- కాంగ్రెస్ నేతలతో ముఖ్యమంత్రి సమీక్ష
- భారీ మెజార్టీయే లక్ష్యంగా దిశానిర్దేశం

**హైదరాబాద్,ఏప్రిల్8(జనంసాక్షి):** కొడంగల్‌లో తనని కింద పడేయాలని కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని.. 75 ఏళ్లలో కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొడంగల్ పర్యటనలో ఉన్న ఆయన సోమవారం సాయంత్రం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కొడంగల్‌కు తాను మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్ తీసుకొచ్చానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్ ప్రాంతాన్ని 4 వేల కోట్ల రూపాయలతో నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తీసుకొచ్చానని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా తీసుకొచ్చారా అని బీజేపీ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను సీఎం ప్రశ్నించారు.

మిగతా 2లో..

## ఎమ్మెల్సీ కవితకు మధ్యంతర బెయిల్‌కు కోర్టు 'నో'



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ తిరస్కరించింది. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను కొట్టేసింది. చిన్న కుమా రుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరి పిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా, బెయిల్ పిటిషన్ కొట్టేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. సీబీఐ స్పెషల్ కోర్ట్ జడ్జి కావేరి భవేజా కవితకు బెయిల్ నిరాకరిస్తూ తీర్పును వెలువరించారు. ఏప్రిల్ 4న కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

మిగతా 2లో..

## ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేరాలి

రాష్ట్రప్రజలకు సీఎం రేవంత్ ఉగాది పండుగ శుభాకాంక్షలు

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది.

మిగతా 2లో..

## ముఖ్యమంత్రి రేవంత్‌కు తప్పిన ముప్పు

కొడంగల్‌కు వెళ్తుండగా కాన్వాయ్‌లో పేలిన టైరు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. రేవంత్ కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారు టైర్ పంక్చర్ అయి ఒక్కసారిగా పేలింది. దీంతో కారు సడెన్‌గా ఆగిపోయింది. హైదరాబాద్

మిగతా 7లో..




## కృష్ణా జలాల వివాదంపై ఏపీ నిర్లక్ష్యం వహిస్తోంది


గడువు కావాలని కోరిన ఆ రాష్ట్ర విజ్ఞప్తిని తోసిపుచ్చిన ట్రైబ్యునల్

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా నదీ జలాల వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకున్నది. కృష్ణా జలాల వివాదంలో వివరణ దాఖలు చేసేందుకు గడువు కావాలని ఏపీ ప్రభుత్వం ట్రైబ్యునల్ కోరింది. అయితే, ఇందుకు ట్రైబ్యునల్ నిరాకరించింది. జూన్ వరకు సమయం ఇవ్వాలని ఏపీ చేసిన విజ్ఞప్తిని ట్రైబ్యునల్ తోసిపుచ్చింది. అయితే, కృష్ణా నదీ జలాల విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పూర్తి వివరణ దాఖలు చేసేందుకు మరికొంత సమయం పడుతుందని, ఈ మేరకు గడువు కోరుతూ దరఖాస్తు చేసింది.ఏపీలో ఎన్నికల నేపథ్యంలో గడువును జూన్

మిగతా 7లో..

## సీఎం రేవంత్ రెడ్డి ఇంటిదగ్గరే అడ్డా

ఫోన్ ట్యాపింగ్‌లో వెలుగులోకి సంచలన విషయాలు



**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో లోతుగా వెళ్లే కొద్దీ సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. జూబ్లీ హిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలోని ఓ గెస్ట్ హౌస్ లో సోమవారం ఉదయం పోలీసులు సోదాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ నవీన్‌ది తెలుస్తోంది. ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ కోసం ఈ గెస్ట్ హౌస్ నే ప్రణీత్ రావు బృందండెన్‌గా

మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్‌లో నా పాత్రలేదు

నా గెస్ట్ హౌస్‌లో ఎలాంటి తనిఖీలు జరగలేదు

ఆ వ్యవహారంతో నాకు సంబంధం లేదు : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్

**హైదరాబాద్(జనంసాక్షి):** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.నవీన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరుగుతున్న ప్రచారం అవాస్తవమన్నారు. ఈ కేసులోకి తనను కుట్రపూరితంగా లాగే ప్రయత్నం చేస్తున్నారని

మిగతా 2లో..

## కాళేశ్వరం పేరుతో దోచుకున్నారు

రైతులను రెచ్చగొట్టే పనిలో బీఆర్ఎస్ : మంత్రి పొంగులేటి



**ఖమ్మం(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో బిఆర్ఎస్ దొంగ ఏడ్పులు ఏడ్వాల్సిన అవసరం లేదన్నారు. కరువుకు తామే కారణమంటూ చెప్పడం సిగ్గుచేటన్నారు. సోమవారం

మిగతా 2లో..

## ప్రశ్నిస్తే జైలుకే..

దేశంలో నియంతృత్వం సాగుతోంది

యువతకోసం కొత్త చట్టం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

నిరుద్యోగ యువతకు హామీ

**సియో,ఏప్రిల్8(జనంసాక్షి):** భాజపాకు లొంగని వారికి, వారి అన్యాయాలన్ని ఎదురించి ప్రశ్నించిన వారిని జైలుకు పంపడమే మోదీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆ రోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కాంగ్రెస్ అగ్రనేత

మిగతా 2లో..



## కాంగ్రెస్‌కు పేదలంటే పట్టదు : మోదీ

ఆ పార్టీ హక్కులను హరిస్తోంది

గత పదేళ్లలో దేశం దూసుకుపోతోంది

చత్తీస్‌గఢ్ పర్యటనలో ప్రధాని మోదీ

**చత్తీస్‌గఢ్(జనంసాక్షి):** మావోయిస్టుల కంచుకోట బస్తరలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రధాని నరేంద్ర మోదీ. చత్తీస్‌గడ్‌లో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొమ్మును లూటీ చేసిందని ఆరోపించారు మోదీ.

మిగతా 2లో..






## ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేరాలి

కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌కు పేదలంటే పట్టదు

తాను అవినీతిపై యుద్ధం ప్రకటిస్తే విపక్షాలు మోదీ గ్యారంటీలపై విషం చిమ్ముతున్నాయని మండిపడ్డారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా అవినీతిని అంతం చేస్తానని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో జరిగిన విజయ్ సంకల్ప్ శంఖనాద్ మహారాలీలో ప్రసంగించిన ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. పేదల గురించి కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ నేతలు పేదల హక్కులను లాక్కున్నారని ఆరోపించారు. పేదలకు హక్కులు కల్పించి సగౌర్వంగా జీవించేలా చేశామన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం మరోసారి మోదీ సర్కార్ అంటున్నారు. దేశంలోని ప్రతి పేదవాడికి నేను అండగా ఉంటానని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు.. బీజేపీ ప్రభుత్వం పేదల కోసం ఒక్కొక్కటిగా పథకాలు తీసుకువచ్చి వారి హక్కులను కల్పించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి ఫలితంగానే దేశంలో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారన్నారు. పేదవారి ప్రతి ఆందోళనను తొలగించే వరకు విశ్రమించనని నిర్ణయించుకున్నానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రారంభించామన్నారు. ఆయుష్మాన్ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. దశాబ్దాల తర్వాత దేశం సుస్థిరమైన, బలమైన బీజేపీ ప్రభుత్వాన్ని చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పేదల సంక్షేమమే మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. స్వాతంత్ర్యానంతరం పేదల అవసరాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు దశాబ్దాలుగా పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదల గురించి పట్టించుకోలేదు, వారి సమస్యలను అర్థం చేసుకోలేదు. కాంగ్రెస్ కుటుంబంలోని ధనవంతులకు ద్రవ్యోల్బణం అంటే అర్థం కాలేదన్నార ప్రధాని మోదీ. పేదలకు ఉచితంగా రేషన్, వ్యాక్సిన్ ఇచ్చామని ప్రధాని మోదీ అన్నారు. కరోనా కాలాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాని మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రజలు భారతదేశం ఎలా మనుగడ సాగిస్తుందని చెప్పేవారు? కాంగ్రెస్ హయాంలో దేశంలో వ్యాక్సిన్ రావడానికి దశాబ్దాలు పట్టేది. భారత దేశంలోని ప్రతి పేదవాడికి అండగా ఉంటానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. పేదలకు ఉచితంగా వ్యాక్సిన్, ఉచితంగా రేషన్ ఇచ్చామని గుర్తు చేశారు. 2014కి ముందు లక్షల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి వస్తే, అదీ గ్రామాలకు 15 పైసలు మాత్రమే వచ్చేవి. మిగిలిన 85 పైసలను కాంగ్రెస్ వారే కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ దోచుకునే ఈ వ్యవస్థను ఆపానని స్పష్టం చేశారు మోదీ. అవినీతిపరుల నల్లధనాన్ని అడ్డుకున్నానని, . బీజేపీ ప్రభుత్వం తన పదేళ్లలో రూ.34 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పంపించినట్లు ప్రధాని మోదీ తెలిపారు.

## పసలేని పిటిషన్లు

**ప్రచారం కోసమే ఆర్భాటాలు ● ఢిల్లీ సీఎం తప్పించాలంటూ పిటిషన్ ● తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్9(జనంసాక్షి):** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయన తీహార్ జైలు నుంచే పాలన సాగిస్తున్నారు. ఈక్రమంలోనే పలువురు కేజ్రీవాల్ ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలంటూ కోర్టుకు వెళ్లారు. జైలులో ఉంటూ సమర్థవంతమైన పాలన అందించలేరంటూ తక్షణమే పదవి నుంచి రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పలువురు కోర్టుకు వెళ్లారు. ఆప్ మాజీ ఎమ్మెల్యే సందీప్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం ఇది కేవలం పబ్లిసిటీ కోసం చేసిన పని అని వ్యాఖ్యానించింది. ఈ మేరకు జస్టిస్ ప్రసాద్ కోర్టు సమయాన్ని వృదా చేస్తున్నారని సీరియస్ అయ్యారు. ముఖ్యమంత్రిగా కొనసాగడం కొనసాగకపోవడం అనేది కేజ్రీవాల్ వ్యక్తిగత అభిప్రాయం అని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించడంలో కేజ్రీవాల్ అసమర్థత కలిగి ఉన్నారని ఆరోపిస్తూ సందీప్ కుమార్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గతంలోనూ కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలంటూ దాఖలైన రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను హైకోర్టు తిరస్కరించింది. ఏప్రిల్ 4న తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్, జస్టిస్ మన్మీత్ పీఎస్ అరోరాలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై పిటిషన్ ను స్వీకరించేందుకు నిరాకరించింది.

### మోదీపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

**దిల్లీ(జనంసాక్షి):** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఘాటు వ్యాఖ్యలపై ఆ పార్టీ మండిపడింది.దీంతో ఆయనపై ఎన్నికల కమిషన్ (ఈసీ)కి సోమవారం ఫిర్యాదు చేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు."సల్మాన్ ఖుర్షీద్, ముకుల్ వాస్నిక్, పవన్ ఖేరా, గుర్దీప్ సప్పల్‌లతో కూడిన కాంగ్రెస్ బృందం నేడు ఎన్నికల కమిషన్‌ను కలిసింది. ఈసీకి మొత్తం ఆరు ఫిర్యాదులు ఇవ్వగా.. అందులో రెండు ప్రధానిపై ఉన్నాయి. ఈసీ తన స్వతంత్రతను ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైంది" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో భాజపా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అది ముస్లిం లీగ్ మేనిఫెస్టో మాదిరిగానే కనిపిస్తోందన్నారు.

# నా సర్కారుపై కుట్ర జరుగుతోంది



కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర చేస్తున్నారన్నారు."అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా? రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా? ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్ లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని స్పష్టం చేశారు.ఓట్ల కోసం మతాల మధ్య గొడవలు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారని.. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ మళ్లీ ఓటేస్తే చంద్రమండలానికి రాజవుతారా అని మండిపడ్డారు."మనల్ని దెబ్బ తీయడానికి పన్నాగాలు పన్నుతున్నారు. ఇది రేవంత్ రెడ్డిని దెబ్బతీయడం కాదు.. కొడంగల్ అభివృద్ధిని దెబ్బతీయడం. నేను ఎక్కడున్నా నా గుండె చప్పుడు కొడంగల్ మాత్రమే. కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. నాతో కొట్లాడే హక్కు మీకుంది. పట్టు పట్టి పని చేయించుకునే అధికారం మీకుంది. రాష్ట్రానికే నాయకత్వం వహించే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి 50వేల మెజారిటీ అందించాలి. కొడంగల్ పై జరిగే కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను 14 సీట్లలో గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

అందుకు తగ్గట్టుగానే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు, శ్రేణులకు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటుపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. కొడంగల్‌లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తీసుకురావడంపై దృష్టి సారించారు. సోమవారం (ఏప్రిల్ 8) మండలాలవారీగా కాంగ్రెస్ నేతలతో సమీక్ష నిర్వహిస్తున్నారు. నేతలకు, కార్యకర్తలకు ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ తరపున మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇక బీజేపీ తరపున మాజీమంత్రి డీకే అరుణ బరిలో ఉన్నారు. కచ్చితంగా ఈసారి ఎంపీగా గెలవాలని భావిస్తున్న డీకే అరుణ.. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి మరోసారి ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. మూడు పార్టీలకు మహబూబ్‌నగర్‌లో పట్టు ఉండటంతో.. ఇక్కడ త్రిముఖ పోటీ ఉండొచ్చనే ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధించడంపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి పెట్టారు.

## కాళేశ్వరం పేరుతో దోచుకున్నారు

**మంత్రి పొంగులేటి**

వైరా నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని.. రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.సాగర్ జలాలతో ఈ ప్రాంత చెరువులు, కుంటలను నింపి త్రాగునీటి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నదన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి అని.. వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుందని వెల్లడించారు. వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుపిస్తున్నారన్నారు. వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయని.. వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసిందని మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ప్రశ్నిస్తే జైలుకే..

రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల మహిళల ఖాతాల్లోకి ఏటా లక్ష రూపాయలను జమ చేస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. ఇదిలా ఉంటే.. లోక్ సభ ఎన్నికల్లో మండల స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, కేంద్ర మంత్రి ఫగ్గన్‌సింగ్ కులస్తేపై కాంగ్రెస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఓంకార్‌సింగ్ మార్కమ్‌ను బరిలోకి దింపింది. ఈ క్రమంలో.. సియోని జిల్లాలోని ధనోరాలో రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు గ్యారెంటీ అప్రెంటీస్‌షిప్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. తమ మేనిఫెస్టోలో మూడు నాలుగు విప్లవాత్మకమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు, వెనుకబడిన తరగతులు, పేద కుటుంబాలకు చెందిన మహిళల బ్యాంకు ఖాతాలకు లక్ష రూపాయలను బదిలీ చేయడం వంటివి. ఈ విధంగా తాము ప్రతి నెలా మీ ఖాతాలకు వేల రూపాయలు పంపుతామని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లకు చెల్లించే మొత్తాన్ని రెట్టింపు చేస్తామని మేనిఫెస్టోలో ఉంచామని రాహుల్ గాంధీ చెప్పారు.నిరుద్యోగ యువతకు రాహుల్ గాంధీ హామీల వర్షం కురిపించారు. దేశంలోని ప్రతి నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో ఒక సంవత్సరం అప్రెంటిస్‌షిప్ పొందేలా తాము కొత్త చట్టాన్ని కూడా తీసుకువస్తామని తెలిపారు. ఆ సమయంలో వారికి జీతభత్యం అందిస్తామన్నారు. శిక్షణ పూర్తయ్యాక మంచి పనితీరు కనబరిస్తే అదే చోట ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. మరోవైపు.. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఉద్యోగాల్లో కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలికి, ప్రభుత్వ రంగంలోని 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అంతేకాకుండా.. రైతులు తమ పంటలకు సరిపడా ఎంఎస్‌పి వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేస్తుందని, దీని కోసం వారు చాలా కాలంగా ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు.

## ఎమ్మెల్యే కవితకు మధ్యంతర బెయిల్‌కు కోర్టు


పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం.. మహిళగా, ఎమ్మెల్సీగా ఉన్నందున.. ముఖ్యంగా తన చిన్న కుమారుడుకి 11వ తరగతి పరీక్షలు ఉన్నందున ఏప్రిల్ 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఈ మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. అయితే కవిత చిన్నకొడుకు ఒంటరిగా ఏంలేడు. కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నారు.పరీక్షలు ఉన్నాయని మధ్యంతర బెయిల్ అడుగుతున్నారు, కానీ పరీక్షల్లో కొన్ని ఇప్పటికే అయిపో యాయి. కవిత కుమారు డికి ఎగ్జామ్ యాంజైటీ ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదు అని ఈడీ తరపు న్యాయవాది తెలిపారు. కవితకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయి. లిక్కర్ కేసులో ప్లాన్ కవిత. కవిత మొబైల్ ఫోన్లను మార్చారు. ఆధారాలు ధ్వంసం చేశారు. ఫోన్లలో సమాచారాన్ని డిలీట్ చేశారు. 9 ఫోన్లలో డేటా డిలీట్ చేశారు. మొత్తం 10 ఫోన్లను ఫోరెన్సిక్ లాబ్‌కు పంపాం. 9 ఫోన్లను ఫార్మాట్ చేశారు. లిక్కర్ కేసులో కవిత పాత్రపై దర్యాప్తు కొనసాగు తుంది. కవిత బ్యాంకు ఖాతాలు, ఐటీఆర్ వివరాలు,కుటుంబ వ్యాపార వివరాలు ఇవ్వలేదు. ఫోరెన్సిక్ లాబ్ డేటా ప్రకారం 4 ఫోన్లు ఫార్మాట్ చేయబడ్డాయి. కేసు దర్యాప్తు కీలక దశలో ఉంది.. ఈ సమయం లో కవితకు బెయిల్ ఇవ్వడం కేసు దర్యాప్తుకు ఆటంకం కలుగుతుంది. లిక్కర్ వ్యాపారంలో కవిత వాటా 33 శాతం. మాగుంట రాఘవరెడ్డి వాటా 33 శాతం. దినేష్ అరోరా అప్రూవర్ మారాకా అన్ని విషయాలు చెప్పాడు. వంద కోట్ల రూపాయలు కవిత ఆలోచన మేరకే ఆమ్ ఆద్మీ పార్టీకి ముడుపుల రూపంలో ఇచ్చారు. బుచ్చిబాబు ఫోన్ నుంచి డేటా రికవరీ చేశాము. ఆ డేటా ఆధారంగా కవితను విచారించాము. అరుణ్ పిళ్ళైతో కవితను విచా రించాము. అప్రూవల్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరే కంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారు' అని న్యాయవాది జోయబ్ హోస్సేన్ వెల్లడించారు. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను జడ్జికి సమర్పిం చారు. అలాగే కవితకు బెయిల్ ఇవ్వాలన్న వాదనను తిరస్కరించాలని కోర్టును ఈడీ తరపు న్యాయవాది జోయబ్ హోస్సేన్ కోర్టును కోరారు.

## మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడి అరెస్ట్

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రజాభవన్ వద్ద జరిగిన కారు ప్రమాదం కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రజాభవన్ వద్ద జరిగిన ప్రమాదం తర్వాత షకీల్ కుమారుడు రహేల్ దుబాయ్ పారిపోయాడు. దీంతో ఆయనపై లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. ఇన్ని రోజుల తర్వాత దుబాయ్ నుంచి వచ్చిన రహేల్‌ను పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు.గతేడాది డిసెంబర్ 23 అర్ధరాత్రిలో ప్రజాభవన్ వద్ద ప్రమాదం జరిగింది. బీఎండబ్ల్యూ కారుతో వచ్చిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడు రహేల్ బారికేడ్లను తొక్కుకుంటూ వెళ్లిపోయాడు. కేసు నుంచి తప్పించుకోవడానికి తన స్థానంలో వేరే డ్రైవర్‌ను కూర్చోబెట్టాడు. కేసు రిజిస్టర్ చేసిన తర్వాత విచారిస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. స్థానికులను విచారించిన పోలీసులు సిసిటీవీ ఫుటేజ్ పరిశీలించారు. అనంతరం డ్రైవింగ్ చేసింది రహేల్ అని నిర్ధారించారు. అప్పటికే డ్రైవింగ్ సీటులో ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి పరీక్షలు చేశారు. కారు బీభత్సం సృష్టించిన తర్వాత అందులో ఓ వ్యక్తి పరారైనట్టు గుర్తించారు. ఈ ఎపిసోడ్‌లో పోలీసులతో ఎమ్మెల్యే అనుచరులు కుమ్మక్కై.. రహేల్‌ను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపణలు వచ్చాయి. ఆ దిశగా పోలీసులు కేసు విచారిస్తే... సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతను దుబాయ్ పారిపోయినట్టు గుర్తించారు. దీంతో పోలీసులు ఆయనపై లుక్‌అవుట్ నోటీసులు ఇష్యూ చేశారు. దీనిపై రహేల్ తరపున న్యాయవాదులు కోర్టును సైతం ఆశ్రయించినా వారికి ఊరట లభించలేదు. ప్రమాదం జరిగిన తర్వాత రహేల్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

## సీఎం రేవంత్ ఇంటిదగ్గరే అడ్డా..

మార్చుకుని ఉంటుందని దర్యాప్తు బృందం భావిస్తోంది. సీఎం రేవంత్ ఇంటికి కూతవేటు దూరంలో ఉండడం తోనే తమ పని అక్కడి నుంచే సులువు అవుతుందని ఆ టీం భావించినట్లు చెబుతున్నారు. ఈ గెస్ట్ హౌస్ నుంచే అడిషనల్ ఎస్పీ భుజంగరావు ట్యాపింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం. నిందితులు విచారణలో వెల్లడించిన సమాచారం మేరకే పోలీసులు ఇప్పుడు గెస్ట్ హౌస్ లో సోదాలు నిర్వహించారు. ఫోన్ ట్యాపింగ్ ఆపరేషన్ కు పొలిటికల్ ఇంటెలిజెన్స్ ఆఫీస్ కంటే నవీన్ రావు గెస్ట్ హౌస్ మేలని.. ఇక్కడే మీటింగ్ పెట్టి తతంగం అంతా నడిపినట్లు దర్యాప్తులో నిందితులు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి త్వరలో నవీన్ రావును దర్యాప్తు బృందం పిలిచి విచారించనున్నట్లు సమాచారం. అటు, ఈ వ్యవహారం నల్గొండ జిల్లాలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను సైతం ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా డబ్బు పంపిణీతో పాటు వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశారనే ఆరోపణలున్నాయి. దీనిపైనా దర్యాప్తు బృందం విచారిస్తోంది. అయితే, ఫోన్ ట్యాపింగ్ కు వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ నుంచే సమకూర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మాదాపూర్ లోని ఓ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇందుకు సంబంధించి టెక్నలాజికల్ టూల్ ను అందించే కన్‌స్టలెన్సీగా వ్యవహరించినట్లు తేలింది. టెలీ కమ్యూనికేషన్ రంగంలో అపార అనుభవం ఉన్న ఆ కంపెనీ ద్వారానే సాఫ్ట్ వేర్ ను సమకూర్చుకున్న ప్రణీత్ బృందం.. దీన్ని అక్రమ వ్యవహారాలకు వినియోగించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎస్ఐబీలోనే రెండు ప్రత్యేక గదులు ట్యాపింగ్ వ్యవహారానికి కేంద్రంగా ఉన్నాయని.. బయటి ప్రాంతాల్లో సర్వర్లు పెట్టి నిఘా ఉంచలేదని ఇప్పటివరకూ జరిగిన దర్యాప్తులో తేలింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే ఫోన్ ట్యాపింగ్ నిలిపేసినట్లు దర్యాప్తులో తేలింది. ఎస్ఐబీలో 17 కంప్యూటర్లలోని 42 హార్డ్ డిస్క్ లను తీసేసి.. వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చారని తెలుస్తోంది. ఈ కారణంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం కూడా లేకుండా పోయిందని సమాచారం. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఇచ్చిన సమాచారం ఆధారంగానే మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ శకలాలను స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మొదట మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు ను అరెస్ట్ చేసింది. విచారణలో ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా నేతల ఫోన్లు ట్యాప్ చేసి వారి ఎన్నికల సంబంధిత, వ్యక్తిగత విషయాలపై నిఘా పెట్టారని అభియోగాలున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన సమయంలో ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ఆడియో రికార్డు చేసిన హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మార్చి 28న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావును పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.



## కాశ్మీర్‌లో పొత్తు కుదిరింది

**చెరో 3 సీట్లలో పోటీచేయనున్న కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** జమ్మూకశ్మీర్ లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది. సీట్ల పంపకాలు ఖరారైనట్లు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోమవారంనాడు ప్రకటించారు. పొత్తులో భాగంగా జమ్మూకశ్మీర్, లడఖ్‌లో చెరో 3 సీట్లలో ఎన్‌సీ, కాంగ్రెస్ పోటీ చేయనునట్టు తెలిపారు. ఉదంపూర్, జమ్మూ, లధక్ సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తారని, అనంతనాగ్, శ్రీనగర్, బారాముల్లాలో నేషనల్ కాన్ఫరెన్స్ పోటీ చేస్తుందని ఒమర్ ప్రకటించారు. తాము కలిసికట్టుగా 6 సీట్లు గెలుచుకునేందుకు పనిచేస్తామని చెప్పారు. పీడీపీకి సీట్ల షేరింగ్ విషయంలో దూరంగా జరగడంపై అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, గరిష్టంగా 6 సీట్లు మాత్రమే ఉన్న రాష్ట్రంలో కానీ ప్రాంతంలో కానీ ఇచ్చిపుచ్చుకునేందుకు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. అందులోనూ 3 సీట్లు ఎన్‌సీకే ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్, ఎన్‌సీ చెరో 3 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరి ఆప్షన్లు వారికి ఉంటాయని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా పోరాటానికి 27కు పైగా పార్టీలతో ఏర్పడిన 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ భాగస్వాములుగా ఉన్నాయి.

## బీజేపీ పాలనలో మీడియా స్వేచ్ఛ కనుమరుగైంది


**కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపణ**

కేరళ,ఏప్రిల్8(ఆర్ఎన్ఎ): బీజేపీ పాలనలో మీడియా స్వేచ్ఛ కనుమరుగైందని, వారి పాలనను కీర్తించని సంస్థలను.. సంఘ్ పరివార్ నిర్దాక్షిణ్యంగా టార్గెట్ చేస్తోందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం ఆరోపించారు. బీబీసీకి చెందిన ఇండియన్ న్యూస్‌రూమ్ కార్యకలాపాలను నిలిపివేసినట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. యుకె ఆధారిత బీబీసీ ఇటీవల భారతదేశంలో తన కార్యకలాపాలను దేశంలోని విదేశీ పెట్టుబడి నిబంధనలకు అనుగుణంగా పునర్నిర్మించింది. మీడియాను ఉద్దేశించి విజయన్ మాట్లాడుతూ, ఆదాయపు పన్ను శాఖ నిరంతర ప్రతీకార చర్యల కారణంగా బీబీసీ ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని నివేదికలు పేర్కొన్నాయి. "బీజేపీ పాలనలో మీడియా స్వేచ్ఛ కనుమరుగైంది, పాలనను కీర్తించని మీడియా సంస్థలను సంఘ్ పరివార్ నిర్దాక్షిణ్యంగా లక్ష్యంగా చేసుకుంటోంది." అని విజయన్ అన్నారు. నిరంకుశ పాలనలు ఎల్లప్పుడూ మీడియాను నియంత్రించడానికి ప్రయత్నిస్తాయని, భారతదేశంలోని ఎమర్జెన్సీ యుగాన్ని గుర్తుకు తెచ్చే లక్షణాలు బీజేపీ పాలనలో మళ్లీ పుంజుకుంటున్నాయని ఆయన అన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో భారత్ ర్యాంకింగ్ క్రమంగా క్షీణిస్తోందన్నారు. "పారిస్‌కు చెందిన రిపోర్టర్స్ విథౌట్ బోర్డర్స్ 2023 నివేదిక ప్రకారం, 180 దేశాలలో భారతదేశం పత్రికా స్వేచ్ఛ ర్యాంకింగ్ 150 నుంచి 161కి పడిపోయింది" అని సీనియర్ లెఫ్ట్ నాయకుడు చెప్పారు. సంఘ్ పరివార్‌కు వ్యతిరేకంగా రిపోర్టు చేసే సాహసం చేసే జర్నలిస్టులపై కనికరం లేకుండా దాడులు చేయడాన్ని దేశం చూస్తోందన్నారు. ఢిల్లీ అల్లర్ల కవరేజీపై కేరళలోని రెండు వార్తా సంస్థల లైసెన్స్‌లను రద్దు చేసిన 2020 ఘటనను కూడా విజయన్ ప్రస్తావించారు. కేరళలో ఒకే దశ లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 26న జరగనుండగా, జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

### ఫోన్ ట్యాపింగ్‌లో నా పాత్రలేదు

మండిపడ్డారు. తన గెస్ట్ హౌస్‌లో ఎలాంటి పోలీసు తనిఖీలు జరగలేదని స్పష్టం చేశారు.ఈ విషయమై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. తన గెస్ట్ హౌస్ అడ్డాగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు... పోలీసు అధికారుల భేటీలు జరిగినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదన్నారు. దీనిపై తాను పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నారు. తనపై దుష్ప్రచారం చేసేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ ఎన్నికల శంఖారావం



**హైదరాబాద్(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13 నుంచి ఆయన ప్రజల్లోకి రానున్నారు. ఆ రోజు చేవెళ్ల బహిరంగ సభలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. బహిరంగ సభల కంటే బస్సు యాత్రల వైపే గులాబీ బాస్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రతి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి బస్సు యాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పాల్గొననున్నట్లు సమాచారం. చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచే బస్సు యాత్ర ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ నెల 13న కేసీఆర్ చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎండిన పంటలను పరిశీలించాలని కేసీఆర్ ఇటీవల పొలంబాట పట్టారు. అందులో భాగంగా ఈ నెల 5న కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. పలు నియోజకవర్గాల్లో ఎండిన పంటలు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు ధైర్యంగా ఉండాలని.. బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పలువురు రైతులు ఆయనకు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గులాబీ బాస్ దృష్టికి తెచ్చారు. మంచినీళ్లకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కొందరు చెప్పారు. దీనిపై స్పందించిన కేసీఆర్.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు జనగామసూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో కేసీఆర్ పర్యటించారు. తెలంగాణలో అన్నదాతలు మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుందని అనుకోలేదని.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అంతా ఆలోచించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. పంటలు పరిశీలించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న తెలంగాణకు స్వల్ప కాలంలోనే ఈ దుస్థితి ఎందుకు రావాలి.?. సాగునీళ్లు ఇస్తారని నమ్మి రైతులు పంటలు వేసుకున్నారని.. ముందే చెబితే వేసుకునే వాళ్లం కాదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఇంత కష్టకాలం వస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు.' అని కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

# కామారెడ్డిలో అవినీతికి ఆజ్యం పోసింది ఆ నలుగురే..

- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 8 జనం సాక్షి) :** కామారెడ్డి లో అవినీతికి ఆజ్యం పోసింది, ప్రధాన పార్టీలకు చెందిన ఆ నలుగురేనని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండా కాలంలో ఎస్ డి ఎఫ్ నిధులు తాగునీటి కోసం పెడితే వాటిని సీసీ రోడ్డులకి మళ్లించారని, కామారెడ్డి అభివృద్ధి కోసం కౌన్సిలర్ లు అందరూ కలిసి పార్టీలకు అతీతంగా మంచి వ్యక్తిని చైర్మెన్ గా ఎన్నుకోవాలని,కామారెడ్డి పట్టణ ప్రజల ప్రగతి కోసం అందరం కలిసి ఇప్పుడు ఉన్న 44 కోట్ల అప్పు తీర్చి అభివృద్ధి పథంలో నడిపిద్దామని, కామారెడ్డిలో ఇకపై రూపాయి అవినీతి జరగనివ్వను, అవసరమైతే మారో యుద్ధానికి సిద్ధమన్నారు.ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కాంగ్రెస్ అవిశ్వాసం పేరిట రాజకీయం చేస్తోందని విమర్శించారు.కౌన్సిలర్ లు అందరూ కలిసి పార్టీలకు అతీతంగా చైర్మెన్ ను ఎన్నుకొనే పరిస్థితి లేకపోతే బీజేపీ కూడా చైర్మెన్ రేసులో ఉంటుందన్నారు.కామారెడ్డిలో రాజకీయ మార్పు రావాలని కోరుకున్నానని, అవినీతి రహిత కామారెడ్డిగా చూడటమే నా లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే అవిశ్వాసం పెట్టి పదవుల నుంచి దింపేయడం రివాజుగా మారిందని,రాజకీయ స్వలాభం కోసమే ఏ ప్రభుత్వం ఉంటే ఆ పార్టీలోకి మారడం మంచి పద్ధతి కాదన్నారు.కామారెడ్డి మున్సిపాలిటీలో గత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 12, బీజేపీ 8, స్వతంత్రులు 6, బీఆర్ఎస్ 29 కౌన్సిలర్ స్థానాలు గెలిచారని,కాలక్రమేణా కౌన్సిలర్లు పార్టీలు మారుతూ వస్తున్నారని,ప్రస్తుతం నాలుగు కౌన్సిలర్ స్థానాలు ఉన్న కాంగ్రెస్ 27 కు చేరుకుందిని,చైర్మన్ నిట్టు జాహ్నవిపై అవిశ్వాసం పెట్టడంతో చైర్మన్ పార్టీకి సంబంధించిన 10 మంది అవిశ్వాసానికి మద్దతిచ్చి చైర్మన్ ను పదవి నుంచి తప్పించారని,కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి అంతమైందని. ఇకపై నీతివంతమైన పాలన అందిస్తామని ప్రకటించారు అవినీతి పరులు ఎవరు.. అవినీతికి సంబంధించి ఆధారాలున్నాయా అవినీతి అంతా చైర్మన్ నిట్టు జాహ్నవి చేసారా,సర్వే నంబర్ 6 లో ఉన్న నలుగురు వ్యక్తులే మళ్ళీ ఫామ్ లోకి వచ్చారని, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ముజీబోద్దీన్ 10 మంది కౌన్సిలర్లను అవిశ్వాసానికి ఓటయ్యాలని ఎలా పంపిస్తారని,వీళ్లంతా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను కాదని వెళ్ళారా అని ప్రశ్నించారు. జయశంకర్ కాలనిలో ఉన్న 20 ఎకరాల అసైన్ ల్యాండ్ కబ్జా చేసిందెవరని,ఆ భూములు మాజీ ఎమ్మెల్యే కొడుకు గంప శశాంక్, ఆయన కూతురు పేర్ల మీద రిజిస్టర్ కాలేదా అని అన్నారు.ఎన్నికలప్పుడు 1000 గజాలు క్యాన్సిల్ చేసుకోలేదా అని,ఈ అవినీతి అంతా చేసిందెవరని గంప గోవర్ధన్, ముజీబోద్దీన్, నయీమ్ కాదా అని ఆరోపించారు.



# ఖమ్మం జిల్లాపైనా ఫోన్ ట్యాపింగ్ నీడ

- బీఆర్ఎస్ నేతలపై అజేయుడి పడగ
- ఖాకీ ఉన్నతాధికారి కనుసన్నల్లో వ్యవహారం
- పొంగులేటి, తుమ్మల, వద్దిరాజు ఫోన్ల ట్యాపింగ్.?
- మరెందరినో తన అదుపులో పెట్టుకునేందుకు ఎత్తుగడ
- నేలకొండపల్లి కేంద్రంగా సాగిన తంతు




తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో గుబులు రేపుతున్న అంశం ఫోన్ ట్యాపింగ్. అధికార, ప్రతిపక్షాల నడుమ భగ్గుమంటున్న బర్నింగ్ ఇష్యు ఇది. అయితే తాజాగా దీని మూలాలు ఖమ్మం జిల్లాలోనూ బయట పడుతున్నాయి. జిల్లాకు చెందిన నాటి అమాత్యుడు ఒక మాజీ పోలీస్ బాస్ ని అడ్డం పెట్టుకుని ఈ ఫోన్ ట్యాపింగ్ బాగోతానికి తెర లేపినట్లు తెలుస్తోంది. జిల్లాలోని నేలకొండపల్లి మండలం రాజేశ్వపురం కేంద్రంగా ఒక వార్ రూమ్ ని ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి తమకు కావాల్సిన ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసేందుకు పథక రచన చేశారు. సదరు మాజీ పోలీస్ అధికారి అమాత్యునితో తుదికంటా అంటగాగి చివరికి అధికారం కోల్పోయే క్రమంలో ఉద్యోగానికి విరమణ ప్రకటించాడు. ఆ అధికారి సాంకేతిక అండదండలతో అమాత్యుడు ఇష్టారీతిన ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడినట్లు తెలుస్తోంది.

**ఆ ముగ్గురి ఫోన్లు ట్యాప్..**

జిల్లాలో కీలక నేతలుగా వ్యవహరిస్తూ అజేయుడిగా చెప్పుకునే అమాత్యునికి కొరగాని కొయ్యల్లా మారిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వద్దిరాజు రవి చంద్ర ఫోన్లు ట్యాప్ చేసినట్లు సమాచారం. నాడు బీఆర్ఎస్ లో కొనసాగుతున్న ఈ నేతల ప్రతి కదలికను ఒడిసి పట్టేందుకు ఈ అస్త్రాన్ని ప్రయోగించినట్లు తెలుస్తోంది. పార్టీలో అసమ్మతి రాజేస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు గులాబీ బాస్ కు చేరవేసేందుకు ఈ అస్త్రాన్ని ఆయన భేషుగ్గా ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. అలాగే ఎన్నికలకు ముందు ప్లేటు ఫిరాయిస్తారన్న అనుమానం ఉన్న నాయకులపైన కూడా ట్యాపింగ్ వల విసిరి వారిని బెదిరించి మరీ పార్టీ వీడకుండా అడ్డు తగిలినట్లు స్పష్టం అవుతోంది. మాజీ డిసిపితో పాటు ఒకరిద్దరు ఏసిపి లు , సిఐ లు ఉన్నట్లు సమాచారం. ఫార్మ్ హౌస్ మాజీ మంత్రికి చెందిన వైద్య వ్యవస్థలో కీలక ఉద్యోగిది కావడం విశేషం. మాజీ మంత్రి అండదండలతో చెలరేగి పోయిన ప్రైవేటు వైద్యుడు అనుహ్య పరిణామాల మధ్య ఐఎంఎలోకి ప్రవేశించాడు. ప్రజా బలం ఉన్న డాక్టర్ల ఫోన్లు సైతం టాప్ అయినట్లు సమాచారం. సిపిఐ తో ఉంటూ కాంగ్రెస్ కు అనుకూలంగా వ్యవహరించాల్సిన ఓ కమ్యూనిష్టు నాయకుడు మిత్ర ద్రోహానికి పాల్పడి ఖమ్మంలో అంతర్గతంగా బిఆర్ఎస్ కు అనుకూలంగా వ్యవహరించాడు. మాజీ డిసిపి బోస్ ని విచారిస్తే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. అనేక మంది బిజెపి నాయకుల ఫోన్లు టాప్ చేసి వారిని మానసికంగా వేధించినట్లు సమాచారం. అనేక మంది రియల్టర్లు , జర్నలిస్టుల ఫోన్లు టాప్ అయినట్లు సమాచారం. ఒక వేళ బిఆర్ఎస్ అధికారంలో వస్తే ఫోన్ టాపింగులను అడ్డు పెట్టి అగ్ర నేతలందరిని మానసికంగా , శారీరకంగా వేధించాలనే కుట్ర కోణం దాగి ఉన్నట్లు సమాచారం. మాజీ డిసిపి బోస్ ని విచారిస్తే మరిన్ని వివరాలు బట్ట బయలవుతాయని కాంగ్రెస్ , బిజెపి శ్రేణులు కోరుతున్నారు.

*ఫోన్ ట్యాపింగ్.! ఈ పేరు వింటేనే ఒళ్ళు జలదరిస్తోంది.. మన ఫోన్ నుంచి మనం వేరొక వ్యక్తితో మాట్లాడిన మాటలు బహిర్గతమైతే.! అమ్మో వినడానికే భయమేస్తోంది.. రాష్ట్రంలో నిన్న మొన్నటి వరకు అధికారంలో ఉన్న గులాబీ పార్టీ వెలగబెట్టిన దగుల్బాజీ వ్యవహారం ఇది.. ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ సంచలనం రేకెత్తిస్తున్న ఈ విశృంఖల చర్య ఖమ్మం జిల్లాపైనా పడగ విప్పింది.. అవును ఇది నిజం.!! బీఆర్ఎస్ జిల్లా నేతలను తమ అదుపాజ్ఞల్లో ఉంచుకునేందుకు నాటి మంత్రివర్యులు సైతం ఈ అస్త్రాన్ని వినియోగించారంటే ఆశ్చర్యం కలుగక మానదు.*

*- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనం సాక్షి )*



# ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :** ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిఆర్డి ఓ ఉప్పుల శ్రీధర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ... వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో ఉపాధిహామీ కూలీలకు మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం కల్పించడంతో పాటు, ఓవరెస్ ప్యాకేట్లు పంపిణీ చేయాలని అన్నారు. అలాగే కూలీల పనుల సమయాన్ని ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు కొనసాగించాలని ఎక్కువ సమయం వరకు చేయించడం వల్ల ఎండ దెబ్బ కొట్టి కూలీలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఉపాధిహామీ పనులు జరిగే ప్రదేశాలపై క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ చేయాలని కూలీల ఇబ్బందులు తెలుసుకోవాలని విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కొన్ని గ్రామాల్లో12 గంటల వరకు పనులు చెపిస్తున్నారాని ఫోటో అప్లోడ్ చేసిన తర్వాత కూలీలు ఇంటికి వెళ్లే పరిస్థితి దాపురించిందని అన్నారు. ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలకు పనికి ముందు పని అయిపోయిన తర్వాత రెండు సార్లు ఫోటో అప్లోడ్ చేసి పద్దతిని వెనిక్కి తీసుకోవాలని వర్షాలు లేక వ్యవసాయేతర భూములు గట్టిగా మారాయని అట్టి ప్రదేశాల్లో కొలతలు పెట్టి కూలీలతో పనులు చేయించడం వల్ల భూమి గట్టిగా ఉండడం వల్ల కొలతల ప్రకారం పనులు చేయక సరైన వేతనం పడక కూలీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకుని కొలతలు లేకుండా పనులు కల్పించి కూలీలను ఆర్థికంగా ఆదుకోవాలని కిలో మీటర్ పైగా దూరం ఉన్న పని ప్రదేశాలకు వెళ్లేందుకు కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, జిల్లా నాయకులు ఎగుర్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల డిప్స్

- వాకర్స్‌తో కలిసి వ్యాయామం చేసిన మధుయాష్కీగౌడ్

**ఎల్బీనగర్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల పదనిసలివీ. ఎన్నికల్లో ఎలాగైనా ఓట్లు సాధించాలని ఓటర్లు వద్ద ప్రచారం చేస్తున్నారు. పీసీసీ ప్రచార కార్యదర్శి మధుయాష్కీగౌడ్ వనస్థలిపురం పార్క్‌లో వాకర్స్‌తో కలిసి ఇలా డిప్స్ తీశారు. స్పోర్టీవ్‌గా ట్వంటీ పై ట్వంటీ, రెండుసార్లు బండలపై డిప్స్ చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు. వారి తరువాత మరో ఇద్దరితో డిప్స్ మధు చేయించారు.

# సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయండి

- నాణ్యత ప్రమాణాలను పాటించండి
- కాప్రా పురుగు నివారణకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి
- అధికారుల సూచనల మేరకు నడుచుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఎఫ్సీఐ అధికారులు, రైస్ మిల్లర్లతో సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :** నిర్దేశించిన లక్ష్యం మేరకు వానకాలం కస్టమ్ మిల్లింగ్ రైస్ ను మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని, ఈ మేరకు ఎఫ్సీఐ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎఫ్సీఐ అధికారులు, రైస్ మిల్లర్లతో సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలను రైస్ మిల్లర్స్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎఫ్సీఐ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైస్ మిల్లర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశించిన లక్ష్యం మేరకు సీఎంఆర్ ను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ మేరకు రైస్ మిల్లుల్లో పనిచేసే సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. గన్నీ సంచులతో కాప్రా పురుగు రాకుండా రైస్ మిల్లర్లు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాప్రా పురుగు సోకకుండా సర్వీస్ ప్రొవైడర్ సూచనలు పాటించాలని పేర్కొన్నారు. వాటి నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చనిపోయిన కాప్రా కలిగిన బియ్యం బస్తాలను తీసుకునేందుకు అనుమతిస్తామని ఎఫ్సీఐ జీఎం తెలిపారని కలెక్టర్ వివరించారు. సీఎంఆర్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రెండు రోజులకొకసారి సమీక్ష నిర్వహిస్తు న్నారని దీనిపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జమ్మికుంట ఏరియాకు సంబంధించిన బియ్యం బస్తాలను నిల్వ చేసేందుకు హసన్ పర్తిలో గోదాం ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే రైస్ మిల్లర్లు నేరుగా అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు, నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎఫ్సీఐ ఏరియా మేనేజర్ విశాల్ గుప్తా మాట్లాడుతూ... రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్సీఐ గోదాముల్లో స్థల కొరత నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ ఏరియాలో మూడు చోట్ల 20వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వ చేసేలా స్థలం కేటాయించాలని ప్రధాన కార్యాలయానికి లేఖ రాశామని పేర్కొన్నారు. గన్ని సంచులతో వస్తున్న కాప్రా పురుగు నివారణపై రైస్ మిల్లర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎదురవుతున్న ఇబ్బందులపై రైస్ మిల్లర్లు తమతో ఎప్పుడైనా చర్చించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఎఫ్సీఐ మేనేజర్ (ప్రోక్యూర్ మెంట్) రాజేంద్రప్రసాద్, డీసీ ఎస్ఓ గౌరీ శంకర్, సివిల్ సివిల్ సప్లైస్ డీఎం రజనీకాంత్, ఏసీఎస్ఓ సురేశ్, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు బోయిన్పల్లి ప్రభాకర్ రావు, సుధాకర్ రావు, కరుణాకర్, ఎఫ్సీఐ అధికారులు, గోదాం ఇన్చార్జులు, పలువురు అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :** కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించారు. ఈ వేడుకలలో ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి చక్కగా వివరించారు. విద్యార్థులు షడ్రుచుల సమ్మేలనమైన ఉగాది పచ్చడిని తయారు చేసి దాని విశిష్టత ను అందరికీ తెలియజేశారు. అనంతరం విద్యార్థులు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, పాటలతో అలరించారు.ఈ వేడుకల ద్వారా విద్యార్థులలో సంస్కృతీ, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే పాఠశాల ముఖ్యోద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, అనూకర్ రావు, ప్రసూన, వినోద్ రావు, వి.యు.యం ప్రసాద్, ప్రిన్సిపాల్ రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, సరిత, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్‌కు కరీంనగర్ జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ సన్మానం

- బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా ఎన్నిక



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :** కరీంనగర్ జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ కమిటి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి అసోసియేషన్ భవనంలో సన్మానం చేశారు. బిల్డర్స్ అసోసియేషన్ కు గౌరవ అధ్యక్షునిగా నరేందర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పదకొండు వందల మంది సభ్యులుగా ఉన్న అసోసియేషన్ వారి పలు సమస్యలను నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్తులో తప్పకుండా వారి సమస్యలు పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు అస్తపురం నారాయణ, ప్రధాన కార్యదర్శి మేక శ్రీనివాస్, కోశాధికారి దుర్గం ప్రభాకర్, అసోసియేషన్ సభ్యులు హస్తపురం తిరుపతి, గాలి పెల్లి తిరుపతి, ఆంజనేయులు, దుర్గం శంకర్, గంధం పరుశు రాం, కనకం నరసయ్య, గోనె మల్లేశం, గాలి తిరుపతి, గాలిపెల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


జనంసాక్షి www.janamsakshi.org | మంగళవారం 9 ఏప్రిల్ 2024

# 'సాంస్కృతిక విప్లవ కేతనం' కానూరి వెంకటేశ్వరరావు

***తెలుగు నేలలో సాంస్కృతిక రంగంలో ఎన్నటికీ చెరగని తనదైన ముద్ర వేసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కానూరి వెంకటేశ్వరరావు 1916 లో కృష్ణా గుడివాడ తాలూకా కోడూరు గ్రామంలో పేద రైతు కుటుంబంలో మాణిక్యమ్మ, సిద్దయ్య దంపతులకు జన్మించారు. ఆయన చిన్ననాటి నుండి జానపద కళారూపాలపై ముఖ్యంగా భజనలు, బుర్రకథ, పాట, పౌరాణిక నాటకాలు మరియు పద్యాలు మొదలైన వాటి పట్ల ఆయన ప్రత్యేక ఆసక్తిని పెంచుకొని సాంస్కృతిక కళాకారునిగా ఎదిగారు. బుర్రకథలు, పాటలు, గేయ రూపకాలు, నాటకాలు, నాటికలు రాయడం, పాడడంలో ఆయనకు మరెవరూ సాటిరారు అని నిస్సందేహంగా చెప్పవచ్చు.***

కానూరి వెంకటేశ్వరరావు 1940 వ దశకంలో కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావానికి లోనయ్యారు. 1943 లో కోడూరులో పున్నయ్య దళం ప్రదర్శించిన కష్టజీవి అనే బుర్రకథ ప్రభావంతో ఆయన ప్రజానాట్యమండలి సాంస్కృతిక సంస్థ నిర్వహించే ప్రదర్శనల పట్ల ఆకర్షితులయ్యారు. 1944 లో విజయవాడలో నిర్వహించిన ప్రజా నాట్యమండలి బుర్రకథ శిక్షణా శిబిరం ద్వారా ద్వారా ఆయన బుర్రకథ కళాకారునిగా రంగప్రవేశం చేసి బుర్రకథల ద్వారా అనేక ఉద్యమాలకు ఊపిరి పోశారు. కానూరి వెంకటేశ్వరరావు 1945 లో ప్రజానాట్యమండలిలో చేరి 1950 వరకు క్రియాశీలకంగా పనిచేశారు. 1946 లో తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతుగా ఆయన అనేక కళా ప్రదర్శనలు నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీపై తీవ్ర నిర్బంధం ఉన్న కాలంలో ఆయన అజ్ఞాత జీవితాన్ని అనుభవించారు.

కానూరి వెంకటేశ్వరరావు 1956 లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు తాలూకా ఘనపురం గ్రామానికి వలస వెళ్లి వ్యవసాయ జీవితాన్ని ప్రారంభించారు. 1960 - 1970 కాలంలో ఆయన 'ప్రగతి బాగోతం' అనే నాటకాన్ని రాసి పల్లెల్లో విస్తృతంగా ప్రదర్శించారు. 1968 నుంచి ఆయన క్రమంగా విప్లవపథం వైపు పయనించారు. 1970 జూలై 4న హైదరాబాద్‌లో విరసం స్థాపితం కాగానే కానూరి వెంకటేశ్వరరావు అందులో చేరి సాంస్కృతిక సేనానిగా పనిచేశారు. బుర్రకథలు, నాటికలు, నాటకాలు మొదలై కళారూపాలను ఆయన విప్లవ రచయితల సంఘం సభ్యులకు నేర్పారు. 1974లో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ సహకారంతో కానూరి వెంకటేశ్వరరావు 'అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య'ను నెలకొల్పడమే కాకుండా ఒకపక్క సంస్థ నిర్మాణ బాధ్యతలలో పాలు పంచుకుంటూనే మరోపక్క మార్గదర్శిగాను మరియు క్రాంతదర్శిగాను వ్యవహరించారు. ఒక రకంగా ఆయన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ద్వారా ఒక 'సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించాడు' అని చెప్పవచ్చు.



కానూరి వెంకటేశ్వరరావు బుర్రకథకి విస్తృత ప్రాచుర్యాన్ని తీసుకువచ్చి సాంస్కృతిక రంగంలో సరికొత్త చరిత్రని సృష్టించారు. ఉద్యమ లక్షల సాధన కోసం ఆయన 'బుర్రకథ'ని విరివిగా ఉపయోగించారు. ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్‌సింగ్ చరిత్రలను ఆయన బుర్రకథలుగా మలిచారు. అలాగే జార్జిరెడ్డి, విప్లవ సింహం రామనర్సయ్య, కాచనపల్లి అమరవీరుల రక్తగానం, నెల్లిమర్ల కార్మికుల పోరాట బుర్రకథలు ఆయన రాశారు. అలాగే యక్షగానాలు, ఒగ్గు కథలు, హరికథ, చిందు భాగవతం మరియు పిట్టలదొర మొదలైన ఎన్నో రకాల కళారూపాలను ప్రజలను చైతన్యపరచడానికి ఆయన ప్రదర్శించారు. ప్రజానాట్యమండలి బుర్రకథ దళంలో కలిసి కానూరి వెంకటేశ్వరరావు ఎన్నో ప్రదర్శనలిచ్చారు. బుర్రకథలో హాస్యం చెప్పటంలో ఆయన సమయస్ఫూర్తి అనన్యసామాన్యం. వ్యంగ్యాన్ని మేళవించి వర్తమాన రాజకీయాలపై కానూరి వెంకటేశ్వరరావు రాసిన పాటలు ఎంతో ఖ్యాతి గడించాయి. ఆయన వ్యంగ్య రచయితగాను కూడా కీర్తింపబడి బహుళ ప్రచారం పొందారు. పాటలు, గేయరూపకాలు, నాటకాలు, నాటికలు రాయడం, పాడడం, శిక్షణ ఇవ్వడంలోనూ కానూరి వెంకటేశ్వరరావుకు మరెవ్వరూ సాటి రారు. ఆ రకంగా ఆయన ఎందరికో కళారంగపు మెలకువలు నేర్పి సాంస్కృతిక వారసత్వానికి వారధిగా నిలిచారు. ప్రఖ్యాత గాయకులుగా గుర్తింపు పొందిన అరుణోదయ రామారావు, విమలక్కలు ఆయన శిక్షణలో ఉత్తమ కళాకారులుగా రూపుదిద్దుకోవడం గమనార్హం.

కానూరి వెంకటేశ్వరరావు 'కథకాని కథ' అంటూ తన జీవిత చరిత్రను తానే స్వయంగా రాసుకున్నారు. ఆయన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యతో పాటు విభిన్న సాంస్కృతిక సంఘాలలో సమాంతరంగా కొనసాగారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సాంస్కృతిక కార్యకర్తగా జీవితాన్ని ఆరంభించి ఏడు దశాబ్దాల పాటు సాంస్కృతికోద్యమానికి సేవలు చేసి 'కానూరి తాత'గా పేరు పొందిన కమ్యూనిస్ట్ కురువృద్ధుడు కానూరి వెంకటేశ్వరరావు ఎంతోమంది కళాకారులకు పురుడు పోసి తన అనుభవాలను రంగరించి మూడు తరాలకు పంచి 2015 ఏప్రిల్ 10 నాడు తన 99 వ యేట ఖమ్మంలోని సి.పి.ఐ ( ఎంఎల్ ) న్యూడెమోక్రసీ కార్యాలయంలో కన్నుమూశారు.

కానూరి వెంకటేశ్వరరావు తన ప్రజా జీవితకాలపు ప్రారంభం తుది శ్వాస దాకా సాంస్కృతిక రంగంలో ప్రజా కళాకారుడుగా అంకితభావంతో కొనసాగారు. ఆయన ఖమ్మంలోని సి.పి.ఐ ( ఎంఎల్ ) న్యూడెమోక్రసీ కార్యాలయంలో చనిపోయినప్పుడు తనకేమీ మిగుల్చుకోకుండా కేవలం సంచీలో 'కళా సాహిత్యం' మాత్రమే కలిగి ఉండడం అతి సామాన్య, నిరాడంబర జీవితానికి అద్దం పడుతుంది. కానూరి వెంకటేశ్వర రావు విప్లవ సాంస్కృతిక జీవితం మొత్తం పార్టీ కార్యాలయం లోనే సాదాసీదాగా గడిచిపోవడం చాలా అరుదైన విషయం. ఆయన స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ ని నిరాకరించారు. అతి నిరాడంబర జీవితాన్ని గడిపిన కానూరి వెంకటేశ్వరరావు విప్లవ సాంస్కృతిక రంగంలో నిఖార్సయిన కార్యకర్తగా జీవించి ఎందరికో మార్గదర్శిగా నిలిచారు అని చెప్పవచ్చు. అంతిమంగా ఆయన జీవితం నుండి భావితరాలు ముఖ్యంగా కమ్యూనిస్ట్ సమాజ స్వాప్నికులు నేర్చుకొని ఆచరించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయి.

**జేజేసీపీ బాబూరావు**
రీసెర్చ్ స్కాలర్,
**9493319690**



**(ఏప్రిల్ 10 కానూరి వెంకటేశ్వరరావు 9 వ వర్ధంతి)**

# అతిపెద్ద స్కాం ఎలెక్టోరోల్ బాండ్!

***భారతదేశం లో 'టూ'జి స్కాం కన్నా అతి పెద్ద స్కాం ఎలక్టోరోల్ బాండ్ స్కాం అనక తప్పదు!రాజకీయ రంగంలో ఎవరు, ఎవరి గ్యారంటీ ని ఇవ్వగలరు? ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం గ్యారంటీ గా అవినీతి పరులను తన పంచన కూర్చుండ బెట్టుకుని అవినీతి పరులకు, మీకు దోకా లేదనే గ్యారంటీ ఇస్తున్నారు! సుప్రీం కోర్ట్ రాజకీయ పార్టీ లకు ఈ బాండ్స్ ద్వారా చందా ఇవ్వడాన్ని,రాజ్యాంగ విరుద్ధం, చట్ట విరుద్ధం అని రద్దు చేయడం జరిగింది. 2017 నుంచి పీఎం మోడీ ప్రభుత్వం లో చట్టం చేసి అమలు చేసిన గుప్త చందా పేరిట ఎలక్టోరోల్ బాండ్ ద్వారా చందా ను బట్ట బయలు చేసింది. ఎవరెవరు, ఎవరెవరికి బాండ్స్ ద్వారా చందాలు ఇచ్చారనే వివరాలు బయట పడే పరిస్థితి వచ్చింది!***





మొన్నటి దాకా 8250 కోట్ల రూపాయల దాకా బీజేపీ ఇలా చందా పొందింది. ఇతర రాజకీయ పార్టీ లకు కొంత కొంత చందాలు అందాయి. బీజేపీ కి ఈ విధానం ద్వారా పొందిన లాభం బహుశా దేశ చరిత్ర లో ఏ రాజకీయ పార్టీ పొందలేదని పేర్కొనవచ్చు. ముందు ఈడీ, సిబిఐ లేదా ఐటి దాడులు చేయించడం, ఆయా వ్యక్తులు, కంపెనీల నుంచి చందాలు తీసుకోవడం ను లంచం తీసుకుని కేసు మాఫీ లేదా, ఢిల్లీ లిక్కర్ స్కాం లో మాదిరి అప్రూవర్ గా మార్చు కోవడం, ఢిల్లీ సీఎం కేజీర్ వాల్ ను కేసులో ఇరికించి జైలుకు పంపడం జరిగింది. ఇలా చాలా కేసులు పెట్టారు. చాలా మంది వద్ద చందాలు వసూలు చేశారు. విపక్షాలను మొత్తంగా నష్టపర్చడమే లక్ష్యంగా ఈడీ, సిబిఐ, ఐటి లను ఉపయోగించుకున్నారు.

## స్కాం కారులు అంతా బీజేపీ వెంటే!

ఎవరి మీద అయితే భారీ స్కాం ఆరోపణలు చేసారో వారినందరిని బీజేపీ లో చేర్చుకునుడు ఇంకా కొనసాగుతూనే ఉన్నది. దేశంలో ఏకపార్టీ విధానం ను తీసుకుని రావడమే లక్ష్యంగా బీజేపీ విధానాలు ఉన్నాయి. ప్రజలను, ముఖ్యంగా యువతను జాతి, మతం, కులం, మందిర్, మస్జీద్ అంటూ ఒక జాడ్యం లోకి మానసికంగా తీసుకుని వెళ్లి మెజారిటీ ప్రజలకు, మైనారిటీ ప్రజల తో ప్రమాదం ఉందని చెప్పి విడదీసి ఓట్ల రాజకీయం చేస్తున్నారు. ఇండియా కూటమి లోని కాంగ్రెస్ పార్టీ సహా అన్ని లౌకిక వాద పార్టీ లను ఒక మెజారిటీ వర్గం ప్రజలకు వ్యతిరేకం అని ముద్ర వేసి, బరి తెగించి ప్రచారం చేస్తున్నారు.

## మౌలిక సమస్యల పరిష్కారం లేదు!

ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం లేదు, దేశంలో అతి పెద్ద సమస్య అయిన నిరుద్యోగం మీద నోరు విప్పుడు లేదు! అధిక ధరలు, మహిళల మీద దాష్టికాల మీద మాట్లాడుడు లేదు. రైతుల సమస్యల మీద, వారి ఆదాయం డబుల్ చేస్తానని ఇచ్చిన హామీ మీద, గిట్టుబాటు ధర, ఋణ మాఫీ మీద ఒక్క మాట లేదు!ఇంకేం మిగిలింది?ఇంకేం గ్యారంటీ గురించి చెబుతారు మోదీజీ?అవినీతి పరులకు పెద్ద పీట మీరే వేస్తారు!బెదిరించి అదిరించి, కేసులు పెట్టి పెద్ద పెద్ద కంపెనీ ల వద్ద మీరే చందాలు వసూలు చేస్తారు. రేప్ కేసులలో, మహిళల లైంగిక వేధింపులలో మీ ఎంపీ, ఎమ్మెల్యే లే ఉంటారు! ఇంకా బేటీ పడావో, బేటీ బచావో, బేటీ బడావో అని నినదిస్తే!ఎలా నమ్మాలి?ఇతరుల ను లంచగొండులంటూ,మీ మాట వినని, మీ తప్పులను నిల దీసే వారిని,అందరిని జైల్లో పెడుతూ, మీ పార్టీ లో చేరిన వారికి అన్ని మాఫీలు ఇస్తూ, పదవులు ఇస్తూ, మరో వైపు దొంగే దొంగ దొంగ అని అరచిన చందంలా మాట్లాడడం ను ఏమనాలి? దేశం చైతన్యవంతం అయ్యింది. ముఖ్యంగా మెజారిటీ యువత కు మొత్తం బీజేపీ పది ఏండ్ల పాలన గురించి తెలిసి పోయింది.

## జూన్ 4 న తేలిపోనున్నది!

జూన్ 4 న ఎన్నికల అనంతరం వచ్చే ఫలితాల్లో విషయం తేలిపోనున్నది. దూద్ కా దూద్, పానీకా పానీ! కానున్నది!కార్పొరేట్ లకు 16 లక్షల కోట్ల మాఫీ, నల్లధనం కు మీరిచ్చిన రక్షణ, ప్రభుత్వ రంగం ను మీరు ఎట్లా కార్పొరేట్ లకు చౌక బారుగా అమ్మేసి న, లీజుకిచ్చిన ఫలితంగా మొత్తం ప్రభుత్వ రంగం నిర్వీర్యం అయి, లక్షల మంది ఉద్యోగులు రోడ్ల మీదికి వచ్చిన పర్యావసానం కనిపించబోతున్నది! థోడి దేర్ హై! అందేర్ నహీ!

**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
**9951865223**



## చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో మన పూర్వీకులు నిర్మించిన అపురూప,చారిత్రక కట్టడములు శిథిలావస్థకు చేరువలో వున్నాయి.అనేక కోటలు,బురుజులు కాల గమనమున కూలి పోతున్నాయి.కరీంనగర్ లోని ఎలాగంధుల ఖిల్లా,ఖిలా వరంగ లు లో రాతి స్తంభాలు,రామప్ప,వేయి స్థంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్ప కళా సంపద భవిష్యత్ లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన చారిత్రక కట్టడం ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జయశంకర్ భూపాలపల్ల జిల్లా ఘనపురం మండల కేంద్రము లోని కోటగుళ్ళు ,జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం లోని ఖిలాషాపూర్ గ్రామంలో గల నాలుగు వందల ఇరవై సంవత్సరాల చరిత్ర ఉన్న చారిత్రక కట్టడం కూలిపోవడం బాధాకరం. ఈ కట్టడాన్ని సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించారు. తక్షణమే ఈ కట్టడాన్ని ప్రభుత్వము, పురావస్తు శాఖ పునర్నిర్మించాలని అదే విధముగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చారిత్రాత్మక ,సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వం ఎంతగానో ఉన్నది.తక్షణమే శిథిలావస్థ కి చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి వానిని మరమ్మతు చేయాలని మా మనవి.చారిత్రక సంపద అయిన కోట గుల్లు,టేకుమట్ల మండలము లోని సుంకరి కోటలు ను కూడ అభివృద్ధి చేయాలి.



**కామిడి సతీశ్ రెడ్డి,**
**జడలపేట,**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

## ఒక నదికి రెండు తీరాలా

ఒక నదికి రెండు తీరాలా
ఒక మదికి రెండు భావాలా
ముసుగు తీయ్
అడుగు వేయ్
ఒక తెర రెండు ఫోటోలా
ఒక సిరా రెండు ఆటోగ్రాఫ్లా
నిస్తేజం గూళ్ళు నిర్లిప్తం వూళ్ళు
నీ మీదే ఆధారం
గుమిగూడే జనం ఒనగూడే ప్రయోజనం
నీ ఆలోచనే ప్రధానం
ఒక ఒరలో రెండు కత్తులా
ఒక చెరలో రెండు పొత్తులా
ధ్వంసానికి దరిచేరినట్లే
ఒక నయనం రెండు చూపులైతే
విధ్వంసానికి తెరతీసినట్లే
ఒక పయనం రెండు దారులైతే

**కోటం చంద్రశేఖర్, 9492043348**

# సామాజిక సెంటిమెంట్- 2024 ఎన్నికల స్టంట్!

***ఈసారి ఎన్నికల్లో గెలుపు మాదే.. మూడోసారి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి.. అంటూ బీజేపీ ప్రకటించింది. రాబోయే వెయ్యేండ్ల ప్రణాళిక తమ వద్ద ఉందంటే అర్థం ఏమిటి? కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సహకారంతో దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రతిపక్ష అధికార పార్టీకి చెందిన ప్రభుత్వాలు రాష్ట్రాలలో ఉన్నప్పటికీ మౌలికమైన విషయాలలో సమన్వయంతో పనిచేయవలసి వుంటుంది. మద్యం, మత్తు, అత్యాచారాలు, అసమానతలను కట్టడి చేసిన దాఖలాలేదు. 10ఏళ్లుగా ప్రశ్నించి ప్రతిఘటించి చట్టసభల్లో నిలదీసినందుకు ఈడీ సిబిఐ దాడులకు పురమాయిస్తున్నది అనే అపవాదు ఉండనే ఉన్నది. రాజ్యాంగబద్ధ సంస్థలైనటువంటి న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, మానవ హక్కుల కమిషన్ వంటి సంస్థలను నిర్వీర్యం చేసినదనే అపవాదు కూడా మూటగట్టుకున్నది. అదే సందర్భంలో పెట్టుబడిదారీ వర్గానికి చెందినటువంటి ముఖ్యంగా గుజరాత్ రాష్ట్రానికి చెందిన వాళ్లే అందరికీ ప్రభుత్వం రాయితీలు ఇవ్వడంతో పాటు బకాయి పడిన 14 లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసినట్లుగా విమర్శలకు గురవుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ విషయంపైన స్పందించలేదు.. సమాధానం ఇవ్వలేదు.***



ఇతర దేశాలలో ఉన్న నల్ల డబ్బును దేశానికి రప్పించి ప్రతి అకౌంట్లో 15 లక్షల రూపాయలను జమ చేస్తామని ఏటా 2 కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయినది. అంతేకాకుండా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన ఎలక్టరాల్ బాండ్లు అంతర్జాతీయ స్థాయి బలవంతపు రాకెట్ అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించడాన్నీ కూడా దేశ ప్రజలు గమనించి భవిష్యత్తు ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవలసి ఉంది. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సుమారు 300 ప్రభుత్వ రంగ సంస్థలను నిర్మాణం చేస్తే క్రమంగా ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యమై ప్రైవేటుకు అప్పజెప్పి పేద సామాన్య ప్రజలకు అవకాశాలు లేకుండా చేసిన సందర్భాన్ని ప్రభుత్వం ఏనాడు కూడా వ్యతిరేకించలేదంటే ప్రైవేటీకరణకు పూనుకున్నట్లే కదా! ఈ పరిస్థితులలో మార్చి 16 2024 శనివారం ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజుననే ఇండియా టుడే సదస్సులో, ఇతరత్రా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడిన కొన్ని మాటలు చేసిన ప్రకటనలు దేశ ప్రజలు గుర్తిస్తే మంచిది.

బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని పదేపదే వల్లే వేస్తుంటే 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి చూపిస్తామని బిజెపి ఎంపీ హెచ్చరించడాన్నీ ఎలా చూడాలి? స్థిరమైన సమర్థవంతమైన ప్రభుత్వం అంటే అధికారాన్ని నిరంతరం కొనసాగించడమేనా? అవినీతి పైన కటినంగా వ్యవ హరిస్తామని దర్యాప్తు సంస్థలకు స్వేచ్ఛ ఇచ్చామని సహించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పిన ప్రధాని కాళేశ్వరం ప్రాజెక్టు గత ప్రభుత్వానికి ఏటీఎం గా మారిందని అవినీతిపైన చర్య తీసుకుంటామని పదే పదే ప్రకటన చేసినా ఎందుకు చర్యలు తీసుకోలేదు దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇటీవల ప్రధాని దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి అయినట్లు ప్రకటించినప్పటికి మూడవసారి అధికారానికి వచ్చిన తర్వాత పేదరికం అవినీతిపై యుద్ధం వేగవంతం చేస్తామని తేల్చి చెప్పడంలో ఔచిత్యం ఏమిటి? దేశ ప్రగతి కోసం రాబోయే 1000 సంవత్సరాలకు అవసరమైన ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయి అంటే ఇది నమ్మశక్యమా? భ్రమల్లో ముంచెత్తడమే అవుతుంది.

వివిధ సందర్భాలలో మాట్లాడుతూ ప్రధాని గత 70 ఏళ్లలో ప్రభుత్వాలు సృష్టించిన అసంబద్ధ విధానాలను సవరించినామన్న ప్రభుత్వం ఏ టా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చకపోవడాన్ని ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. దేశం వెలిగిపోతుందని, స్వావలంబన సాధిస్తున్నదని, ఆత్మవిశ్వాసాన్ని ప్రజల్లో పెంచామని, వికసిత భారత్ అనే లక్ష సాధనకు కృషి చేస్తున్నట్లు ప్రజలను మభ్యపెట్టే ప్రకటన లు కాకుండా పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల మెరుగుదల, దారిద్రేక దిగున గల వారి శాతాన్ని తగ్గించడం, అసమానతులను నిర్మూలించడం, సంపద కేంద్రీకరణను ఉక్కు పాదంతో అణిచివేయడం, సమానత్వాన్ని సాధించడం వంటి కీలక అంశాలను నిస్మరించిన కేంద్రం అంగీకరించితీరాలి. ఇటీవల రామ మందిరం నిర్మాణం కూడా ప్రజల ఎజెండాగా మార్చిన తీరు చర్చ అయితే బాగుంటుంది. ప్రజా ప్రయోజనాలు ముఖ్యం కానీ ఉత్పత్తిలో భాగస్వాములై క్రియాశీలక పాత్ర పోషిస్తున్న పేద సామాన్య ప్రజానీకానికి బడ్జెట్ రూపకల్పన లోను ప్రణాళికలలోనూ ప్రాధాన్యత ఇవ్వని ధోరణిని మార్చుకోవాలి. రాజ్యసభలో 36% లోక్‌సభలో 83% నేరస్తులున్న పార్లమెంటు దేశాన్ని ఎలా వెలిగింప చేస్తుందో ఆలోచిస్తే అర్థమవుతుంది. ఇటీవల చర్చకు పట్టు పట్టినటువంటి ప్రతిపక్ష 143 మంది పైన బహిష్కరణ వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినది నిజం కాదా ? ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వస్తే ఇక ఏం చేస్తుందో ఆలోచించుకుంటే మంచిది. ప్రభుత్వం చెప్పే మాటలు వినడం కాదు ప్రజల డిమాండ్లను పరిష్కరించడానికి పాలకులు సేవకులుగా మిగిలి ప్రజలను ప్రభువులు గా చూడగలిగే నూతన వ్యవస్థ ఆవిర్భావం కోసం ఆరాటపడదాం. అందుకు సరైన పోరాటాన్ని ఉద్యమ రూపంలో తీసుకువద్దాం. లౌకిక సమానత్వ సామ్యవాద సిద్ధాంతాలకు జీవం పోస్తున్న ప్రత్యామ్నాయ వ్యవస్థను అధికారంలోకి తీసుకురావడమే సందర్భోచిత మని విశ్లేషకులు విజ్ఞులు అభిప్రాయపడుతున్న వేళ రాబోయే ఎన్నికల్లో ఒక్కసారి ఆలోచిద్దాం.

పదేళ్లుగా రాష్ట్రంలో సాగిన తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని తొలి నాలుగు సంవత్సరాలు ప్రశ్నించకపోయినా ఆ పార్టీ గమ్యాన్ని గమనాన్ని నిర్ధారించుకున్న అభ్యుదయవాదులు మేధావులు ప్రతిపక్షాలు 2018 నుండి విమర్శించడం ప్రశ్నించడం ప్రారంభమైనది. తొలిటర్మ్‌లో సెంటిమెంట్ పేరుతో నెట్టుకు వచ్చిన ప్రభుత్వం 2018లో జరిగిన ఎన్నికల సందర్భంగా అఖిలపక్షాలకు ప్రాధాన్యత ఇస్తామని, పొరపాట్లను సవరించుకుంటామని, ప్రజల పక్షాన పని చేస్తామని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని, మిగిలిపోయిన హామీలను నెరవేర్చుతామని నమ్మబలికి రెండోసారి అధికారానికి వచ్చినప్పటికీ రుణమాఫీలోనూ, రైతుబంధులోనూ, పెట్టుబడిదారీ వర్గానికి వంతపాడి పేద కుటుంబాలకు చేసిన ద్రోహం అంతా కాదు. పైగా రైతుబంధు పేరుతో పండని భూములు, భూస్వాములకు అప్పనంగా కట్టబెట్టి 30 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లు గణాంకాలు తెలియ జేస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు ప్రతి నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడిన ప్రభుత్వం రాజకీయ ఉద్యోగ వర్గాలలో కూడా అవినీతి పెచ్చు మీరిన పట్టించుకోకుండా విద్యా వైద్యం మీద ఏనాడు సమీక్షించుకుండా దాటవేత ధోరణితో అవలంబించడం వలన ఇటీవల గత ఎన్నికల్లో ఓటమి పాలైన విషయం తెలిసిందే.

తెలంగాణ ఉద్యమకారుల వేదిక, జాగో తెలంగాణ,నిరుద్యోగ ఐక్యవేదిక పేరుతో పని చేస్తున్నటువంటి జర్నలిస్టులు కవులు రచయితలు ప్రొఫెసర్లు తెలంగాణ అస్తిత్వాన్ని పదేళ్ల తర్వాత కూడా వెతుక్కోవాల్సి వచ్చిందని ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్దిమంది మితవాద మేధావులతో ఇటీవల పౌర సంఘాల పేరుతో సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ అందులో అతివాదులుగా ప్రభుత్వం మనుగడ విధానాలను ప్రశ్నిస్తున్న వారు పాల్గొనక పోవడం వలన కూడా ఈ వెలితి ఏర్పడుతున్నది. విలేకరుల సమావేశంలో ప్రశ్నించినప్పుడు ప్రొఫెసర్లు మేధావులు ఈ ప్రభుత్వానికి ఒక విధానం రూపకల్పన అంటూ లేదని పరిశ్రమలు, విద్య, వైద్యము, న్యాయము, వయోజన విధానం, ఆహార భద్రత ,పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాలు, ఉద్యోగ విధానాల పట్ల స్పష్టమైన విధానాన్ని ప్రకటించకుండానే కేవలం 100 రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని చెప్పడం అంటే తాత్కాలికంగా అభివృద్ధిని పక్కకు పెట్టినట్లే అని వాదిస్తున్నారు . గత పాలనలో విద్య వైద్యము పారిశ్రామిక విధానము వ్యవసాయ రైతాంగ పరిస్థితులు రైతుబంధు దళిత బంధు వంటి అనేక పథకాలు కూడా పెట్టుబడిదారులకు మాత్రమే పని చేసిన విధానాన్ని ఖండిస్తున్నారు. అదే సందర్భంలో కాళేశ్వరం ప్రాజెక్టు కు సంబంధించిన లోపాన్ని సవరించడంతోపాటు ప్రాజెక్టులలో నీళ్ల నింపి కరువును కట్టడి చేయాలని కూడా సూచన చేస్తూ వెంటనే వి దానపరమైన ప్రకటన చేయకపోవడం పట్ల ప్రభుత్వాన్ని విమర్శించడం ఆలోచించ తగినది. విద్యారంగం భ్రష్టు పట్టిపోయింది, అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడినవి, విశ్వవిద్యాలయ విద్య నాశనం అయిపోయింది, బోధన బోధనేతర సిబ్బంది ఖాళీలు భర్తీ చేయకుండా అలానే ఉన్నాయి . సర్వత్రా అవినీతి రాజమేలుతున్నది. వివిధ విభాగాలను ప్రక్షాళన చేయడానికి నిధులు లేవని తెలుసు అయినప్పటికీ హామీలు ఇవ్వడంలోని అంతరార్థ ఏమిటి? దానికి ప్రజలకు సంబంధం ఉందా? అని అభ్యుదయవాదులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. సంపదను ఉత్పత్తి చేసి సంపదను ప్రజలకు పంపిణీ చేసే క్రమంలో విధానపరమైన నిర్ణయాలను తీసుకున్నప్పుడు మాత్రమే ఒక ప్రభుత్వాన్ని అంచనా వేయగాలుగుతారని ఇప్పటివరకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకోకపోవడాన్ని బుద్ధి జీవులు తప్పుపడుతున్నారు. భాష, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం, తరచుగా ఢిల్లీకి ప్రధానమంత్రి అంశాలపైన విశ్లేషకులు విమర్శకులు బుద్ధిజీవుల ఆరోపణలతోపాటు ఏ లక్ష్యం కోసం అయితే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెసును ప్రత్యామ్నాయంగా ఎంపిక చేసుకున్నారో ఆ లక్ష సాధనలో ప్రభుత్వం కృషి చేయడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నవి. తెలంగాణ ఉద్యమకారులు మేధావులు విప్లవోద్యమంలో పనిచేస్తున్నటువంటి వాళ్లకు మానవ పౌర హక్కులు ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి సరైన రీతిలో స్పందించి సమా ధానం ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఖాజానా ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం తన విధానాన్ని దాటవేసే ధోరణితో అవలంబించడాన్ని మేధావులు జీర్ణించుకో లేకపోతున్నారు. పైగా గత ప్రభుత్వ అవినీతిపైన ముమ్మరమైన దర్యాప్తు జరిపించడంలో రాజీ పడే ధోరణిని కూడా విమర్శిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించడం గమనించ తగిన విషయం.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
కాకతీయ విశ్వవిద్యాలయం

## చిగురుసన్నాయి

ప్రకృతిలో వచ్చిన
శిశిర సుషుప్తి ముగిసి
వయ్యారంగా వసంతం
తొంగి చూస్తుంది
పూతలు కాయలు
పండ్లు అందంగా
ఆహ్వానిస్తూ అలరిస్తాయి
భూమాతకు పంచవన్నెల
చీర కడతాయి
చల్లని పిల్లగాలి
వింజామర వీస్తుంది
చలిపులి తోక
ముడుచుకు పోతుంది
చైత్రమాస ఆగమనంతో
గ్రీష్మ తాపారంభానికి
సూచిక తెలుపుతూ
రవి రవ్వంత తాపం
పెంచుతూ పోతాడు
లేత చిగుళ్ళారగించిన
మత్త కోయిలల
కుహు కుహూలు
ఖుషీ చేస్తాయి
మామిడాకులు
తోరణాలు గా
గుమ్మాల అందం
ఇనుమడింపుకు
ముందుంటాయి
షడ్రుచుల పచ్చడి
పంచభక్ష్యాలతో
కొత్త సంవత్సరం "ఉగాది"
తెలుగు వారికి శు
భాకాంక్షలు
తెలుపుతూ ప్రతి ఇంటిని
ఆనందమయం చేస్తుంది
ఇదంతా ప్రకృతి
సహకరించినంత వరకే
ఘీంకరించిందా!
పలు వైపరీత్యాలు
అకాల వర్షాలు
వడగండ్ల కడగండ్లు
హాలికుడి ఆశాసౌధాన్ని
మనోమందిరాన్ని కొల్లగొట్టి
నిరాశ నిస్పృహ కలిగించి
హడలెత్తిస్తాయి
చేతికందే పంట
అతలాకుతలమై కర్షకుడు
పడిన కష్టం పొందే నష్టం
తీర్చలేని కాలం అవుతుంది
వాతావరణ సమతూకం
దెబ్బతీసే జనం అలవాట్లు
తెచ్చునెన్నో ఇక్కట్లు
అన్నపూర్ణదేవి కృపకై
రైతు పడే శ్రమ వర్ణనాతీతం
వేదనా భరితం
నిస్వార్థంగా నిరంతరంగా
శ్రమించే శ్రామికుడు రైతు
పండుగకు ప్రకృతికి
అవినాభావ సంబంధం
కర్షక మనుగడతోనే
దేశాభివృద్ధి ప్రజల
జీవనప్రమాణానికి ఎత్తుగడ
వ్యవసాయం పెద్దపీటం గా
మన దేశంలో రైతే రాజు
అందుకే అన్నదాత సుఖీభవ
అప్పుడే అసలైన
పండుగ శోభకు తోవ.

**సంధ్య సుత్రావె,**
**ప్రభుత్వ ఉపాధ్యాయు రాలు, హైద్రాబాద్**
**9177615967**

## కోతి పుండు

స్వార్థానికి వళ్లంత కళ్లు
త్రాసు సూత్రం మేధావుల కుళ్లు
ఎక్కడ బడితే అక్కడ దర్శనం
నీ తర్కం ఓ కోతి పుండు
నీ మౌనం నీరక్షా కవచం

**రేడియమ్**
**9291527757**

## ఉగాది సందేశమొక్కటే...?

ఉగాది
పచ్చడంటే..?
తీపి...చేదు
ఉప్పు...కారం...
పులుసు...వగరుల
షడ్రుచుల...కలయికని
జీవితమంటే...
చిరునవ్వుల...
చీకటి వెలుగుల
చింతల చీకాకుల...
సుఖదుఃఖాల
సమ్మిళితమని...
అందుకే ఈ క్రోధినామ
ఉగాది సందేశమొక్కటే..?
ఈ జీవితంలో...
ఎన్ని కష్టాలొచ్చినా...
ఎన్ని నష్టాలొచ్చినా...
ఎన్ని కన్నీళ్ళొచ్చినా...
ఎన్ని సమస్యలొచ్చినా...
ఎన్ని సవాళ్లెదురైనా...
ఎన్ని ఎదురుదెబ్బలు
తగిలినా
ఏటికి ఎదురీదాలని...
సాహసంతో ముందుకు
సాగాలని...
సైనికుల్లా పోరాడి
గెలవాలని...

**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**9110784502**

# మున్సిపాలిటీలలో చలివేంద్రాలు పెట్టండి



## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 08( జనంసాక్షి)**

ఎండలు తీవ్రంగా ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో నీ ప్రధాన కూడళ్లు, జనాలు ఎక్కువగా కలిసే ప్రాంతాల్లో చలివెంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో తాగు నీటి సరఫరా, వేసవిలో తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించారు. పట్టణానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు ఎండ తీవ్రతకు తాగు నీటి కొరకు అల్లాడుతుంటారని అలాంటి వారికి చల్లని శుభ్రమైన తాగు నీరు అందించేందుకు చలివెంద్రాలు ఏర్పాటు చేసి శుద్ధమైన తాగు నీరు ఇవ్వాలని సూచించారు. అందుకు స్థలాలు గుర్తించి వెంటనే అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రజలకు నల్లాల ద్వారా సరిపడా తాగు నీరు అందించాలని ఎక్కడైనా తాగు నీటి సమస్యలు ఉంటే వెంటనే అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి నల్లా ద్వారానే తాగు నీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసరము అయితే తప్ప తప్పని పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా తాగు నీరు అందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కొత్తకోట, అమరచింత, పెబ్బరు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

## ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 8 (జనం సాక్షి)**

జిల్లాలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓ లతో నీటి సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని విధాలుగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని జనవాసాలకు ప్రతిరోజు త్రాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో బోరు మోటర్లు, ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయి అధికారులు అందరూ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సంప్రదిస్తూ నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లు పత్రికలలో వార్తలు వస్తే అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని



అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి లభ్యత, తాగునీటి డిమాండ్, సప్లై తదితర వివరాలను మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండొద్దని, ప్రభుత్వ బోర్లు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకుల పై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు వాటి ప్రస్తుత స్థితిగతులు ఎంటి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ బల్క్ వాటర్ సప్లైకు ఎలాంటి సమస్య లేదని, జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 255 గ్రామ పంచాయతీలకు అవసరం మేరకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయి నుండి గ్రామ స్థాయి, మున్సిపాలిటీలలో ఎంపీఓలు, ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ కార్యదర్శులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందిస్తూ జిపి నిధులతో బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్ మోహన్, ఇంట్రా, గ్రిడ్ ఈఈ లు శ్రీధర్ రెడ్డి, భీమేశ్వరరావు, డిఆర్‌డిఓ నర్సింగరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ డిఈలు, ఏఈలు, ఎంపిఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికే అమ్మల భాగస్వామ్యం

## జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష.

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, నిర్వహణలో అమ్మల(తల్లుల)ను భాగస్వాములుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ఇకపై ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం జరుగుతుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండల కేంద్రంలోని షా ఫంక్షన్ హాల్ లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో జిల్లాలోని మద్దూర్, కోస్గి మండలాలలోని అన్ని గ్రామాలకు చెందిన గ్రామ సమాఖ్య అధ్యక్షురాలులు, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు. ఈ సదస్సు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..మద్దూర్, కోస్గి మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఆయా గ్రామ సంఘాల అధ్యక్షురాలు వ్యవహరిస్తారని, కో చైర్మన్ గా ఆ పాఠశాల హెచ్ఎం ఉంటారని, ఈ ఇద్దరితోపాటు కమిటీలో ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారని ఆయన తెలిపారు. అయితే కమిటీలో అన్ని సామాజిక వర్గాల చెందిన మహిళలకు చోటు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు రెండేళ్ల పాటు కొనసాగుతాయని, ఆయా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు తీర్మానాలు చేసి అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కొన్ని చోట్ల ఒకే పాఠశాల ఉండి రెండు మహిళా గ్రామ సంఘాలు ఉన్నట్లయితే, ఒక్కొక్కరికి ఒక సంవత్సరం పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా కొనసాగే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కమిటీలు పాఠశాలలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించడంతోపాటు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, పాఠశాల అభివృద్ధి పనులతో పాటు, ప్రభుత్వ పరంగా పాఠశాలలకు మంజూరైన నిధుల వినియోగంలోనూ ముఖ్యభూమిక పోషించాల్సి ఉంటుందన్నారు. కాగా ఈ కమిటీల ద్వారా రూ.25 వేల వరకు పాఠశాలల్లో కిటికీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల మరమ్మతులు, తరగతి గదిలో ఎలక్ట్రిసిటీ స్విచ్ బోర్డుల ఏర్పాటు పనులను చేసుకోవచ్చని ఆయన చెప్పారు. ఇక 50 నుంచి లక్ష వ్యయం వరకు చేసే అభివృద్ధి పనులకు ఎంపీడీవో అనుమతి తీసుకుని ఎవరైతే తొందరగా పనులు చేస్తారో వాళ్ళకే ఆ పనులు కమిటీ తీర్మానం చేసి అప్పగించాలని ఆయన తెలిపారు. లక్షకు మించి చేసే అభివృద్ధి పనులకు తాను ( కలెక్టర్) అనుమతి ఇస్తానని చెప్పారు. కాగా ఈ అభివృద్ధి పనులన్నీ మళ్లీ పాఠశాలలు పున: ప్రారంభమయ్యేలోపు చేయాల్సి ఉంటుందన్నారు. మద్దూరు, కోస్గి మండలాలలో ఇప్పటికే దాదాపు 55 పాఠశాలలలో చేయాల్సిన అభివృద్ధి పనుల ఎస్టిమేట్లను ఇంజనీరింగ్ విభాగం అధికారులు తయారు చేశారని, ఆయా పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు తీర్మానం చేస్తే ఒకటి రెండు రోజుల్లో పనులు కూడా ప్రారంభించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆయా అభివృద్ధి పనులకు ఇలాంటి టెండర్లు పిలవాల్సిన అవసరం లేదని, కమిటీలు తీర్మానం చేసిన వారికే పనులు అప్పగించవచ్చని ఆయన సూచించారు. కొడంగల్ నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా చక్కగా రూపుదిద్ది రాష్ట్రంలోనే కొడంగల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ల చైర్మన్లు, హెచ్ఎం లను కోరారు. అయితే పాఠశాలల్లో చేసే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి డాక్యుమెంటరీ కోసం పాఠశాల ముందు, అభివృద్ధి పనుల తర్వాత అనే శీర్షికతో ఫోటోలు తీసుకోవాలని హెచ్ఎంలకు కలెక్టర్ సూచించారు. ఈ సదస్సులో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డీఈవో అబ్దుల్ ఘని, అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, మద్దూర్ ఎంపీడీవో జయ రాములు, తహసిల్దార్ మహేష్ గౌడ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనిత, కోస్గి మెప్మా అధ్యక్షురాలు శోభ, కోస్గి ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు 5 జతల జోడెడ్లనిచ్చిన నీరంజన్న

## అన్నదాతలను ఆదుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

దేశానికి అన్నంపెట్టే రైతన్న, వ్యవసాయం అంటే తనకు ఎంత ఇష్టమో మరోసారి నిరూపించుకున్నా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికే దక్కుతుంది. తీవ్ర కరువు ఒక వైపు పంటలు ఎండిపోయి రైతులు అప్పులపాలై విలవిలలాడుతున్న తరుణంలో సాగుచేసుకోవడాన్నికి కూడా ఎద్దులను కొనలేక 5మంది రైతులు తమ బాధను నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో స్పందించిన నిరంజన్ రెడ్డి సొంత వ్యవసాయ క్షేత్రంలో ఉన్న 5జతల గడెం ఎద్దులను అల్వాల చీన్నబాల్ రెడ్డి, గొల్ల మోగిలయ్య, గోవర్ధన్ రెడ్డి,హరిజన బాలయ్య, పురుషోత్తం రెడ్డి పెద్దమందడి రైతులకు అందించారు. విపత్కర పరిస్థితుల్లో మమ్మల్ని ఆదుకున్న మానవతావాది నిరంజన్ రెడ్డికి ఆనంద బాష్పాలతో కృతజ్ఞతలు తెలియ జేశారు. మరోసారి వ్యసాయ పక్షపాతిగా నిరూపించుకున్న నిరంజన్ రెడ్డికి నియోజకవర్గ రైతులు, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# క్రోధి నామ సంవత్సరం అందరికి మంచి జరగాలి

## ప్రజలందరికీ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 8(జనం సాక్షి):**

తెలుగు ప్రజలకు నూతన సంవత్సరాది అయిన ఉగాదిని ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు వారికి ఉగాది పండగా ఎంతో ప్రాముఖ్యం కలదని తెలిపారు. ఉగాది అంటేనే షడ్రుచుల సమ్మేళనంగా చేసే పచ్చడి గుర్తు వేస్తుందని అన్నారు. తీపి, చేదు, వగరు, పులుపు కలగలిపిన సమ్మేళనమే ఉగాది పచ్చడని ఇందులో మన జీవిత భావాలను తెలిపే నిఘూడ అంశాలు ఇమిడి ఉన్నాయని అన్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలను పెట్టుకొని, ఆ లక్ష్యాలను అందుకునేందుకు ప్రణాళికాబద్ధంగా కష్టపడాలని అన్నారు. ఉగాది పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.



# స్వర్ణ కంకణం, ఉగాది పురస్కారం అందుకున్న మఠం రాజ్ కుమార్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

విశ్వ జ్యోతిష్య విజ్ఞాన సంస్థ రాజమండ్రిలో నిర్వహించిన పురస్కార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నారాయణపేట మండలం జాజాపుర్‌కు చెందిన అస్ట్రాలజిస్ట్, న్యూమరాలజిస్ట్, అర్చకులు మఠం రాజ్ కుమార్ స్వామికు విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ సంయుక్తంగా స్వర్ణ కంకణం ,క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారంను సంస్థ చైర్మన్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రావు ,సంస్థ కార్యదర్శి విశ్వనాథ శర్మ, పంచాంగ కర్త ఇంద్రకంటి గోపాలకృష్ణ అందించారు. గతంలో రాజ్ కుమార్ స్వామి థాయ్ లాండ్ ప్రభుత్వం చే ఆస్ట్రాలజీ, న్యూమరాలజీ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుని డాక్టరేట్‌ను సొంతం చేసుకున్నారు.అతి పిన్న వయసులోనే దేశ విదేశాలలో తన ప్రతిభ కనబరిచి అత్యున్నత పురస్కారాలు సొంతం చేసుకుంటు ప్రతిభ చాటుతున్నారు. నేడు రాజమహేంద్రవరం (రాజమండ్రి)లో నిర్వహించిన పురస్కార వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొనందుకు తెలంగాణ రాష్ట్ర అర్చకుడిగా గర్వపడుతున్నానని తెలిపారు.



# ప్రజాసేవకై అంకితమవుతా

- కలెక్టర్‌గా ఎంతో సేవలందించా
- ఎంపీగా ప్రజలు ఆశీర్వదిస్తే సేవకుడిలా పనిచేస్తా
- బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి

**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

మెదక్ ఎంపీగా ప్రజలు ఆశీర్వదించి పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ వారి మెజార్టీతో గెలిపించాలని ప్రజాసేవకై అంకితం అవుతానని బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి అన్నారు. సదాశివపేట, సంగారెడ్డిలో బి ఆర్ఎస్ సన్నాహక సమావేశం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఎంతో సేవ చేశానని ఎంపీగా ప్రజలు అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో బిఆర్ఎస్ ఆదరిస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలకు సేవలు అందించేందుకు దేవుడు నాకు ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చారని ప్రజాసేవ చేసేందుకే అంకితం అవుతానని అన్నారు. ప్రజలకు సేవ లందించేందుకే అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని ప్రతి నియోజకవర్గంలో ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని కాంగ్రెస్ బిజెపి వారి మాయమాటలకు మోసపూరిత మాటలు నమ్మొద్దని అన్నారు. రైతులు సంతోషంగా ఉన్నారంటే అది కెసిఆర్ పాలనలోనని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీములతో అధికారంలోకి వచ్చిందని ఆ స్కీములు అమలు నోచుకోలేవని అన్నారు. నేను ఎంపీగా గెలిచిన మొదటి రోజు మీ వంద కోట్లతో పీవియర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్య అందించాలన్నదే నా కోరిక అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు మాణిక్యం, బుచ్చిరెడ్డి, నరహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ప్రభుత్వ అధ్యాపకుడు

**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

స్థానిక సదాశివపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ గౌడ్, ఎన్నికల కోడ్ ఉల్లంఘించి బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నాడని పండరి నాయక్, ఎల్లయ్య ఫిర్యాదు మేరకు ఉన్నదికారులు విచారణ చేయగా అతడి సోషల్ మీడియాలో, వార్తాపత్రికల విచారణ చేయగా నిజమని తేలింది. దీంతో సదరు అధ్యాపకుడిపై తెలంగాణా సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం సస్పెన్షన్ వేటు విధించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సైబర్ బాధితులకు అండగా సైబర్ వారియర్స్

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ల వారిగా ఒక్కొక్కరి చొప్పున సైబర్ వారియర్స్‌కు సెల్ ఫోన్, సిమ్ కార్డ్ కేటాయించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీగా పోలీస్ స్టేషన్ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్‌తో సమావేశమై జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నా తీరు, నమోదైన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంటు, పోగొట్టుకున్నా అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకుంటున్న చర్యలపై వారిని అడిగే తెలుసుకొని వారికి పలు



సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సైబర్ నేరానికి గురైన బాధితులకు త్వరగా సేవలందించేందుకు సైబర్ వారియర్స్‌కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్ అందజేసి సైబర్ వారియర్స్ కు అండగా ఉండాలని తెలియజేశారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్కు గాని, ఎన్సిఆర్బి పోర్టల్‌లో గాని, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ గాని సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిని సైబర్ వారియర్స్‌కు తెలియజేయడం జరిగిందని, పూర్తి అవగాహనతో కోర్టు ద్వారా వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఇదివరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే సైబర్ వారియర్స్ మీకు ఉపయోగకరంగా వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని తెలియజేశారు. ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా తస్మాత్ జాగ్రత్త గా ఉండాలని ఎస్పీ గారు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఎస్సై సునిత, జిల్లా సైబర్ సెల్ వారియర్స్ పాల్గొన్నారు.

# తాగు నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 8 (జనం సాక్షి)**

పండగల పూట గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఎంపిఒలు, మిషన్ భగీరథ ఎఈలతో గ్రామాల్లో తాగు నీటి సరఫరా పై వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఏ ఒక్క గ్రామంలో తాగు నీటి సమస్య రావద్దని, ఎస్‌డిఎఫ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలాన్నీ దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరాలో సమస్యలు రాకుండా అవసరమైతే ప్రైవేట్ వ్యవసాయ బోర్లు లీజుకు తీసుకోవాలని అదేశించారు. ఏమైనా సమస్యలు వస్తె వెంటనే అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ వెబ్ ఎక్స్ ద్వారా మండల స్థాయి అధికారులకు తాగు నీటి సరఫరా, ఎస్.డి.ఎఫ్ పనుల పురోగతి పై



సమీక్ష నిర్వహించారు. మిషన్ భగీరథ ఈ.ఈ మేఘా రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈలు ఎంపీడీవోలు, ఎంపీఒలు, తదితరులు వెబ్ ఎక్స్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

# నీరు లేక ఎండిన పొలాలు

## ఎకరాకు 30000 పరిహారం ఇవ్వాలి

## రాష్ట్ర మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



**తూప్రాన్ ఏప్రిల్ 8(జనం సాక్షి)::**

కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో గద్దెనెక్కింది. అబద్ధపు సత్యము మాటలతో గద్దెనెక్కి పూటకో మాట మాట్లాడుతూ రైతులను తెలంగాణ ప్రజలను మహిళలను పట్టించుకోవడం లేదని రాష్ట్ర మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. మల్కాపూర్ గ్రామంలో పెదకారి దేవయ్య నీరు లేకుండా ఎండిపోతున్న పొలాన్ని ఆయన పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు, మీరు లేక ఎండిపోతున్న పంటలకు ఎకరాక 30000 రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ఏడారిగా ఉండేది అన్నారు కానీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎడారిగా ఉన్న తెలంగాణను అనేక ప్రాజెక్టుల నిర్మాణంతో 24 గంటల ఉచిత కరెంటుతో నాణ్యమైన విత్తనాల సరఫరాలతో ఎడారిగా బీడు భూములుగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని పాడి పంటలతో సస్యశ్యామలంగా చేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత కేసిఆర్‌ది అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ లలో పుష్కలంగా గోదావరి నీళ్లు ఉండేవి అన్నారు. ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా కరీంనగర్ మెదక్ సిద్దిపేట జిల్లాలో రైతులకు ప్రతి గుంటకు మండుటెండలలో సైతం సాగునీరును కేసీఆర్ ప్రభుత్వం అందించిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ ఎడారిగా మారే అవకాశం ఏర్పడిందన్నారు. దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలు కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్న కరువు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గంలో ఎటు చూసినా వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు, ట్రాన్స్ఫార్మర్లు పేలిపోతున్నాయన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు పెద్దకారి దేవయ్య, జెడ్పిటిసి రాని సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకుల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, వెంకటాయపల్లి గ్రామ సర్పంచ్ రమేష్, నాయకులు జినరాజు తదితరులున్నారు.

## సన్ పరివార్ పోంజి స్కామ్ కేసు..

**రూ. 25.2 కోట్ల ఆస్తులు జప్తు**

**హైదరాబాద్(జనంసాక్షి):** సన్ పరివార్ పోంజి స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్(ఈడీ) మెతుకు రవీందర్, అతని కుటుంబసభ్యులు, సన్నిహితులకు చెందిన స్థిర, చరాస్తులను అటాచ్ చేసింది.మనీలాండరింగ్ చట్టం కింద రూ. 25.2 కోట్ల విలువైన ఆస్తుల్ని జప్తు చేసింది. సన్ పరివార్ గ్రూప్ పేరుతో మెతుకు రవీందర్, అతని సహచరులు తెలంగాణ, ఏపీలో ప్రజల నుంచి భారీ మొత్తంలో పెట్టుబడులు స్వీకరించారు. వీరిపై డిపాజిటర్ల చట్టం కింద కేసులు నమోదుకావడంతో ఈడీ దర్యాప్తు చేపట్టింది.

## వైదొలిగిన ఇజ్రాయెల్ సేనలు

**కానీ ఆ నగరంలో 'మనుగడ కష్టమే'!**

**జనంసాక్షి:**దక్షిణ గాజాలో ఖాన్ యూనిస్ ప్రాంతం నుంచి తమ సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెల్లడించాయి. దీంతో కొన్ని నెలలుగా తమ నివాసాలకు దూరంగా తలదాచుకున్న వేల కుటుంబాలు సొంత గూటికి తిరుగు పయనమయ్యాయి. చివరకు వచ్చి చూస్తే అక్కడంతా విధ్వంసమే. స్కూళ్లు, ఆసుపత్రులు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఒకప్పుడు అపార్టుమెంట్లు, భారీ భవంతులు, వాణిజ్య సముదాయాలతో కళకళలాడిన ఖాన్ యూనిస్ నగరం ఇజ్రాయెల్ సేనల దాడితో నామరూపాల్లేకుండా పోయింది.ఖాన్ యూనిస్ జనాభా 14 లక్షలు. గాజాలో సగం జనాభా ఇక్కడే ఉంది. గత అక్టోబర్ 7న గాజాపై యుద్ధం మొదలుపెట్టిన ఇజ్రాయెల్.. డిసెంబర్‌లో ఖాన్ యూనిస్ నగరంపైకి సేనలను పంపించింది. హమాస్ ఉగ్రవాదులకు కీలక స్థావరంగా ఉన్న ఈ నగరాన్ని జల్లెడ పట్టింది. బందీలుగా చేసుకున్న వారిని ఈ నగరంలోనే దాచిపెట్టినట్లు భావించిన ఇజ్రాయెల్ సైన్యం.. ఉగ్రవాదులు తల దాచుకున్నట్లు అనుమానించిన టన్నెళ్లను ధ్వంసం చేసింది. ఈక్రమంలో అక్కడి ప్రధాన ఆసుపత్రి పైనా దాడులు చేసింది. ఈ ఆపరేషన్‌లో వేల మంది హమాస్ ఉగ్రవాదులు హతమైనట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. అయితే, దాడుల నేపథ్యంలో లక్షల మంది స్థానికులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు.నగరం నుంచి తమ బలగాలను ఉపసంహరించుకుంటున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన వెంటనే.. సైకిళ్లు, నడక మార్గంలో వేల మంది ఇంటిబాట పట్టారు. గుట్టలుగా పడిన శిథిలాలను దాటుకుంటూ వచ్చిన నగరవాసులకు నిరాశే మిగులుతోంది. ఎక్కడ చూసినా శిథిలాలే. సొంతింటినీ గుర్తు పట్టలేకుండా పోయిన పరిస్థితి. యుద్ధంలో మిగిలిపోయిన ప్రమాదకర బాంబులు దర్శనమిస్తున్నాయి. 'నగరంలో అధిక భాగం శిథిలంగా మారింది. ఏ ప్రాంతాన్నీ వదిలిపెట్టలేదు. ఇక్కడ మనుగడకు అవకాశమే లేకుండా పోయింది' అని ఖాన్ యూనిస్ వాసులు వాపోతున్నారు.

## కృష్ణా జలాల వివాదంపై ఏపీ నిర్లక్ష్యం వహిస్తోంది

వరకు పొడిగించాలని కోరింది. ఏపీ దరఖాస్తుపై ట్రైబ్యునల్ విచారణ జరిపింది. ఏపీ గడువు కోరడంపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. పెండింగ్ వ్యవహారాలకు ఎన్నికల కోడ్ అడ్డంకి కాదని చెప్పింది. కాలయాపన కోసమే గడువు కోరుతుందని ఆరోపించింది. ఈ మేరకు ఇరు రాష్ట్రాల వాదనలు విన్న ట్రైబ్యునల్ జూన్ వరకు గడువు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఏప్రిల్ 29లోగా వివరణ ఇవ్వాలని ఏపీ సర్కారును ఆదేశించింది. స్టేట్‌మెంట్ వచ్చాక రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేసుకోవచ్చని రెండు రాష్ట్రాలకు చెప్పింది. విచారణను మే 15వ తేదీకి వాయిదా వేసింది.

# తెలంగాణ భగభగ

**నిప్పులు కురిపిస్తున్న సూరీడు • మండుతున్న ఎండలు • ఉదయం 9 గంటలకే ఎండవేడి**

హైదరాబాద్(జనంసాక్షి):సూరీడు నిప్పులు కురిపిస్తున్నట్టే ఉంది తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి. భగభగ మండుతున్న ఎండలు మాడు మంటెక్కిస్తున్నాయి. ఉదయం 9 గంటలకే సూరీడు నిప్పులు చిమ్ముతుండటంతో జనం అల్లాడుతున్నారు. చాలాచోట్ల 40 డిగ్రీల టెంపరేచర్లు దాటిపోతున్నాయి. మరోవైపు వేడిగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. బయటకు వెళ్లాలంటేనే జనం జంకుతున్నారు. ఉదయం ఎండ తీవ్రతతో వేర్వేరు పనులపై వెళ్లే వాళ్లంతా ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలు దాటితే ప్రధాన రహదారులు, కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. జాతీయ రహదారి సైతం వాహనాలు రాకపోకలు లేక ఖాళీగా కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. సాధారణంగా ఏప్రిల్‌లో 40 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. కానీ ఇప్పుడు 40 డిగ్రీల టెంపరేచర్లు క్రాస్ అవుతున్నాయి. మే నెల అప్పుడే వచ్చేసిందా అన్నట్టుగా సూరీడు నిప్పులు చిమ్ముతున్నాడు. ఇప్పుడే ఎండ మంట ఇలా ఉంటే.. మేలో సిట్యువేషన్ ఏంటి? రోకలి బండలు పగలడం ఖాయమేనా అన్న అనుమానాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎండే కదా అని అశ్రద్ధ చేస్తే వడదెబ్బ బారినపడటం ఖాయం. బయటకెళ్లే సమయంలో గొడుగు, టోపీ లాంటివి రక్షణగా తీసుకెళ్లాలి. వీలైనంత వరకు తెలుపు రంగు దుస్తులు ధరిస్తే ఎండ బారి నుంచి కాపాడుకోవచ్చు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు సమీపంలో ఉండే దుకాణాల దగ్గరకు వెళ్లి చల్లదనం ఎక్కువగా ఉండే శీతల పానీయం తాగేందుకు



ప్రయత్నించకూడదు. ఎక్కువ చల్లదనం ఉండే పానీయం తాగే సమయంలో శరీర ఉష్ణోగ్రతలో తేడా వచ్చి ఇబ్బందికి గురయ్యే అవకాశం ఉంటుంది. మంచినీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు లాంటివి వెంట తీసుకెళ్లడం మంచిదని సజెస్ట్ చేస్తున్నారు డాక్టర్లు. ఏదిఏమైనా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే..



## గ్యారెంటీలు ఏమయ్యాయి?: హరీశ్‌రావు

**సిద్దిపేట(జనంసాక్షి):** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు ఏమయ్యాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. 100 రోజులు గడిచినా వాటిని నెరవేర్చలేదని విమర్శించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేటలోని మల్లయ్య గార్డెన్‌లో యువతతో ఆయన సమావేశమయ్యారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వద్దంటూ తుపాకీ ఎక్కుపెట్టిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని విమర్శించారు."రేవంత్ 'జై తెలంగాణ' అని ఏనాడైనా అన్నారా? భారాస ఉద్యోగాలు ఇస్తే.. కాంగ్రెస్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషనైనా ఇచ్చిందా? నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని అప్పుడే మాట మార్చారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు. మరి ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారా? భారాస ప్రభుత్వం ఎన్నో ఆలయాలు నిర్మించింది. అభివృద్ధి చేసింది. అయినా, దేవుడి పేరుమీద భారాస ఎప్పుడూ ఓట్లు అడగలేదు.

## బోట్ యూజర్లకు షాక్..

**ప్రమాదంలో 75 లక్షల మంది డేటా**

**జనంసాక్షి:**ప్రముఖ ఆడియో ఉత్పత్తులు, స్మార్ట్ వాచ్‌ల తయారీ సంస్థ బోట్ యూజర్ల డేటా ప్రమాదంలో పడింది. సుమారు 75 లక్షల మంది వినియోగదారుల వ్యక్తిగత డేటా లీకైంది.లీకైన డేటాలో వ్యక్తుల పేర్లు, చిరునామాలు, ఫోన్ నంబర్లు, కస్టమర్ ఐడీలు వంటివి ఉన్నాయి. తస్కరించిన డేటాలో సుమారు 2జీబీ డేటాను హ్యాకర్ ఓ ఫోరమ్‌లో అందుబాటులో ఉంచినట్లు ఫోర్బ్స్ ఇండియా పేర్కొంది.బోట్‌కు చెందిన డేటాను షాపిఫైగై అనే హ్యాకర్ ఏప్రిల్ 5న ఈ డేటాను పోస్ట్ చేసినట్లు ఫోర్బ్స్ తెలిపింది. ఈ డేటా తస్కరణ వల్ల వ్యక్తిగత డేటా బయటకు పొక్కడమే కాకుండా.. ఆర్థిక మోసాలు, సైబర్ నేరగాళ్ల నుంచి ఫిషింగ్ అటాక్స్‌కు ఆస్కారం ఉంటుందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ డేటా ద్వారా సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతా లావాదేవీలు నిర్వహించడంతో పాటు క్రెడిట్ కార్డులను మోసపూరిత లావాదేవీలకు వినియోగించే ప్రమాదమూ ఉందని పేర్కొంటున్నారు.ఈ తరహా డేటా లీకేజీ వల్ల కంపెనీలు వినియోగదారుల నమ్మకాన్ని కోల్పోవడంతో పాటు న్యాయపరమైన చిక్కులూ ఎదుర్కోవాల్సి ఉంటుందని సైబర్ నిపుణులు చెబుతున్నారు.

## మెట్రో గుడ్‌న్యూస్

**ఉగాది వేళ ప్రయాణికులకు రాయితీ పొడగింపు**

**హైదరాబాద్(జనంసాక్షి):** ఉగాది వేడుకల వేళ మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్. మెట్రో రైలులో వేర్వేరు వర్గాలకు అందిస్తున్న రాయితీలు మార్చి 31తో ముగియగా.. వాటిని మళ్లీ పొడిగిస్తున్నట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.ఉగాది వేడుకల్లో భాగంగా సూపర్ సేవర్ మెట్రో హాలిడే కార్డ్, మెట్రో స్టూడెంట్‌పాస్, సూపర్ పీక్ అవర్ ఆఫర్లను ఆరు నెలల పాటు పొడిగించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.సెలవు రోజుల్లో రూ.59కే ప్రయాణ సదుపాయం కల్పించే సూపర్ సేవర్ మెట్రో హాలిడే కార్డు, రద్దీ లేని సమయాల్లో ప్రయాణ ఛార్జీల్లో 10 శాతం రాయితీ ఇచ్చే సూపర్ ఆఫ్ పీక్ అవర్, మెట్రో స్టూడెంట్ పాస్‌లపై రాయితీలన్నీ మార్చి 31 తోనే ముగిసిన విషయం తెలిసిందే. అయితే, ఈ రాయితీలను మళ్లీ పునరుద్ధరిస్తారా? లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. మెట్రో రైలు మూడు మార్గాల్లో ప్రతిరోజు సగటున 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. పనిదినాల్లో రద్దీ ఎక్కువగా ఉంటే.. వారాంతాల్లో తక్కువగా ఉంటోంది. వేసవి కావడంతో వాహనాలను స్టేషన్ల వద్ద నిలిపి మెట్రోలోనే ప్రయాణానికి మొగ్గు చూపుతున్నారు.

## ముత్తూట్ మైక్రోఫిన్

**• వార్షిక వృద్ధి 32 శాతం**

**ఢిల్లీ(జనంసాక్షి):**కొచ్చికి చెందిన మైక్రో ఫైనాన్స్ సంస్థ ముత్తూట్ మైక్రోఫిన్ అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ 2024 మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో 32 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసింది.మార్చి త్రైమాసికంలో రూ.12,194 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే కాలంలో రూ.9,208 కోట్లుగా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ అత్యధిక రుణ వితరణలను నమోదు చేసింది. గతేడాది కాలంలో చెల్లింపులు రూ.8,104 కోట్ల నుంచి 32 శాతం పెరిగి రూ.10,662 కోట్లకు చేరాయి. గత త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన వృద్ధి నమోదైనట్లు ఎక్స్ఛేంజీలకు సమర్పించిన ఫైలింగ్‌లో కంపెనీ తెలిపింది.కంపెనీ యాక్టివ్ కస్టమర్ల సంఖ్య 2023 మార్చి 31 నాటికి 27.70 లక్షలయితే.. 2024 మార్చి 31 నాటికి 21 శాతం పెరిగి 33.50 లక్షలకు చేరుకుంది. కంపెనీ శాఖల సంఖ్య అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 29 శాతం పెరిగి 1,508కు చేరింది. ఇటీవల ముత్తూట్ సంస్థ ఉత్తరాఖండ్, హిమాచల్‌తో సహా ఇతర రాష్ట్రాల్లో విస్తరించడంతో పాటు తెలంగాణాలో కొత్త శాఖలను ప్రారంభించింది. కాంగ్రెస్ 6 గ్యారంటీలు

## యూట్యూబ్ ఫాలోవర్స్ కోసం ప్రశ్నపత్రం లీక్

**ఒడిశాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సహా ముగ్గురి అరెస్టు**


భువనేశ్వర్(జనంసాక్షి):యూట్యూబ్ ఛానల్‌లో ఎక్కువ మంది ఫాలోవర్స్‌ను పెంచుకునేందుకు ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు 1-8వ తరగతి వరకు ప్రశ్నపత్రాలు లీక్ చేశాడు.తన భార్య పేరు మీద ఛానల్ ఓపెన్ చేసి ప్రశ్నలను అందులో అప్‌లోడ్ చేసేవాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి ఉపాధ్యాయుడు, అతని భార్య, మరో వ్యక్తిని అరెస్టుచేశారు. పరీక్షలకు ముందు ప్రశ్నపత్రాలు యూట్యూబ్‌లో వైరల్ అవుతున్నాయంటూ ఒడిశా స్కూల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ అథారిటీ డైరెక్టర్ మార్చి18న భువనేశ్వర్ సైబర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు గంజాం జిల్లాలోని రంభ అనే ప్రాంతానికి చెందిన సమీర్ సాహుని నిందితుడిగా గుర్తించారు.సమీర్ తన యూట్యూబ్ ఛానల్ 'సమీర్ ఎడ్యుకేషనల్'లో ప్రశ్నపత్రాలు అప్‌లోడ్ చేసినట్లు తెలియడంతో ఆయన ఇంటిపై దాడిచేశారు. మార్చి 30న అతని దగ్గర ఉన్న ప్రశ్నపత్రాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు అరెస్ట్ చేశారు. తన ఛానల్‌తో పాటు 'ప్రో ఆన్సర్' అనే మరో యూట్యూబ్ ఛానల్‌లో కూడా ప్రశ్నపత్రాలు అప్‌లోడ్ చేసినట్లు పోలీసుల విచారణలో సమీర్ చెప్పాడు. జాజ్‌పుర్‌లోని ఓ బడిలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జగన్నాథ్ కర్, అతని భార్య రూతుపూర్ణ పతి ఈ పని చేసినట్లు వెల్లడించాడు. దీంతో పోలీసులు ఆ జంటను అరెస్టు చేశారు. లీకైన ప్రశ్నపత్రాలతో పాటు ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## మూడోసారీ మోదీనే ప్రధాని

**కిషన్‌రెడ్డి ఆశాభావం**

**చేవెళ్ల(జనంసాక్షి):** జూన్ 8 లేదా 9న భారత ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణం చేస్తారని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.దేశ అభివృద్ధి, సమైక్యత కోసం భాజపాకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మోదీ వచ్చాక మత కలహాలు, కర్ఫ్యూలు లేవని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ దిగుమతి చేసుకునే వాళ్లమన్న ఆయన... ప్రస్తుతం విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ హయాంలో అన్నీ దిగుమతి చేసుకునే వాళ్లమన్న ఆయన... ప్రస్తుతం విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నట్లు చెప్పారు.చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని మొయినాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో అన్ని రంగాల్లోనూ అవినీతి చేశారని విమర్శించారు. ఆర్టికల్ 370 పేరుతో ఎన్నో దారుణాలు చేశారని, భాజపా ప్రభుత్వం దానిని తొలగించిందని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ దేశాభివృద్ధికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సెక్యులర్ పేరుతో దేవాలయాలను కాంగ్రెస్ నాశనం చేసిందని మండిపడ్డారు.

## ఆదిత్యకు చిక్కని సూర్యగ్రహణం



**జనంసాక్షి:**విశ్వంలో నేడు అద్భుత దృశ్యం ఆవిష్కృతం కానుంది. ఉత్తర అమెరికా, కెనడా మీదుగా నేడు సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఈ ఏడాది సంభవించే అతిపెద్ద ఖగోళ ఘటన, పైగా అరుదుగా ఏర్పడే సంపూర్ణ గ్రహణం కావడంతో దీన్ని చూసేందుకు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ ఘట్టాన్ని అంతరిక్షంలో ఉన్న మన 'ఆదిత్య' మాత్రం చూడలేదట..! ఇందులో ఇస్రో తప్పేం లేదండోయ్.. 'ఆదిత్య ఎల్ ను ఉంచిన స్థానమే ఇందుక్కారణం.సూర్యుడిని నిరంతరం అధ్యయనం చేసేందుకు వీలుగా లాగ్రాంజ్ పాయింట్ 1 (ఎల్ 1) చుట్టూ ఉన్న కక్ష్యలో దీన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీంతో గ్రహణాల ప్రభావం లేకుండా 'ఆదిత్య ఎల్ 1'కు భానుడు ప్రతిక్షణం కన్పిస్తాడు. సాధారణంగా సూర్యుడికి భూమికి మధ్యలో చంద్రుడు అడ్డుగా వచ్చినప్పుడు ఈ గ్రహణం ఏర్పడుతుంది. అయితే, నేటి సంపూర్ణ సూర్యగ్రహణం సమయంలో భానుడిని పూర్తిగా కమ్మేసే చంద్రుడు ఈ శాటిలైట్‌కు వెనుకవైపు ఉంటాడు. అంటే.. సూర్యుడికి, చంద్రుడికి మధ్యలో అన్నమాట..! అందుకే గ్రహణ ఘట్టాన్ని 'ఆదిత్య ఎల్ 1' వీక్షించలేదని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ వెల్లడించారు.అయితే, గ్రహణ సమయంలో సూర్య కిరణాల ప్రభావం ఎలా ఉండనుందనే విషయాలను ఈ మిషన్ పరిశీలించనుంది. క్రోమోస్పియర్, నక్షత్రాల కరోనాను మరింత అధ్యయనం చేసేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గతేడాది సెప్టెంబరులో 'ఆదిత్య ఎల్ 1'ను ప్రయోగించిన సంగతి తెలిసిందే. దాదాపు నాలుగు నెలల పాటు రోదసిలో ప్రయాణించిన శాటిలైట్.. ఈ ఏడాది జనవరిలో భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్-1ను చేరుకుంది. దాని చుట్టూ ఉన్న కక్ష్యలో పరిభ్రమిస్తూ అధ్యయనాలు సాగిస్తోంది.ఇక, నేటి సంపూర్ణ సూర్య గ్రహణం మెక్సికో, అమెరికా, కెనడాల మీదుగా ప్రయాణించనుంది. ఈ ప్రాంతాల్లో గ్రహణ ప్రభావాన్ని బట్టి కొన్ని నిమిషాల పాటు చీకటి కమ్ముకోనుంది. అయితే, భారత్‌లో దీని ప్రభావం లేదు. మన కాలమానం ప్రకారం నేటి రాత్రి 9 గంటల తర్వాత నుంచి రేపు తెల్లవారుజామున 2.22 గంటల వరకు గ్రహణ కాలం ఉంది.



## రూ.25 కోట్ల విలువైన కార్లతో కాన్వాయ్

**ముంబయి:** ఇటీవలే అట్టహాసంగా నిర్వహించిన ప్రీవెడ్డింగ్ వేడుకలతో ప్రపంచం దృష్టిని ఆకర్షించింది అంబానీ కుటుంబం. ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ- రాధికా మర్చంట్ కొన్ని నెలల్లో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ సమయంలో వారి విలాసవంతమైన లైఫ్‌స్టైల్‌కు చెందిన కొన్ని దృశ్యాలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారాయి. అనంత్ జంట ఇటీవల ఫుల్ సెక్యూరిటీ కవర్‌లో మాల్‌కు వచ్చి షాపింగ్ చేశారు. ఆ లగేజీ తెచ్చుకోవడానికి వారు సుమారు రూ. 25 కోట్ల విలువైన కార్ల కాన్వాయ్‌ను వినియోగించడంతో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. ఆ వాహన శ్రేణిలో రోల్స్‌రాయిస్ కలినాన్ బ్లాక్ బ్యాడ్జ్‌తో పాటు పలు లగ్జరీ కార్లు ఉన్నాయి. అలాగే అత్యవసర వైద్య సదుపాయం కోసం ఆ వాహనాల వరుసలో ఒక అంబులెన్స్ కూడా ఉంచడం గమనార్హం.

## మద్యం కుంభకోణంలో మరో షాక్..

**ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌కు ఈడీ సమన్లు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఆమ్ ఆద్మీ పార్టీని కష్టాలు వెంటాడుతున్నాయి. మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో సహా చాలా మంది ముఖ్య నాయకులు లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు ఈ వ్యవహారంలో మరో నేత చిక్కుల్లో పడ్డట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణం కేసులో విచారణ నిమిత్తం ఆప్ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌కు ఈడీ సమన్లు పంపింది. దీంతో ఈడీ కార్యాలయానికి చేరుకున్న పాఠక్‌ను విచారించారు ఈడీ అధికారులు. అదే సమయంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రైవేట్ సెక్రటరీ విభవ్ కుమార్‌ను కూడా ఈడీ విచారిస్తోంది. దీనికి ముందు కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే విభవ్ కుమార్, దుర్గేష్ పాఠక్‌లను విచారించింది. దుర్గేష్ పాఠక్ ఫోన్‌ను ఈడీ జప్తు చేసి విచారణకు పిలిచినట్లు సమాచారం. కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మంత్రి అతిషి ప్రకటన వెలుగులోకి వచ్చింది. బీజేపీ కుట్ర చేస్తోందని ఆమె ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీని ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని అతిషీ ధ్వజమెత్తారు. ఈడీ, బీజేపీ మధ్య రాజకీయ పొత్తు ఉందని మంత్రి అరోపించారు. ఈడీ ద్వారా ఎన్నికల ప్రచారం నుంచి ఆప్ పార్టీ నేతలను తొలగించాలని బీజేపీ భావిస్తోంది. ఇదిలావుంటే మద్యం పాలసీ స్కామ్‌లో మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తర్వాత ఇప్పుడు దుర్గేష్ పాఠక్ ఈడీ కబంధ హస్తాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణం కేసులో ఆయన పేరు తెరపైకి వచ్చింది. దుర్గేష్ పాఠక్ ఢిల్లీలోని రాజిందర్ నగర్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అవిర్భావం నుండి పార్టీతో అనుబంధం ఉన్న పాత నాయకులలో ఆయన ఒకరు. అలాగే గోవా ఎన్నికల్లో పార్టీ ఇన్‌ఛార్జ్‌గా కూడా ఉన్నారు. మద్యం కుంభకోణం ఆమ్ ఆద్మీ పార్టీకి మెడలో ముల్లులా మారుతోంది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా జైలులో ఉన్నారు. అటు తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట కవిత సైతం తీహార్ జైలులో ఉన్నారు. అయితే కొద్దిరోజుల క్రితమే సంజయ్ సింగ్ బెయిల్‌పై విడుదలైనప్పటికీ ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌ను కూడా ఈడీ అరెస్ట్ చేసింది. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్ విషయంలో పార్టీ వర్గాల్లో తీవ్ర దుమారం రేగుతోంది..

## సీఎం రేవంత్‌కు తప్పిన ముప్పు

నుంచి కొడంగల్ వెళ్లే సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడా వద్ద ఈ ఘటన జరిగింది. టైర్ పేలడంతో అందరూ భయంతో ఉలిక్కిపడ్డారు. వెంటనే వాహనాల నుంచి బయటకు వచ్చారు. కాన్వాయ్‌లో వెళ్తున్న నాయకులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం పేలిన టైర్లు రిపేర్ చేయడంతో మళ్లీ కొడంగల్‌కు బయలు దేరారు.గతేడాది మార్చిలోనూ రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రాజన్న సిరిసిల్ల జిల్లా రావుపేటలో రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు.. అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి కాన్వాయ్‌లో ముందున్న కారును ఢీకొట్టింది. దీంతో వరుసగా ఆరు కార్లు ఒకదానికి ఒకటి గుద్దుకున్నాయి. అయితే ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. మొత్తం ఏడు కార్లు ధ్వంసమ య్యాయి. కాగా రేవంత్ సోమవారం కొండ గల్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో లోక్ సభ ఎన్నికలపై సన్నాహక సమావేశం నిర్వహించారు.

## ఇలా ఎంతమందిని జైల్లో వేస్తారు?

**సుప్రీం ఆగ్రహం.. యూ ట్యూబర్‌కు బెయిల్ మంజూరు**

**ఢిల్లీ(జనంసాక్షి):**తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శలు చేశాడన్న ఆరోపణలతో అరెస్టైన ఓ యూట్యూబర్‌కు సుప్రీంకోర్టుబెయిల్‌ను పునరుద్ధరించింది.ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేసే ప్రతి ఒక్కరినీ జైలుకు పంపడం సరికాదని వ్యాఖ్యానించింది.సీఎం స్టాలిన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో తమిళనాడుకు చెందిన యూట్యూబర్ దురై మురుగన్‌ను 2021 అక్టోబరులో పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడికి బెయిల్ మంజూరైంది. అయితే, న్యాయస్థానం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేశాడన్న కారణంతో 2022లో మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ అతడి బెయిల్‌ను రద్దు చేసింది. దీంతో మురుగన్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. మధ్యంతర బెయిల్ లభించింది. అప్పటినుంచి అతడు బయటే ఉన్నాడు.ఈ క్రమంలోనే రెగ్యులర్ బెయిల్ రద్దును సవాల్ చేస్తూ యూట్యూబర్ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం తాజాగా విచారణ జరిపింది.



## ఆ నొప్పిని భరించలేకపోయా..

**దానికన్నా చనిపోవడమే మేలని అనిపించింది:జిరోదా సీఈవో సతీమణి సీమా పాటిల్**

**జనంసాక్షి:**క్యాన్సర్‌తో పోరాడటం అనేది అత్యంత కఠినమైన ప్రయాణం. దాన్ని జయించాలంటే చికిత్సతో పాటు ఎంతో మనోధైర్యం అవసరం. అలాంటి ప్రాణాంతక వ్యాధిని ఎదుర్కొని దాన్నుంచి బయటపడ్డారు ప్రముఖ బ్రోకరేజీ సంస్థ జిరోదా సీఈవో నితిన్ కామత్ సతీమణి సీమా పాటిల్.2021 నవంబరులో రొమ్ము క్యాన్సర్ బారినపడిన ఆమె ఏడాది పాటు క్లిష్టమైన పరిస్థితిని దాటుకుని వ్యాధి నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఆ సమయంలో ఆమె అనుభవించిన వేదనను, కుటుంబం ఎదుర్కొన్న సవాళ్లను తాజాగా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. అది ఆమె మాటల్లోనే.."క్యాన్సర్ అని తెలిసిన తర్వాత చికిత్స ఇంకా మొదలుపెట్టకముందే మేం ఓ స్కాన్ కోసం చిన్న క్లినిక్‌కు వెళ్లాం. ఆ స్కానింగ్‌కు దాదాపు రూ.30 వేలు ఖర్చయ్యింది. అది చూసి మేం ఆశ్చర్యపోయాం. ఇంత ఖర్చును సామాన్యులు ఎలా భరిస్తారా? అనుకున్నాం. ఇక, చికిత్సలో భాగంగా కీమోథెరపీ చేయించుకోవాల్సి వచ్చింది. దానంత కష్టమైంది ఇంకోటి ఉండదేమో..! మొదటిసారి కీమోథెరపీకి వెళ్లినప్పుడు చాలా నొప్పిగా అనిపించింది. ఏం జరుగుతుందో అర్థం కాలేదు. ఈ బాధ కంటే చనిపోవడమే మేలు అనిపించింది. కానీ, రెండోసారి నాకు నేను సర్దిచెప్పుకొన్నా. ధైర్యంగా ఉండటానికి ప్రయత్నించా. నేను వేగంగా కోలుకునేందుకు అది కొంత సహకరించింది' క్యాన్సర్ అనుభవం నా జీవితాన్ని చాలా మార్చింది. జీవితం చాలా చిన్నదనే సత్యం బోధపడింది. నాకు నచ్చింది చేయాలని అనిపించింది. అప్పుడే చాలా ప్రదేశాలకు వెళ్లా. ఎన్నో విషయాలు తెలుసుకున్నా. చికిత్స సమయంలోనూ



చాలా సాధారణంగా ఉండేందుకు ప్రయత్నించా. ఫిట్‌నెస్‌పై మరింత శ్రద్ధ పెట్టా. ట్రెడ్‌మిల్‌పై పరుగులు పెట్టా. ఈ మొత్తం ప్రయాణంలో నా భర్త అనుక్షణం నాకు అండగా నిలిచారు. నవ్వించారు. ప్రతికూల ఆలోచనలు రాకుండా చేశారు. వీటి సహకారంతోనే నేను క్యాన్సర్‌ను జయించా" అని సీమా వెల్లడించారు. కీమో వల్ల సీమా జుట్టు విపరీతంగా ఊడిపోవడంతో మరో దారి లేక ఆమె గుండు చేయించుకున్నారు. అప్పుడు ఆమె భర్త నితిన్ కూడా గుండు చేయించుకుని ఆమెలో మనోస్థైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
09 ఏప్రిల్ 2024
తెలంగాణ

# ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్స్ ,స్కావెంజర్స్ బ్రతుకులు మారేనా

**ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 8 (జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ స్కావెంజర్స్ బ్రతుకులు ఏటువంటి ఎదుగు బొదుగు లేక అగమ్య గోచరంగా తయారైనవి గత బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించింది ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్వీపర్స్ క్సాంవేంజర్స్ జీవితాల్లో వెలుగులు నింపాలని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్ స్కావేంజర్స్ అషోసేసియన్ యూనియన్ ఎఐటియుసి జిల్లా అధ్యక్షురాలు ఎల్ మీరాబీ, మరియు యూనియన్ సభ్యురాలు చింతల ఆదిలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 800 మంది రాష్ట్ర వ్యాప్తంగా 26000 మంది పనిచేస్తున్నారని గత ప్రభుత్వం రూ. 2,500/- లు గౌరవ వేతనం ఇచ్చింది అదే ప్రభుత్వం కరోనా సమయంలో పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ స్కావేంజర్స్ ను తొలగించింది అప్పటి నుండి ఎటువంటి వేతనాలు లేక ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీస్ చేస్తున్నామని పాఠశాలల వారు కొంత మధ్యాహ్న బోజన పథకం ఏజెన్సీ వారు కొంత సోమ్ము ఇస్తున్నారని అనమవి రూ. 1500/-లు అని ఆ పదిహేన వందలతోనే కుటుంబాలను పోషించుకుంటూ బ్రతుకులీడుస్తూ పాఠశాలల్లో ఉద్యమం పాఠశాలలు తెరిచిన దగ్గర నుండి సాయంత్రం పాఠశాలలు మూసే వరకు 8 గంటలు పిల్లలకు అన్ని పనులు చేస్తూ పాఠశాల ఆవరణలో చెట్లకు నీరు పోస్తూ మధ్యాహ్నం పిల్లలకు అన్నం పెడుతూ వస్తున్నామని ఏదోఒక రోజు మిల్లీ మిమల్ని పనిలోకి తీసుకుంటారని ఆవెదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మా బ్రతుకులు మారుతాయని ఆశపడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ



పాఠశాలల్లో స్వీపర్స్ స్కావేంజర్స్ ను కొనసిగిస్తామని హామి ఇచ్చారని ఇచ్చిన హామీ అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ స్కావేంజర్స్ జీవితాల్లో వెలుగులు నింపాలని లేదంటే వేలాదిమంది కార్మికులు రోడ్డున పడ్తారని ప్రభుత్వాన్ని తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ స్కావేంజర్స్ బ్రతుకులు ఏటువంటి ఎదుగు బొదుగు లేక అగమ్య గోచరంగా తయారైనవి గత బిఆర్ఎస్ ప్రభుత్వం విష్మిరించింది ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్వీపర్స్ క్సాంవేంజర్స్ జీవితాల్లో వెలుగులు నింపాలని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్ స్కావేంజర్స్ అషోసేసియన్ యూనియన్ ఎఐటియుసి జిల్లా అధ్యక్షురాలు ఎల్ మీరాబీ, మరియు యూనియన్ సభ్యురాలు చింతల ఆదిలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 800 మంది రాష్ట్ర వ్యాప్తంగా 26000 మంది పనిచేస్తున్నారని గత ప్రభుత్వం రూ. 2,500/- లు గౌరవ వేతనం ఇచ్చింది అదే ప్రభుత్వం కరోనా సమయంలో పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ స్కావేంజర్స్ ను తొలగించింది అప్పటి నుండి ఎటువంటి వేతనాలు లేక ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీస్ చేస్తున్నామని పాఠశాలల వారు కొంత మధ్యాహ్న బోజన పథకం ఏజెన్సీ వారు కొంత సోమ్ము ఇస్తున్నారని అనమవి రూ. 1500/-లు అని ఆ పదిహేన వందలతోనే కుటుంబాలను పోషించుకుంటూ బ్రతుకులీడుస్తూ పాఠశాలల్లో ఉద్యమం పాఠశాలలు తెరిచిన దగ్గర నుండి సాయంత్రం పాఠశాలలు మూసే వరకు 8 గంటలు పిల్లలకు అన్ని పనులు చేస్తూ పాఠశాల ఆవరణలో చెట్లకు నీరు పోస్తూ మధ్యాహ్నం పిల్లలకు అన్నం పెడుతూ వస్తున్నామని ఏదోఒక రోజు మిల్లీ మిమల్ని పనిలోకి తీసుకుంటారని ఆవెదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మా బ్రతుకులు మారుతాయని ఆశపడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్స్ స్కావేంజర్స్ ను కొనసిగిస్తామని హామి ఇచ్చారని ఇచ్చిన హామీ అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ స్కావేంజర్స్ జీవితాల్లో వెలుగులు నింపాలని లేదంటే వేలాదిమంది కార్మికులు రోడ్డున పడ్తారని ప్రభుత్వాన్ని తెలియజేశారు.

# త్రాగునీటి సరఫరాలో నిర్వహణ లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలి

## సందీప్ కుమార్ సుల్తానియా



**ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :**
త్రాగునీటి సరఫరాలో నిర్వహణ లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్డబ్ల్యుఎస్, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులతో త్రాగునీటి సరఫరాపై, ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిట్ట చివరి ఆవాసం వరకు త్రాగునీరు అందేలా పటిష్ట కార్యాచరణ చేయాలన్నారు. పాలేరు వైరా, దుమ్ముగూడెం రిజర్వాయర్ లలో రాబోయే 3 నెలలకు సాయిపోనూ నీరు నిల్వ ఉందన్నారు. ప్రజలకు నీటిని సక్రమంగా సరఫరా చేస్తే, త్రాగునీటికై ఎటువంటి ఇబ్బందులు వుండవన్నారు. మోటార్లు అన్ని కండీషన్ లో ఉంచాలని, పైప్ లైన్ లలో ఎక్కడా లీకేజీలు లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఏదేని కారణం చేత మిషన్ భగీరథ నీరు రాకపోతే, స్థానిక వనరులు ప్రత్యా మ్నాయంగా సిద్ధంగా ఉంచాలన్నారు. బోర్ వేల్స్, హ్యాండ్ పంప్స్ అన్ని పనిచేయు స్థితిలో ఉండాలన్నారు. రిపేర్లు వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకూడదని, వెంట వెంటనే మరమ్మతులు చేయాలని ఆయన తెలిపారు. 3 నెలలు చాలా కీలక సమయమని, ఏమాత్రం అలసత్వం వద్దని ఆయన అన్నారు. సమస్య స్థానిక అధికారులకు ముందుగా తెలుస్తుందని, సమస్య పరిష్కారం వారిచేతిలోనే ఉంటుందని ఆయన తెలిపారు. క్షేత్ర సందర్శనలు చేయాలని, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలేరుకు నాగార్జున సాగర్ నుండి 2 టీఎంసీ ల నీరు వచ్చిందని, అది కారులు కలిసికట్టుగా పనిచేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నాగార్జున సాగర్ నుండి నీటి విడుదలకు కృతజ్ఞతలు తెలిపారు. అంచనాల మేరకు నీరు అందినట్లు ఆయన అన్నారు. నిర్వహణ లో లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన అన్నారు. సూచనల ప్రకారం చర్యలు చేపడతామని, త్రాగునీటికై జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. అంతకుముందు ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ తో కలిసి వైరా రిజర్వాయర్ ఇంటెక్ వెల్ సందర్శించి, నీటి లభ్యతను పరిశీలించారు. రిజర్వాయర్ లో 1.164 టీఎంసీ ల నీరు అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. మిషన్ భగీరథ కు రోజూ 0.00313 టీఎంసీ ల నీరు అవసరం ఉండగా, రాబోయే రోజులకు త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. అనంతరం దానవాయిగూడెం చెక్ డ్యామ్ ను పరిశీలించారు. చెక్ డ్యామ్ వద్ద కావాల్సిన నీరు అందుబాటులో ఉందన్నారు. నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, జిల్లాలో త్రాగునీటి ఎద్దడి ఉండదని ఆయన తెలిపారు.ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిషన్ భగీరథ ఇఎన్సి జి. కృపాకర్ రెడ్డి, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిపిఓ హరికిషన్, జెడ్పి సిఇఓ వినోద్, మిషన్ భగీరథ, ఇర్రిగేషన్, మునిసిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోకసభ ఎన్నికల సజావు నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో,ఏప్రిల్ 8 (జనంసాక్షి) :**
లోకసభ ఎన్నికల సజావు నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖమ్మం లోకసభ నియోజకవర్గ 7 సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ, ఓటర్ నమోదు, ఇవిఎం స్ట్రాంగ్ రూంల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు సబంధించి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ముందస్తు చర్యల్లో వేగం పెంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో విఐపి ఓటర్లను మార్క్ చేయాలని, విఐపి ఓటర్ నమోదు జాబితాలో లేనిచో వెంటనే నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలవారు 4 శాతానికి తక్కువ ఉంటే, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నమోదులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ లకు సంబంధించి సామాగ్రి, ఎలక్షన్ కమిషన్ నుండి నామినేషన్ ప్రింటెడ్ పత్రాలు మంగళవారం రానున్నాయని, ఇట్టి బ్లాంక్ నామినేషన్ పత్రాలు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటుహక్కు ఉన్నది లేనిది చూడడం, నామినేషన్ పత్రాల పూరింపు, జతచేయు పత్రాలపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, ఆబ్సెంటీ ఓటర్లు, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజేన్లు, దివ్యా%శీ%గులు, ఎస్సెన్షియల్ సర్వీసెస్ లో పనిచేసే వారికి ఫారం 12, 12ఏ లు తీసుకోవాలన్నారు. ఎన్ఐసి పోర్టల్ నుండి ఎవరు, ఎక్కడ పనుచేయుచున్నది నివేదిక తీసుకొని, దాని ప్రకారం చర్యలు చేపట్టారు. గత ఎన్నికలో హొమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి తిరిగి కల్పించాలన్నారు. మే 3 నుండి హెూం ఓటింగ్ చేపట్టనున్నట్లు, దీనికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెగ్మెంట్లలో ఇవిఎంల భద్రపర్చుటకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లు భద్రపర్చడానికి మండల స్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. సువిధ అనుమతులు నిర్ణీత కాలవ్యవధిలోగా జారీచేయాలన్నారు. ఈ సమీక్ష లో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, సత్యనారాయణ, మీనన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా మహిళలు,విద్యార్థినులు జాగ్రత్త

## జిల్లా యస్.పి చందనా దీప్తి



**నల్గొండటౌన్, ఏప్రిల్ 08 (జనంసాక్షి):**
విద్యార్థినులు, మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని జిల్లా యస్.పి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళ రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు పటిష్టమైన నిఘా షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలకు, యువతులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని అన్నారు.విద్యార్థునులు మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో మెసేజ్ లు పెట్టీ ఇబ్బందులకు గురి చేస్తుంటారని అన్నారు. అలాంటి మెసేజ్ లకు స్పందించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.సోమవారం సూర్యాపేట మండలం ఇమాంపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు 354.896 మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా ఉందని, ఇప్పటివరకు 241 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని తెలిపారు. రైతులు తాలు లేకుండా, ధాన్యంలో తేమశాతం 17 మించకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకు రావాలని అన్నారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యం తేమశాతం మిషన్ ద్వారా పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఆదిశగా అన్ని వసతులు కల్పించాలని సూచించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన 281 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుద్ధి యంత్రాలు, తేమశాతం మిషన్లు, టార్పాలిన్లు,గొనె సంచులు అందుబాటులో ఉంచాలని అలాగే టెంట్లు, నీటి వసతి కల్పించాలని, అలాగే వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.ఎక్కడ కూడా రైతులు దళారుల చేతిలో మోస పోకుండా వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. తదుపరి పెన్ పహాడ్ లోని శ్రీ వెంకట సాయి రైస్ మిల్లును తనిఖీ చేసి ధాన్యం నిలువలు పరిశీలించి సిఎంఆర్ ధాన్యం ఎఫ్సిఐ కి చెల్లించాలని, అలాగే ప్రస్తుతం బాయిల్డ్ రైస్ ఎఫ్సిఐకి కేటాయించిన ప్రకారం వెంటనే అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, తహశీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి, మహీందర్ రెడ్డి, డిటి నాగలక్ష్మి, ఏపీఎం బాబు,ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో రూ. 50 వేలుకు మాత్రమే అనుమతి

## జిల్లా ఎస్పి చందనా దీప్తి

**పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 50 వేల పై బడిన సామగ్రి సరఫరా చేయవలసి వస్తే సరైన ఆధారాలు తమవెంట ఉంచుకోవాలి..**

**నల్గొండటౌన్, ఏప్రిల్ 08(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైన 50 వేల కు పై బడిన సామగ్రి కొనుగోలు చేసి ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి తీసుకెళ్లవలసి వస్తే సరిఅయిన ఆధారాలు తమవెంట ఉంచుకోవాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా ప్రకారం ఓటర్లను ప్రభావితం చేసే నగదు,మద్యం, గోల్డ్ ఇతర వస్తువులు సరఫరా కాకుండా 24/7 నిఘా పెడుతూ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,జిల్లా ప్రజలు ఎవరైన శుభ కార్యాలకు కావలసిన గోల్డ్,మరియు ఇతర 50 వేలకు మించి ఉన్న సామాగ్రిని తీసుకొని వెళ్ళేటప్పుడు సరియైన ఆధారాలు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకొని తనిఖీ చేయు అధికారులకు చూపించగలరని పేర్కొన్నారు. లేని యెడల సీజ్ చేయబడుతుంది. పై ఉల్లంఘనలు అధికమిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ప్రజా ప్రాతినిధ్య చట్టం,1951 సెక్షన్ 123 , భారతీయ శిక్షా స్మృతి (ఐపీసీ) సెక్షన్ 171బి/171ఇ మరియు ఇతర చట్టాలు ప్రకారం కేసులు నమోదు చేయబడును అని అన్నారు.

# కార్యకర్తలే దిశా నిర్దేశకులు.. వారి అండతో గెలుస్తా..

## బీఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశంలో పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



**రఘునాథపాలెం, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :**
ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.... బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు కంకణ బద్ధులై అందరూ కలిసి మెలిసి పని చేసి, తన విజయానికి కృషి చేయాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి లో నామ విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో నామ , ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ గొంతుకై తెలంగాణ ప్రయోజనాలు సాధించేందుకు బీఆర్ ఎస్ ఎంపీ లు గెలిపించుకోవాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ నుంచి బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలు ఏనాడు జిల్లా గురించి గాని రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. కేంద్రం నల్ల చట్టాలు తీసుకొచ్చి, మీటర్లు పెట్టాలని చూస్తే కోట్లాడి అడ్డుకున్నానని అన్నారు. తనను గెలిపించి పార్లమెంట్ కు పంపి కేసీఆర్ కు అండగా నిలవాలని నామ కోరారు .జిల్లాలో రూ.8వేల కోట్ల విలువైన రాష్ట్ర రహదారుల ను జాతీయ రహదారులుగా మార్చాను. వీటిలో కొన్ని ఇప్పటికే పూర్తి కాగా మరికొన్ని పురోగతిలో ఉన్నాయని చెప్పారు. పార్లమెంట్ లో రాష్ట్ర ప్రయోజనాలు కోసం కొట్లాడే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీ లకే సాధ్యమని అన్నారు. కష్టకాలంలో కేసీఆర్ కు అందరం. మద్దతుగా నిలుద్దామని అన్నారు. మీ అందరి కృషి వల్లనే గతంలో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే ఉత్తమ పార్లమెంటేరియన్గా రాష్ట్రానికి పేరు తెచ్చానని అన్నారు. మళ్లీ ఇప్పుడు కూడా గెలిపిస్తే మరింత అభివృద్ధి ని సాధిస్తానని అన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాబోయే ఐదేళ్లు కార్యకర్తలకు, ప్రజలకు కొండంత అండగా ఉంటారని అన్నారు. నామ జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. నామ అజాత శత్రువు అన్నారు. అందరి వాడని, మంచి మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా కేసీఆర్ కు మద్దతుగా నిలవాలన్నారు .నామను గెలిపించుకుంటే గల్లీ నుంచి ఢిల్లీ దాకా అండగా ఉంటారని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నామ నాగేశ్వరరావు గెలుపు మనందరి బాధ్యత అన్నారు. నామ అంటే పోరాట స్ఫూర్తి అన్నారు. ఎంపీ గా విభజన సమస్యలపైన, రాష్ట్రానికి రావసిన నిధులు, ప్రాజెక్టుల గురించి కోట్లాడి ఎన్నో సాధించారని అన్నారు.పార్టీ నాయకులు గుత్తా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు తో పాటు రఘునాథపాలెం మండల అధ్యక్షులు వీరూ నాయక్, నాయకులు తాళ్లూరి జీవన్, కుర్రా భాస్కర్ రావు, మద్దినేని వెంకట రమణ , హరిప్రసాద్ , మెంటెమ్ రామారావు, వెంకటేశ్వర్లు, దొంతు సత్యనారాయణ, గొర్రె శ్రీను, దేశిగాని నర్సయ్య, చెన్నబోయిన సైదులు,భద్రయ్య, కోటేశ్వరరావు, ముత్తయ్య, గంగిరెడ్డి విజయారెడ్డి,నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్ తో పాటు చిమ్మపూడి, కోటపాడు, కోయచెలక, రేమిడిచెలక, పాపటపల్లి, జీకే బంజర తదితర గ్రామాల నాయకులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సాక్ష్యం యాప్ ద్వారా

# ఆన్లైన్ ఓటింగ్ కు దరఖాస్తు




**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 8,(జనంసాక్షి):**
లోకసభ ఎన్నికలలో సాక్ష్యం యాప్ ద్వారా పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్లో హెూమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు.85 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులు వారి ఓటు హక్కును, వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హెూమ్ ఓటింగ్ విధానం కల్పించినట్లుగానే, పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రానికి కి రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు సాక్ష్యం యాప్ ద్వారా, అలాగే ఫారం 12-డి లో హెూమ్ ఓటింగ్ కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల నుద్దేశించి " ఓటు హక్కు ప్రాధాన్యత పై" ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.45 శాతానికి మించి వికలత్వం ఉన్న దివ్యాంగులు పోలింగ్ కేంద్రానికి రాలేని పరిస్థితులలో హెూమ్ ఓటింగ్ విధానానికి సాక్ష్యం యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని,అలాగే ఫారం 12-డి లో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు.జిల్లాలో ఉన్న దివ్యాంగులందరూ ఎన్నికలలో ఓటు వేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఓటు వేయడంతో పాటు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా చైతన్యం చేయాలని అన్నారు.ట్రాన్స్ జెండర్లు ఓటు వేయడమే కాకుండా, ఓటింగ్ పై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు.ఓటు అవగాహన పై ర్యాలీలు తీయాలని సూచించారు. ట్రాన్స్ జెండర్స్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 45 శాతం కంటే ఎక్కువ వికలత్వం ఉన్న పోలింగ్ కేంద్రానికి రాలేని స్థితిలో ఉన్న వారికి మాత్రమే హెూమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. తక్కిన దివ్యాంగులు అందరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.దివ్యాంగులకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్ల ఏర్పాటు, ఓటు వేయడానికి అనుకూలంగా ర్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దివ్యాంగులను చైతన్యం చేయడానికి నియోజకవర్గానికి ఒకటి చొప్పున దివ్యాంగులకై ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఈ పోలింగ్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది సైతం దివ్యాంగులే ఉంటారని అన్నారు.జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సక్కుబాయి, ట్రాన్స్ జెండర్స్ నాయకురాలు నందిని,తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైడ్‌తో హ్యుందాయ్, కియా జట్టు



## భవిష్యత్ ఈవీల కోసం

**దిల్లీ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

దక్షిణ కొరియాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీలు హ్యుందాయ్ మోటార్, దాని అనుబంధ కియా కార్పొరేషన్ కీలక ప్రకటన చేశాయి. విద్యుత్ కార్ల బ్యాటరీల కోసం దేశీయ బ్యాటరీల తయారీ సంస్థ ఎక్సైడ్ ఎనర్జీ సొల్యూషన్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. తద్వారా దేశంలో తయారు చేసే విద్యుత్ కార్లకు బ్యాటరీలను స్థానికంగానే సమీకరించాలని నిర్ణయించాయి. దేశంలో విద్యుత్ కార్లను మరింత విస్తరించాలన్న ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు హ్యుందాయ్ మోటార్ గ్రూప్ ఓ ప్రకటనలో తెలిపింది. భారత్‌లో విద్యుత్ వాహనాలకు అంతకంతకూ ఆదరణ పెరుగుతోంది. ముఖ్యంగా కర్బన ఉద్గారాలను అదుపు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తుండడంతో విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతోంది. దేశీయంగా బ్యాటరీలను సమీకరించడం ద్వారా కంపెనీలు తమ ఖర్చులు తగ్గించుకోవడానికి వీలు పడుతుందని హ్యుందాయ్ మోటార్, కియా ఆర్‌అండ్‌డీ డివిజన్ హెడ్, ప్రెసిడెంట్ హే వాన్ యాంగ్ పేర్కొన్నారు. భారత మార్కెట్‌లో విడుదల చేయబోయే మోడళ్లలో స్థానికంగా తయారు చేసిన బ్యాటరీలను వినియోగించడం ద్వారా అగ్రగామిగా కొనసాగాలన్న లక్ష్యంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు హ్యుందాయ్ మోటార్ తెలిపింది. హ్యుందాయ్ ప్రస్తుతం విద్యుత్ కార్ల విభాగంలో ఐయోనిక్ 5, కోనా మోడళ్లను దేశీయంగా విక్రయిస్తోంది. కియా ఈవీ 6 విద్యుత్ కారును విక్రయిస్తోంది. వచ్చే ఏడాది (2025) హ్యుందాయ్ మరో కొత్త విద్యుత్ కారును తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. మరోవైపు యాసిడ్ బ్యాటరీల విభాగంలో ఎక్సైడ్ ఏళ్లుగా అగ్రగామిగా కొనసాగుతోంది. ఎక్సైడ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనుబంధ సంస్థే ఎక్సైడ్ ఎనర్జీ సొల్యూషన్స్. లిథియం- ఐయాన్ సెల్స్ తయారీ కోసం 2022లో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. ఒప్పందం నేపథ్యంలో ఎక్సైడ్ షేరు దూసుకెళ్లింది. మధ్యాహ్నం 1.20 గంటల సమయంలో 15 శాతం లాభంతో రూ.370.25 వద్ద ట్రేడవుతోంది.

# 2023-24 వాహన విక్రయాల్లో రెండంకెల వృద్ధి



## కార్లు, ట్రాక్టర్లలో రికార్డు!

**దిల్లీ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

గత ఆర్థిక సంవత్సరం వాహన విక్రయాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. ప్రయాణికుల, త్రిచక్ర వాహనాలు సహా ట్రాక్టర్ల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా సోమవారం వెల్లడించింది. అన్ని విభాగాల్లో కలిపి 2023- 24లో 2,45,30,334 యూనిట్ల వాహనాలు అమ్ముడయ్యాయి. 2022-2023లో నమోదైన 2,22,41,361 వాహనాలతో పోలిస్తే ఇది 10 శాతం అధికం. ప్రయాణికుల వాహన విక్రయాలు ఎనిమిది శాతం వృద్ధితో 39,48,143 యూనిట్లకు చేరాయి. వాహనాల లభ్యత మెరుగవ్వడం, కొత్త మోడళ్ల విడుదల వంటి అంశాలు అందుకు దోహదం చేసినట్లు ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. త్రిచక్ర వాహన విక్రయాలు 49 శాతం పెరిగి 11,65,699 యూనిట్లకు చేరాయి. అందుబాటు ధరలో సీఎన్‌జీ వాహనాలు, విద్యుత్తు మోడళ్లు, నాణ్యమైన సర్వీసు వంటి అంశాలు ఈ విభాగంలో విక్రయాలకు ఊతమిచ్చినట్లు సింఘానియా పేర్కొన్నారు. మరోవైపు ట్రాక్టర్ల అమ్మకాలు వార్షిక ప్రాతిపదికన 8,29,639 యూనిట్ల నుంచి 9 శాతం పెరిగి 8,92,313 యూనిట్లకు చేరాయి. కొవిడ్ సంక్షోభం నుంచి గ్రామీణ మార్కెట్లు పుంజుకోవడం కలిసొచ్చిందని తెలిపారు. వాణిజ్య వాహన విక్రయాలు ఐదు శాతం వృద్ధితో 10,07,006 యూనిట్లకు చేరాయి.

### మార్చిలో ఇలా..

మార్చి నెలలో వాహన రిజిస్ట్రేషన్లు మూడు శాతం పెరిగి 21,27,177 యూనిట్లకు చేరాయి. ప్యాసెంజర్ వాహనాలు 6 శాతం పెరిగి 3,22,345 యూనిట్లు, ద్విచక్ర వాహనాలు 5 శాతం వృద్ధితో 15,29,875 యూనిట్లు, త్రిచక్ర వాహనాలు 17 శాతం వృద్ధితో 1,05,222 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. వాణిజ్య వాహన అమ్మకాలు మాత్రం ఆరు శాతం కుంగి 91,289 యూనిట్లకు పడిపోయాయి. ట్రాక్టర్ల అమ్మకాలు సైతం మూడు శాతం తగ్గి 78,446 యూనిట్లకు చేరాయి.

# అసమానతలు ఇంతలంతలు

**దిల్లీ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**



అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక ఫలాల్లో న్యాయమైన వాటా పొందినప్పుడే ఏ దేశమైనా నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. భారత్‌లో ఆర్థిక అసమానతలు పోనుపోను పెరిగిపోతున్నాయి. దీనివల్ల సామాన్యుల జీవితాలు మరింతగా కడగండ్ల పాలబడుతున్నాయి. పారిస్‌కు చెందిన ప్రపంచ అసమానతా గణక సంస్థ (వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్) వెలువరించిన ఇటీవలి నివేదిక ఆందోళనకరమైన వాస్తవాలను వెల్లడించింది. నలుగురు విఖ్యాత ఆర్థిక వేత్తలు కలిసి రూపొందించిన నివేదిక అది. దాని ప్రకారం, భారత్ ప్రపంచంలో తీవ్రమైన అసమానతలకు నెలవుగా మారింది. ఇండియా జనాభాలో అత్యున్నత అంచెలోని ఒక శాతం సంపన్నుల వద్ద 40శాతం జాతీయ సంపద, 22.6శాతం జాతీయాదాయం పోగుపడ్డాయి. స్వాతంత్ర్యానికి పూర్వం 1922లో దేశీయంగా అత్యున్నత అంచెలోని ఒకశాతం సంపన్నుల చేతిలో 13శాతం జాతీయాదాయం ఉండేది. 1951లో అది 11.5శాతానికి తగ్గింది. ఆర్థిక సంస్కరణలకు ముందు, 1980ల్లో ఆ వాటా ఆరు శాతానికి దిగివచ్చింది. 1951లో భారతీయ సమాజంలో అత్యున్నత శ్రేణిలోని 10శాతం- 36.7శాతం జాతీయాదాయాన్ని చేజిక్కించుకున్నారు. 2022కు వచ్చేసరికి అది ఎకాయెకి 57.7శాతానికి పెరిగింది. కింది అంచెల్లోని సగం జనాభా వద్ద 1951లో 20.6శాతం జాతీయాదాయం ఉండేది. 2022 నాటికి అది 15శాతానికి తగ్గిపోయింది. దేశ జనాభాలో 40శాతంగా ఉన్న మధ్యతరగతి వాటా 1951నాటి 42.8శాతం నుంచి 2022లో 27.3శాతానికి పడిపోయింది. అమెరికా, బ్రిటన్‌లోనూ లేనంత ఆదాయపరమైన అసమానతలు భారత్‌లో నెలకొన్నాయి.

### పేదరికం నిజంగానే తగ్గిందా?

బ్రిటిష్ వలస పాలనలోనూ లేనంతగా ఆర్థిక అసమానతలు నేడు భారత్‌లో రాజ్యమేలుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ముఖ్యంగా 2014-2023 మధ్య కాలంలో ఆర్థిక అసమానతలు పేట్రేగాయని, కేంద్రం విధానాలే దీనికి కారణమని ఆరోపిస్తున్నాయి. మరోవైపు 1991 ఆర్థిక సంస్కరణల వల్ల సంపన్నులకు మాత్రమే మేలు జరిగిందనే వాదన బలంగా వినిపిస్తోంది. 2022లో భారత్ ప్రపంచంలో అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించినా పేద, మధ్యతరగతికి ఎలాంటి లబ్ధి చేకూరలేదన్న విమర్శలు రేగుతున్నాయి. భారత్‌లో బహుముఖ పేదరికం తగ్గిపోయిందంటూ నీతి ఆయోగ్ ఇటీవల వెలువరించిన నివేదికపైనా సందేహాలు తలెత్తాయి. 2013-14లో దేశీయంగా 27.17 శాతం ప్రజలు బహుముఖ పేదరికాన్ని ఎదుర్కొన్నారు. 2022-23నాటికి వారు 11.28 శాతానికి తగ్గినట్లు నీతి ఆయోగ్ వెల్లడించింది. దేశంలో ఆకలి, పేదరికాలు నిజంగానే తగ్గాయని చెప్పలేమని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. వాస్తవానికి పేదరికం తగ్గితే ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

### విశ్వసనీయత ప్రశ్నార్థకం

భారత్‌లో నీతి ఆయోగ్‌తో పాటు వివిధ ప్రభుత్వ సంస్థలు ప్రచురించే ఆర్థిక సమాచార విశ్వసనీయత ప్రశ్నార్థకమవుతోంది. పేదరికం, నిరుద్యోగం, పోషకాహార లోపం గురించి నిజమైన సమాచారాన్ని ప్రభుత్వం అందించడం లేదన్న విమర్శలున్నాయి. వీటికి సంబంధించి అంతర్జాతీయ సంస్థలు వెలువరిస్తున్న సమాచారం సరైంది కాదంటూ ప్రభుత్వ వర్గాలు తోసిపుచ్చుతున్నాయి. అసలు భారతదేశ జీడీపీ వివరాలే అనుమానాస్పదమని మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ అంటున్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా జీడీపీ పెరగడం లేదని ఆయన విశ్లేషిస్తున్నారు. ద్రవ్యోల్బణం మూడు నుంచి అయిదు శాతం పెరిగినా ప్రభుత్వం మాత్రం ఒక శాతం నుంచి 1.5శాతమే పెరిగినట్లు వాదిస్తోందని సుబ్రమణియన్ పేర్కొన్నారు.

### పెరిగిన కోటీశ్వరులు

ప్రపంచవ్యాప్తంగా గడచిన పాతికేళ్లలో ఆశ్రిత పెట్టుబడిదారుల వద్ద పోగుపడిన సంపద 31,500 కోట్ల డాలర్ల నుంచి 2023లో మూడు లక్షల కోట్ల డాలర్లకు పెరిగిందని ఎకనామిస్ట్ పత్రిక అంచనా వేసింది. మరోవిధంగా చెప్పాలంటే- ప్రపంచ జీడీపీలో కుబేరుల వాటా 25 ఏళ్ల క్రితం ఒక శాతం ఉంటే, 2023లో అది మూడు శాతానికి పెరిగింది. ఈ పెరుగుదలలో 60శాతానికి పైగా అమెరికా, చైనా, రష్యా, భారతదేశాల్లోనే సంభవించింది. 43 దేశాల ఆశ్రిత పెట్టుబడిదారీ సూచీలో భారత్ పదో స్థానంలో నిలుస్తోంది. చైనా 21, అమెరికా 26 స్థానాల్లో ఉన్నాయి. జపాన్, జర్మనీలు 36, 37వ స్థానాల్లో నిలిచాయి. ప్రపంచంలో అత్యధిక పేదలకు నిలయమైన భారత్ కుబేరుల సంఖ్యలో మూడో స్థానం ఆక్రమిస్తోంది. ఇక్కడ 162 మంది శతకోటీశ్వరులున్నారని ఫోర్బ్స్ పత్రిక నిరుడు ప్రకటించింది. అమెరికాలో అత్యధికంగా 735 మంది, చైనాలో 562 మంది శతకోటీశ్వరులున్నారు. వాటి తరవాతి స్థానం ఇండియాదే. అంటే జర్మనీ, జపాన్, బ్రిటన్, స్విట్జర్లాండ్ వంటి సంపన్న దేశాలకన్నా భారత్‌లో ఎక్కువ మంది శతకోటీశ్వరులున్నారు.

# 'అమృత్ కలశ్' గడువు మరోసారి పెంపు

**దిల్లీ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**




ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన స్పెషల్ డిపాజిట్ స్కీమ్ 'అమృత్ కలశ్' పథకం గడువును మరోసారి పొడిగించింది. 400 రోజుల కాలవ్యవధితో వస్తున్న ఈ పథకం గడువు మార్చి 31తో ముగియగా.. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు పెంచింది. గతంలోనూ ఈ పథకం గడువును పలుమార్లు ఎస్‌బీఐ పొడిగించింది. ఈ స్కీమ్ కింద సీనియర్ సిటిజన్లకు 7.6 శాతం, మిగిలిన వారికి 7.1 శాతం వడ్డీరేటు లభిస్తుంది. ఆదాయ పన్ను చట్టం ప్రకారం వడ్డీపై మూలం వద్ద పన్ను కోత ఉంటుంది. ఎస్‌బీఐ శాఖలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఎస్‌బీఐ యోనో యాప్ ద్వారా ఈ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 కోట్లలోపు మొత్తాలకు ఈ స్కీమ్ వర్తిస్తుంది. స్వల్పకాలిక లక్ష్యంతో మదుపు చేసేవారికి అమృత్ కలశ్ పథకం ప్రయోజనకరం. పైగా డిపాజిట్‌ను ముందుగా ఉపసంహరించుకోవచ్చు. రుణ సదుపాయం కూడా ఉంది.

### ఎస్‌బీఐ లేటెస్ట్ వడ్డీ రేట్లు..

ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల వడ్డీ రేట్ల విషయానికొస్తే.. రూ.2 కోట్లలోపు డిపాజిట్లపై ఎస్‌బీఐ వడ్డీ రేట్లు 3.5 శాతం నుంచి ప్రారంభమవుతాయి. గరిష్ఠంగా 7 శాతం వడ్డీ (అమృత్ కలశ్ కాకుండా) లభిస్తుంది. సీనియర్ సిటిజన్లకైతే 7.5 శాతం వడ్డీ లభిస్తుంది.



# సస్పెండైనా మారని మాల్దీవుల నేత

**దిల్లీ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

భారత ప్రధాని నరేంద్రమోదీ లక్షద్వీప్‌లో పర్యటించిన దగ్గరి నుంచి మన దేశం-మాల్దీవుల మధ్య దౌత్యపరమైన ఉద్రికత్తలు నెలకొన్నాయి. సస్పెండైన జూనియర్ మంత్రి ఒకరు వీటికి ఆజ్యం పోసేలా తాజాగా చేసిన పోస్టుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. గతంలో మోదీ పర్యటనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో సస్పెండైన ముగ్గురు మంత్రుల్లో మరియం షియునా ఒకరు. తాజాగా ఆమె తన దేశంలోని విపక్ష మాల్దీవియన్ డెమొక్రాటిక్ పార్టీని విమర్శిస్తూ పోస్టు పెట్టారు. ఆ పార్టీ పోస్టర్‌లో మన జాతీయ జెండాలోని అశోక చక్రాన్ని ఉపయోగించడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దాంతో ఆమె ఎక్స్ వేదికగా క్షమాపణలు చెప్పారు. 'ఇటీవల నేను చేసిన పోస్టుపై వివరణ ఇవ్వాలనుకుంటున్నాను. దానివల్ల ఎదురైన గందరగోళానికి చింతిస్తున్నాను. అందుకు క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఎండీపీని ఉద్దేశించి పోస్టు చేసిన ఫొటో.. భారత జెండాలోని చిహ్నాన్ని పోలి ఉందని తెలిసింది. దీని వెనక ఎలాంటి దురుద్దేశం లేదు. భారత్‌తో సంబంధాలను మేము ఎంతగానో గౌరవిస్తాం. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా అప్రమత్తంగా ఉంటాను" అని వివరణ ఇచ్చుకున్నారు. మహ్మద్ ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి భారత్‌తో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల మాత్రం అందుకు భిన్నంగా స్పందించారు. భారత్ తమకు ఎప్పటికీ సన్నిహిత మిత్ర దేశంగా కొనసాగుతుందని అన్నారు. అంతేకాకుండా ఆ దేశం నుంచి రుణవిముక్తి కోరుకుంటున్నట్లు ఆయన చెప్పిన సంగతి తెలిసిందే.

# భయపెట్టిన బోయింగ్ విమానం




విమానం గాల్లోకి ఎగరగానే దాని ఇంజిన్ కవర్ ఊడిపోయి ఫ్లాప్స్‌పై చిక్కుకొన్న ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. ఈ సారి కూడా బోయింగ్ విమానానికే సమస్య ఎదురవడం గమనార్హం. ది సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 737-800 విమానం డెనివర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి హ్యూస్టన్‌కు బయల్దేరింది. 10,300 అడుగుల ఎత్తుకు చేరినప్పుడు ఒక్కసారిగా దీని ఇంజిన్ కవర్ ఊడిపోయి.. రెక్కలకు ఉన్న ఫ్లాప్స్‌కు చిక్కుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానంలో 135 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. తక్షణమే గుర్తించిన పైలట్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ప్రయాణికులను దింపేసి మరో విమానంలో హ్యూస్టన్‌కు పంపించారు. విమానం కవర్ ఊడి గాల్లో కొట్టుకొంటున్న వీడియోను ప్యాసింజర్లు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీనిలో పైలట్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్‌పై ప్రయాణికులకు వివరిస్తున్నట్లు తెలుస్తోంది. 'ఇంజిన్ కౌలింగ్ (ఇంజిన్ కవర్) వేలాడుతున్నట్లు ఉంది' అని ఒకరు చెబుతున్నారు.

### ఏమిటీ ఇంజిన్ కవర్..

సాధారణంగా వాణిజ్య విమానాల్లో ఇంజిన్లు కనిపించవు. దీనికి రక్షణగా లోహపు రేకువంటి కవర్‌ను ఉపయోగిస్తారు. ఇవి బయట నుంచి వచ్చే చెత్త, వస్తువులు ఇంజిన్లలోకి చేరకుండా కాపాడుతాయి. ఎందుకంటే ఇంజిన్లలో చిన్న వస్తువులు ఇరుక్కున్నా భారీ ప్రమాదాలకు కారణమవుతాయి. అంతేకాదు.. ఈ కవర్లు విమానం అధికంగా డ్రాగ్‌కు, ఓవర్ హీట్‌కు గురికాకుండా రక్షిస్తాయి.

### దర్యాప్తు చేపట్టిన ఎఫ్ఏఏ..

సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ ఘటనపై ఎఫ్ఏఏ(ఫెడరల్ ఏవియేషన్ అథారిటీ) స్పందించింది. ఆ విమానం సురక్షితంగా ఎయిర్‌పోర్టులో దిగిందని తెలిపింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపింది. బోయింగ్ 737-800 శ్రేణికి చెందిన విమానాల్లో సమస్యలు రావడం దాదాపు వారం వ్యవధిలో ఇది రెండో సారి. గత వారం కూడా టెక్సాస్ నుంచి బయల్దేరిన ఈ రకం విమానం ఇంజిన్‌లో మంటలు వ్యాపించాయి. చివరికి అది ల్యాండ్ అయ్యాక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనపై కూడా ఎఫ్ఏఏ దర్యాప్తు చేపట్టింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. మాయమైన పాత డేటా



**హైదరాబాద్ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. గత ప్రభుత్వంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి (ఎస్ఐబీ) డీఎస్పీగా ఉన్న ప్రణీత్ రావు చేసిన పనితో పోలీసు ఉన్నతాధికారులకు కొత్త సమస్యలు వచ్చి పడుతున్నాయి. గత కొన్నేళ్లుగా ఎస్ఐబీ ఎంతో శ్రమించి సేకరించిన పాత డేటా కూడా పోయినట్లు పోలీసులు తాజాగా గుర్తించారు. ఇందులో మావోయిస్టులకు సంబంధించిన వివరాలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితుడు ప్రణీత్‌రావు డిసెంబర్ 4న మొత్తం 17 కంప్యూటర్లకు చెందిన 42 హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేశాడు. వీటి నుంచి డేటాను తిరిగి పొందే అవకాశం కూడా లేదని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. మూసీలో కలిపిన హార్డ్ డిస్క్ శకలాల నుంచి కూడా వీటిని పొందే అవకాశం లేదని అధికారులు అంటున్నారు. మరోవైపు ట్యాపింగ్ కోసం కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సమకూర్చిన టూల్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ల్యాబ్ డైరెక్టర్లుగా పాల్ రవికుమార్, బూసి, శీవల్లి గోడి ఉన్నారు. వీరిద్దరు మరో 6 సంస్థలకూ సీఈవోలుగా ఉన్నట్లు గుర్తించారు. వీరిని కూడా విచారించే అవకాశం ఉంది. తొలుత ఎస్ఐబీలో ఆధారాల ధ్వంసం కేసులో అరెస్టయిన ప్రణీత్‌రావును విచారిస్తున్న క్రమంలో ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇదంతా అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే సాగినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు ప్రణీత్‌రావు వాంగ్మూలంలో వెల్లడించాడు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు, ఉపఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీల ముఖ్యనేతలను లక్ష్యంగా చేసుకొని ట్యాపింగ్‌లకు పాల్పడినట్లు గుర్తించారు.

# షార్జాలో అగ్ని ప్రమాదం

## ఇద్దరు భారతీయుల మృతి

**షార్జా ఏప్రిల్ 08 (జనం సాక్షి):**

షార్జాలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన ఐదుగురిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్లు గుర్తించారు. ఈవిషయాన్ని స్థానిక పత్రిక ఖలీజ్‌టైమ్స్ పేర్కొంది. ఇక్కడ దాదాపు 750 అపార్ట్‌మెంట్లు ఉన్న ఏడు అంతస్తుల భవనం 'అల్ నహద' గురువారం అగ్నిప్రమాదానికి గురైంది. దీనిలో ఐదుగురు చనిపోగా.. 44 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో మైఖెల్ సత్యదాస్ అనే సౌండ్ ఇంజినీర్ ఉన్నారు. దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని డీబీఎక్స్‌లో అతడు పని చేస్తున్నారు. అతడు ఏఆర్ రెహ్మాన్, బ్రోనోమార్స్ కాన్సర్టుల్లో చాలా కీలకమైన వ్యక్తి. సత్యదాస్ మృతిని డీబీఎస్ సంస్థ కూడా ధ్రువీకరించింది. ఎంతో నమ్మకమైన ఉద్యోగిని కోల్పోయామని.. అతడి కుటుంబానికి అవసరమైన సాయం చేస్తామని ప్రకటించింది. ఈ ప్రమాదంలో 29 ఏళ్ల భారతీయ మహిళ కూడా చనిపోయింది. ఆమె ఫిబ్రవరిలోనే మదీనాలో వివాహం చేసుకొని భర్తతో అల్ నహదాలో ఉంటోంది. తాజా ప్రమాదంలో ఆమె మరణించగా.. భర్త తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. సదరు మహిళ అంత్యక్రియలు యూఏఈలోనే జరగవచ్చని తెలుస్తోంది. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు సాయం చేసేందుకు భారత దౌత్యకార్యాలయం ఏర్పాట్లు చేసింది. బాధితుల బంధువులు చాలావరకు అక్కడికి వెళ్లారు. ఇక ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

జాతీయం అంతర్జాతీయం



# కక్ష్యలోకి దక్షిణ కొరియా రెండో నిఘా ఉపగ్రహం

**సియోల్ ఏప్రిల్ 08 (జనం సాక్షి):**

దేశీయంగా తయారు చేసిన రెండో నిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు దక్షిణ కొరియా ప్రకటించింది. అమెరికాలోని వాండెన్‌బర్గ్ అంతరిక్ష స్థావరం నుంచి స్పేస్ ఎక్స్ కంపెనీకి చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా సోమవారం ఈ ప్రయోగం జరిగినట్లు వెల్లడించింది. విజయవంతంగా కక్ష్యలోకి చేరిన ఈ ఉపగ్రహం పనితీరు ఎలా ఉందో అక్కడి నుంచి వస్తున్న సంకేతాల ద్వారా ధ్రువీకరించుకుంటున్నట్లు తెలిపింది. సైనిక నిఘా ఉపగ్రహాన్ని ప్రయోగించినట్లు ఉత్తర కొరియా గత నవంబరులో ప్రకటించింది. ఆ తర్వాత వారం రోజులకే దక్షిణ కొరియా తన ప్రప్రథమ సైనిక గూఢచార ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. 2025 వరకు మొత్తం అయిదు ఉపగ్రహాలను పంపాలన్నది ఆ దేశ లక్ష్యం. దీంతో ఇరు దేశాల మధ్య వైరం అంతరిక్షంలోకీ చేరినట్లయింది. సియోల్ ప్రయోగించిన తొలి ఉపగ్రహం సెంట్రల్ ప్యాంగ్యాంగ్‌కు సంబంధించిన స్పష్టమైన చిత్రాలను పంపింది. జూన్ నుంచి అది పూర్తిస్థాయి కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఐదు ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరితే ఉత్తర కొరియాలోని ప్రధాన స్థావరాలన్నింటిపై నిఘా వేసే అవకాశం లభిస్తుంది. ప్రతి రెండు గంటలకు ఒకసారి ఆయా ప్రదేశాలకు సంబంధించిన చిత్రాలు అందుతాయని సియోల్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. మరోవైపు తమ నిఘా ఉపగ్రహం అమెరికాలోని కీలక నావికాస్థావరాల చిత్రాలను పంపినట్లు ఉత్తర కొరియా గతంలో తెలిపింది. అలాగే దక్షిణ కొరియాలోని ప్రముఖ ప్రదేశాల ఫొటోలు సైతం తమకు అందినట్లు పేర్కొంది. ఉత్తర కొరియాకు రష్యా నుంచి మద్దతు లభించినట్లు సియోల్ ఆరోపిస్తోంది. దక్షిణ కొరియా తమ ప్రధాన శత్రువని ప్యాంగ్యాంగ్ వర్గాలు ఈ ఏడాది ప్రకటించిన విషయం తెలిసిందే.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
09 ఏప్రిల్ 2024
తెలంగాణ



ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబును కలిసిన తుంగపిండి ఆనంద్ సీనియర్ జర్నలిస్ట్.. (గోదావరిఖని-జనంసాక్షి)

# జనక్‌ప్రసాద్ కార్మిక లోకానికి ఎనలేని సేవ చేశాడు

## ఐటి మంత్రి శ్రీధర్‌బాబు..



**గోదావరిఖని, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఉన్న అన్ని రంగాల కార్మికులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే కార్మిక రంగంలో అపార అనుభం కలిగిన జనక్‌ప్రసాద్‌ను తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ నియమించారు. గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో మంత్రివర్యులు శ్రీధర్‌బాబు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ముఖ్యకార్యకర్తల సమావేశంలో హాజరై ప్రసంగించారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగిస్తూ కార్మిక లోకానికి ఎనలేని సేవ చేసిందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారికి ఈ పదవి ఇచ్చిందని దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న అన్ని పరిశ్రమల సంఘటిత ఆసంఘటిత కార్మిక లోకానికి మేలు జరిగేలా జనక్‌ప్రసాద్ కృషి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డాక్టర్ జి.సంజీవరెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బాగా ఆలోచన చేసి జనక్ ప్రసాద్‌కు తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వటం జరిగిందని, త్వరలో కార్మికులందికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

# తాగునీటి సమస్యను అధిగమించేందుకు చర్యలు

## - రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, రాష్ట్రంలో తాగునీటి సమస్యలను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపడుతున్నదని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రానున్న కాలంలో ఎండ తీవ్రత మరింత పెరగనున్న నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను వృధా కాకుండా వాడుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయినప్పటికీ త్రాగునీటికి, వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులను పరిష్కరించడానికి ఇరిగేషన్ అధికారులతో తమ మంత్రులు, అధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారని పూర్తిస్థాయిలో వేసవిలో ఏర్పడే సమస్యలను అధిగమించడానికి అన్ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఆయన వెంట మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, శశిభూషణ్ కాచే, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య తదితరులు పాల్గొన్నారు.

# బచపన్ పాఠశాలలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** పట్టణములోని బచపన్ కిడ్స్ పాఠశాలలో క్రోధి నామ సంవత్సర ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ వేడుకలలో ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం సుధారాణి ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలే జీవితంలో కూడా ఎదురయ్యే వివిధ సంఘటనలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని చక్కగా వివరించారు. విద్యార్థులు షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తయారు చేశారు. చేదు, పులుపు, తీపి, ఒగరు తదితర రుచులతో కూడిన ఉగాది పచ్చడి ఈ సందర్భంగా విద్యారులందరికి పంపిణీ చేశారు. వేడుకల్లో భాగంగా రంజాన్ పవిత్ర మాసంలో నెలరోజుల పాటు ముస్లీంలు ఉపవాసం ఉంటారని దాని ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఆనంతరం విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, పాటలతో అలరించారు. ఆనంతరం ఉగాది పచ్చడిని విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లావణ్య శ్రీధర్ ఉగాధి, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నసీమాబేగం, కావ్య, స్రవంతి, మమత, భాగ్యలక్ష్మీ, వాసీమా, శృతి, కౌసర్‌భాను, శివానీ, శైలజ, రజిత, హారిక, సుప్రజ, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జనగామ..లక్ష్మీనగర్ అధ్యక్షులుగా.. భూమయ్యయాదవ్.. రమేశ్..



**గోదావరిఖని, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :** రామగుండం నియోజకవర్గానికి భారతీయ జనతా పార్టీ ఏడుగురిని మండల అధ్యక్షులుగా నియమించింది. జిల్లా అధ్యక్షులు సునీల్‌రెడ్డి నియమించడం జరిగినది.ఇందులో భారతీయ జనతా పార్టీ జనగామ మండలం అధ్యక్షులుగా నియమితులైన గుండ ~బోయిన భూమయ్యయాదవ్, అదేవిధంగా లక్ష్మీనగర్ మండల అధ్యక్షులుగా కోడూరు రమేష్‌ను నియమించిన జిల్లా అధ్యక్షులు సునీల్‌రెడ్డి,ఈ సందర్భంగా వారు పార్టీ అధిష్టానానికి, జిల్లా అధ్యక్షులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దపెల్లి ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీదే..

## బలపరిచాడంటే గడ్డం వంశీకృష్ణ పెద్దపెల్లి ఎంపీగా గెలుపొందినట్లే..

● పట్టువదలని విక్రమార్కుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్.. ● ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు..



**గోదావరిఖని, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :** పెద్దపెల్లి ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీదే..అయితే పారిశ్రామిక ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయొచ్చని ఐటీ మినిస్టర్ శ్రీధర్‌బాబు అన్నారు.ఆదివారం ఆర్‌కె గార్డెన్‌లో జరిగిన సదస్సుకు మంత్రి శ్రీధర్‌బాబు హాజరయ్యారు.పెద్దపెల్లి గడ్డ, గడ్డం వారి అడ్డ వంశీకృష్ణను పెద్దపెల్లి ఎంపీగా రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించబోతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ అన్నారు.పెద్దపెల్లి పార్లమెంటు అభ్యర్థి సన్నాహక సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు స్థానం అంటే గడ్డం వారి అడ్డ అని దివంగత నాయకులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి రాజకీయ వారసులు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణను ఏ విధంగానైతే మీ కుటుంబ సభ్యులుగా భావించి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారో..అదే విధంగా పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ బలపరిచిన పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను దేశంలోనే రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించాలని సూచించారు.మంత్రివర్యులు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించే వ్యక్తి మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాకూర్, ఆయన గెలుపొందింది మొదలు అటు అసెంబ్లీలోనే కాకుండా మంత్రివర్గ సభ్యులని, మంత్రి లను, ముఖ్యమంత్రిని, తదితర సంబంధిత అధికారులను రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం పలుమార్లు పవర్‌ప్లాంట్ గురించి అడిగిందే అడిగి మమ్మల్ని పట్టువదలని విక్రమార్కుడి లాగా,నిరంతరం కార్యసాధన కోసమే కృషి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాకూర్ అని అన్నారు.అలాంటి నాయకుడు ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను బలపరిచాడంటే ఆయన విజయం దాదాపు ఖరారు అయినట్లే..రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లలో గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని, అలాగే పెద్దపెల్లి ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీదే అయితే రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మరింతగా ఉపయోగపడనున్నది, అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతాన్ని టీ హబ్‌గా, అలాగే మక్కాన్సింగ్ రాజ్‌ఠాగూర్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.ప్రభుత్వ ప్రధాన సలహాదారు హర్కర వేణుగోపాలరావు, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్, వివేక్, వినోద్, విజయరామణరావు మాట్లాడుతూ 'కాక' వారసులు గడ్డం వంశీకృష్ణను భారీ స్థాయి మెజారిటీతో గెలిపించుకోవాలని ఈ సందర్భంగా వారి విజయం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడు లాగా పని చేయాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులతో పాటు కార్పొరేటర్లు, సర్పంచులు, మండల అధ్యక్షులు, ఆయా విభాగాల అధ్యక్షులు, మహిళా సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్ పర్సన్‌ను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని మార్కెట్ ఏరియాలో మున్సిపల్ చైర్మన్ పెండ్లి రమ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి మంథని మార్కెట్ కు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఒక మంచి ఉద్దేశంతో మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. మంథని లో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే మున్సిపల్ చైర్మెన్ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాలి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ప్రభుత్వం క్రైస్తవుల కోసం ఇచ్చిన సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు సోమవారం మంథని పట్టణంలోని మంత్రి నివాసంలో క్రైస్తవ సమాధుల స్థలం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. క్రైస్తవ సమాధుల స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.25 లక్షల నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయనను కోరారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఎవరు ఆక్రమించుకోకుండా రెవిన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు చూడాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సమాధుల స్థలం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఐతు ఎలిషా ప్రధాన కార్యదర్శి వల్లూరి ప్రభాకర్,కోశాధికారి నతానియల్, ఉపాధ్యక్షులు తామస్, సహయ కార్యదర్శి అజ్మీర దయా రాజు తో పాటు పాస్టర్లు శ్రీనివాస్, కృపాకర్, డేవిడ్, నవీన్, రాజేష్, జోసఫ్, సంఘ పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, అందే రమేశ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

**రామగుండం, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :** రామగుండం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అసిఫ్‌పాషా ఆధ్వర్యంలో మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నిత్యం ఆ అల్లాహ్ స్మరణతో రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉంటున్న ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ హయంలోని ముస్లింలకు ఆరు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. నిరుపేద ముస్లింల కుటుంబంలో వెలుగులు నింపామని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేస్తామని, అదేవిధంగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో పాటు మసీదు కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు ఉన్నారు.



# 'తబితా' అశ్రమంలో ఇఫ్తార్ విందు వేడుక..



**రామగుండం, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :** రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆదివారం రామగుండం తబితా ఆశ్రమంలో ఉన్న నిస్సహాయు పిల్లలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు నాయకులు , ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎం.డి.అన్వర్,అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ హాజరై మాట్లాడుతూ వారికి ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశం ప్రజాస్వామ్యదేశమని ఇక్కడ అన్నిమతాల వారు జీవిస్తారని పేర్కొన్నారు.ముస్లింలకు దేశంలో ప్రత్యేక ఆదరణ ఉంది అని తెలిపారు, హిందువుల పండగలకు ముస్లింలు, ముస్లింల పండగకు హిందువులు,1 ఇతర మతాలవారు హాజరై కలిసుంటారనీ అన్నారు.నిస్సహాయక పిల్లలమద్య ఇఫ్తార్ విందు ఏర్పుటు చేయడం చాల గొప్ప విషయమని నిర్వాహకులను పలువురు అభినందించారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లడుతూ మొదటి నుండి అన్ని పండగలు తబితా ఆశ్రమంలోని పిల్లల మద్యలో జరుపుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలందరికీ అండగా నిలవాలను, పిల్లలకు ఇఫ్తార్ విందు ఎర్పాటు చెయడం చాల సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కొమ్మ చందుయాదవ్, దసారపు రాజేంద్రప్రసాద్, టి.రమేష్‌కుమార్, నరేంద్ర, ముజహిధ్, అజ్మల, హైదర్, తాజ్, వాసింతో పాటు ఆశ్రమ నిర్వహకులు వీరేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే సంజయ్ కి రైతుల గురించి మాట్లాడే అర్హతనే లేదు

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్ ఏప్రిల్08 (జనంసాక్షి ):** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి రైతుల గురించి మాట్లాడే అర్హతనే లేదని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుజువ్వాడి కృష్ణారావు అన్నారు సోమవారం కోరుట్ల నియోజకవర్గం మ ల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని తెరిపించకపోతే తాను షుగర్ ఫ్యాక్టరీ గేటు వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి మీ తండ్రి ఎమ్మెల్యేగా గెలిచాడని కానీ నేటి వరకు ఆయన పదవీకాలం పూర్తయినంతవరకు ఫ్యాక్టరీ తెరిపించలేదని దీనికి ఏం సమాధానం చెబుతారు మీ తండ్రి కొడుకులు అని కృష్ణ రావు నిలదీశాడు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ బిజెపిలు కలిసి మూసివేసిన చక్కెర కర్మాగారాలను తిరిగి తెరిపిస్తామని పేర్కొన్నామని ఇచ్చిన మాటకు కట్టుబడి త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీ ఖచ్చితంగా తెరిపిస్తామని అన్నారు గత సంవత్సరం అక్టోబర్ నవంబర్ నెలలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి పది టి ఎం సి ల నీటిని దొంగ చాటుగా సిద్దిపేట ప్రాంతానికి తరలించకపోయారనిఆ నీటిని ఫామ్ హౌస్ కు ఉపయోగించుకున్నారని వివరించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండగా కోరుట్ల నియోజకవర్గం లో ఉన్నటువంటి ముత్యంపేట చక్కెర కార్మాగారని ఎందుకు తెరిపించలేదు ప్రజలకు జవాబు చెప్పాలని కృష్ణారావు అన్నారు 2018 లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోని రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని టిఆర్ఎస్ పార్టీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కానీ తెలంగాణ రాష్ట్రంలోని 85% మంది రైతులను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని కేవలం 15 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని ఇంత మోసం గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేదని దుయ్యబట్టారుకాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా రైతులకు రుణమాఫీ చేసి తీరుతుందని ఈ మేరకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ తో చర్చలు జరుగుతున్నాయని అన్నారు చర్చలు ముగిసిన అనంతరం రైతు రుణమాఫీ కచ్చితంగా ఉంటుందని నూటికి నూరు శాతం రైతులందరికీ రుణమాఫీ చేస్తామనికృష్ణారావు పేర్కొన్నారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షునిగా మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎలా జలపతి రెడ్డిని నియమించిన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు అభినందించారు అంతకుముందు మాట్లాడిన జలపతి రెడ్డి తన నియామకానికి సహకరించిన జగిత్యాల జిల్లాలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిఎమ్మెల్యే లు లక్ష్మణ్ కుమార్ ఆది శ్రీనివాస్ మేడిపల్లి సత్యం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు లకు కృతజ్ఞతలు తెలిపారు అందరి సహకారంతో పార్టీని మరింత ముందుకు తీసుకుపోదామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుంద్ర శ్రీనివాసరెడ్డి , కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అబ్బారి నాగరాజు బండారి రమేష్ , నూతిపెల్లి రాజం , ఎర్ర భూమయ్య, కోటగిరి ఆనంద్,మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జట్టిలింగం యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, శేఖర్ చిప్ప లక్ష్మీం, మరిపెల్లి మల్లయ్య, మైపాల్ జమాల్,ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్‌కు అభ్యర్థి కరువు




- పార్టీపై నమ్మకం లేకపోవడమే కారణమా?
- ఇప్పటివరకు అభ్యర్థిని ఖరారు చేయని పరిస్థితి
- ఆసక్తిని రేకెత్తిస్తున్న వరంగల్ పార్లమెంట్ ఎన్నిక

*ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ద ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ తరపున వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి అభ్యర్థులు పోటీ చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడం ఒక ఆశ్చర్యకరమైన పోటీ తత్వాన్ని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.*

**- వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

డాక్టర్ కడియం కావ్య పోటీకి బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి అంతగా ప్రజాదరణ లేదు. తాను బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే విజయం దక్కదనుకున్న కడియం కావ్య కాంగ్రెస్‌లో చేరారు. ఆ పార్టీ నుండి టికెట్ సాధించడానికి ముందే హైకమాండ్ ఒప్పందం చేసుకొని భారత రాష్ట్ర సమితికి కడియం కావ్య తమ రాజీనామా లేఖను పంపించారు. తాను బీఆర్ఎస్ నుండి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసే ఆలోచన లేదని ఆ పార్టీకి పూర్తిగా రాజీనామా చేసి బయటికి వెళ్లిపోనున్నట్లు బిఆర్ఎస్ అధ్యక్షునికి లేక పంపిన విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఇక్కడ కడియం కావ్య వెళ్లిపోవడంతో ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పోటీ చేయడానికి సుముఖత చూపటం లేదు. నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య స్వప్నకు వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం అభ్యర్థిగా ప్రకటిస్తారని చర్చ నడుస్తున్నా ప్రకటన మాత్రం రావడం లేదు. స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తిరిగి పార్టీ ఆహ్వానిస్తే మళ్లీ పార్టీలో చేరుతానని వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తానని స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదంతా చూస్తే బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయడానికి ఎవరు ముందుకు రావడానికి జంకుతున్నట్లు వరంగల్ రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది.

ఒకప్పుడు ఎవరికి వారు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించగానే అది నాయకత్వానికి లోబడి ఉండేది. నేడు రాజకీయ వ్యవస్థలో వచ్చిన మార్పులు పోటీలో నిలబడి ఏడు నియోజకవర్గాలను కవర్ చేయడం ముఖ్యంగా ఆర్థిక భారాన్ని భరించే శక్తి ఉన్న వ్యక్తులు పోటీలో నిలబడడానికి ముందుకు రాకపోవడం వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం తరఫున బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎవరు అన్న ప్రశ్న తలెత్తుతున్నది. డాక్టర్ రాజయ్య, లేదా పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య స్వప్న రంగంలో దించాలన్న ఆలోచన అధినాయకత్వానికి ఉన్నట్లు ప్రజలు, రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం ఇప్పటివరకు కేవలం కాంగ్రెస్ పార్టీ తరఫున కడియం కావ్య, బిజెపి తరఫున ఆరూరి రమేష్ పోటీలో నిలుస్తున్నారు. బీఆర్ఎస్ మాత్రం అభ్యర్థిని ఖరారు చేయలేదు. లిక్కర్ స్కాం, తర్వాత ఫోన్ టాపింగ్, కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాయ బుష్టత బయటపడింది, అంతేకాకుండా కరెంటు, పౌరసరఫరాల సంస్థలలో కోట్లాది రూపాయలు అక్రమాలు జరిగినట్లు ప్రస్తుత ప్రభుత్వం వైట్ పేపర్ ప్రకటించిన విషయాన్ని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. దీన్ని బట్టి చూస్తే బి ఆర్ ఎస్ తరఫున పోటీ చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదు. ఒకప్పుడు టికెట్ల కోసం లైన్లు కట్టిన పార్టీకి నేడు ఆ పార్టీ వైపు కూడా కన్నెత్తి చూడకుండా పక్కకు తిప్పుకొని పోతున్న జనాన్ని చూస్తే ఇంత దారుణమైన పరిస్థితులలో ఆ పార్టీ పరిస్థితి ఉందా అన్న విషయం స్పష్టంగా తెలిసిపోతున్నది. ఏది ఏమైనా ఎన్నికలు ప్రజల చేతిలోని ఓటు అభ్యర్థిని నిర్ధారిస్తాయి. అంతవరకు వేచి చూడాలి.

# కొండాను ఎందుకు గెలిపించాలి సంగీతమ్మా?

**అపోలో ఆడబిడ్డ సంగీతారెడ్డిని ప్రశ్నిస్తున్న చేవెళ్ల ఓటర్లు**



**రంగారెడ్డి, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** కొందరి మాటలు వింటుంటే ఒక్కోసారి నవ్వాలో, ఏడవాలో తెలియదు. ఇంకొందరి మాటలు చూస్తుంటే అసలు వాళ్లకి క్షేత్రస్థాయితో సంబంధముందా..? భౌతిక పరిస్థితులతో సంబంధం లేకుండా ఎలా మాట్లాడతారనే మీమాంస కలుగుతుంది. ఇప్పుడు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి గురించి కొండా సంగీతారెడ్డి గారి చెప్పిన మాటలు ఇవే కోవలోకి వస్తాయి. తాజాగా శేరిలింగంపల్లిలో నిర్వహించిన ఎన్నికల సభలో ఆమె మాట్లాడుతూ తన భర్త కొండా విశ్వేశ్వరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ విజ్ఞప్తి చేశారు. భర్త తరపున ఆమె ప్రచారం చేయటాన్ని మనం సమర్థిం చాల్సిందే. గెలిపించాలంటూ ఓటర్లకు చేసిన విజ్ఞప్తినీ కాదనలేం. గత ఐదేండ్ల కాలంలో విశ్వేశ్వరరెడ్డిగారు జనానికి అందుబాటులో ఉన్నారా..? లేదా...? ఉంటే ఆయన ఈ కాలంలో ప్రజలకు చేసిన మంచేంటి...? అనేది మనం పరిశీలించుకోవాలి. ఐదేండ్ల కాలంలో జనాన్ని అత్యంత ఇబ్బంది పెట్టిన సమయం కరోనా కాలం. 2019 చివర్లో మొదలైన ఈ మహమ్మారి 2020 వరకూ తన ప్రతాపాన్ని చూపింది. రాష్ట్రంలో ఎంతోమంది ఈ మహమ్మారికి బలయ్యారు. మరికొంత మంది తీవ్ర అనారోగ్యం పాలై ఆస్తులనమ్ముకున్నారు. 2021లో వచ్చిన రెండో వేవ్ సైతం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయి రోడ్డు మీద పడ్డ ఎన్ని కుటుంబాలను ఆయన ఆదుకున్నారో వివరించాలి. నిజమైన ప్రజా నాయకుడంటే కేవలం ఓట్ల సమయంలో ఇప్పుడు అందరి దగ్గరి వచ్చి ఓట్లను అడగటం కాదు కదా..? జనానికి అవసరమైనప్పుడు వారిని ఆదరించాల్సిన బాధ్యత లీడర్‌పై ఉంటుంది. కొండా చేవెళ్ల ప్రాంతంలో ఆ పని చేయలేదని నిర్భయంగా చెప్పొచ్చు.

మరోవైపు చేవెళ్ల ప్రాంతంలో అనేక వెనుకబడిన మండలాలు, గ్రామాలూ ఉన్నాయి. ఈ ఐదేండ్ల కాలంలో బీజేపీలో ఉన్న ఆయన ఈ ప్రాంతానికి కేంద్రంతో చెప్పి, ఒప్పించి, తెచ్చిన నిధులు గుండుసున్నా. రాష్ట్రంలో కిషన్ రెడ్డి రూపంలో మనకు ఒక కేంద్ర మంత్రి ఉన్నారు. బీజేపీకి ఇక్కడి నుంచి నలుగురు ఎంపీలున్నారు. వారందరితో కేంద్రంపై ఒత్తిడి చేయించటం ద్వారా కావాల్సినన్ని నిధులను తెప్పించుకునే వెసులుబాటు కొండా గారికి ఉంది. కానీ ఆయన ఆ పని చేయకపోవటం విస్మయకర అంశం. ఇది చేసుంటే ఆయన్ను నిజంగా జన నాయకుడు అని అనుకోవచ్చు. ఓట్లేయాలని ఆయన అడగటంలోనూ అర్థముంటుంది. కానీ ఆ పని చేయని కొండాకు ఇప్పుడు నిజంగా ఓట్లేయాలా..? చేవెళ్ల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# చేవెళ్ల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని కోరుకుంటున్నట్లు కాసాని తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకో వాలని సూచించారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్రం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# మేడిగడ్డ కుంగుబాటు ప్రభుత్వ తప్పిదమే..

- లక్ష కోట్ల ప్రజాధనం నీళ్ల పాలు
- కుంగుబాటుపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి..
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య..
- మేడిగడ్డ బ్యారేజ్ ని సందర్శించిన సిపిఎం బృందం..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** లక్ష కోట్లతో నిర్మాణం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయ లాంటి మేడిగడ్డ బ్యారేజీ గత ప్రభుత్వ తప్పిదం వల్లనే ప్రాజెక్టు కుంగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ని సోమవారం సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ లతో కూడిన పార్టీ రాష్ట్ర బృందం మేడిగడ్డను సందర్శించింది. మేడిగడ్డ బ్యారేజ్ కి ఉదయం 11 గంటలకు చేరుకొని బ్యారేజీలో కుంగిన 19, 20, 21 పిల్లర్లను పరిశీలించారు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంగిపోవడం అంటే, లక్ష కోట్ల ప్రజాధనం నీళ్లపాలు చేసినట్లేనని మండిపడ్డారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కలల ప్రాజెక్టు అని గొప్పలు చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టు ఇంత తక్కువ కాలంలోనే కుంగిపోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైన్ లోపమా, నిర్మాణ లోపమా నిపుణుల కమిటీ తేల్చాలని అన్నారు. మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యులైన ఎల్ ఎన్ టి సంస్థ లేదా గత ప్రభుత్వం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అన్నారు. గత ప్రభుత్వాల బాధ్యత రహితం వల్లనే ఈ సంఘటన చోటు చేసుకుందని, ప్రజల డబ్బు కాబట్టి ఇంత పెద్ద ప్రాజెక్టు కట్టే ముందు అఖిలపక్షం, నిపుణులతో కమిటీ వేసి నిర్మాణం చేపట్టవలసి ఉండేదని, కానీ కేసిఆర్ చరిత్ర సృష్టించడం కోసం చేసిన తప్పిదం వల్ల ప్రజాధనం వృధా అయిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం బాధ్యతయుతంగా వ్యవహరించాలని బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం రాష్ట్రంలో నీటి కరువు మొదలవుతుందని వెంటనే రైతులను తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సాగు నీటి ప్రాజెక్ట్ లోనే అత్యధిక ఖర్చు చేసిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని, మేడిగడ్డ కుంగిపోవడం పై న్యాయ విచారణ చేసి బాధితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టును కొనసా గించాలా లేదా తర్వాత ఆలోచించండి కానీ, ప్రస్తుతం రైతులతో రాజకీయాలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ చర్యలు మరమ్మత్తులు చేపట్టి రైతులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీపీఎం పార్టీ పట్టణ అధ్యక్షులు వెలిశెట్టి రాజయ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం చిన్న రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, ఆకుదారి రమేష్, ఆత్కూరి శ్రీధర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ ఉగాది శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ ను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రికొండా సురేఖ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది ఆగమనంతో కాలం శిశిర రుతువును వీడి, వసంత రుతువులోకి ప్రవేశించినట్లుగానే, తెలంగాణ రాష్ట్రం నియంతృత్వ పాలన నుంచి సంక్షేమ పాలనలోకి అడుగిడిందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి అడుగు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేస్తూ, సంక్షేమరాజ్యాన్ని స్థాపించే దిశగా సాగుతుందని అన్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ ప్రజలంతా ఉగాది పండుగకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సకల సంపదలతో వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ

- కాంగ్రెస్ ఆహ్వానంతోనే పార్టీలో చేరాలి
- మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొర్రూరు టౌన్, ఏప్రిల్ 8(జనం సాక్షి) :** బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ అని, పార్టీ నేతల పై వచ్చిన అవినీతి ఆరోపణలు ఆ పార్టీ పతనానికి కారణమవుతున్నాయని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కడియం శ్రీహరి పాల్గొని ప్రసంగించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి లతో కలిసి కడియం శ్రీహరి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించాడని తెలిపారు. కాంగ్రెస్ పెద్దల ఆహ్వానం మేరకే తాను, తన కుమార్తె కడియం కావ్య పార్టీలో చేరామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం అన్ని ప్రాంతాల్లో కొనసాగిందని, తనపై ఎలాంటి ఆరోపణలు లేకపోవడం వల్లనే ఆ కొద్దిపాటి మెజారిటీ తోనైనా గెలవగలిగానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి అనేకమంది నాయకులు పార్టీని వీడినా రాని విమర్శలు తనపై వచ్చాయన్నారు. నిన్నటి వరకు తనతో ఉన్నవారే పార్టీ వీడగానే బురద చల్లుతున్నారని తెలిపారు. ఝాన్సి రెడ్డి కుటుంబంతో 15 సంవత్సరాల అనుబంధం ఉందని, ఒక్కసారిగా పాలకుర్తిలో ప్రభంజనం సృష్టించారన్నారు. అందరి చూపు పాలకుర్తి నియోజకవర్గం పై తిప్పుకున్నారన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ డోర్ తెరవక ముందే పాలకుర్తి లో బిఆర్ఎస్ ను ఖాళీ అవుతుందన్నారు. ఈ సమావేశంలో మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, ముత్తినేని సోమేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో మతోన్మాద బిజెపిని ఓడిద్దాం

**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీసీ భవన్లో కేవీపీఎస్. టీఏజీఎస్. వృత్తిదారుల సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, మనువాదాన్ని మట్టు బెడదాం, అనే అంశంపై సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం కెవి పిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి నేటి వరకు దళితుల మీద మహిళల మీద రోజు రోజుకు దాడులు హత్యలు, అత్యాచారాలు పెరిగాయి అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రం అయినటువంటి గుజరాత్ రాష్ట్రంలో ప్రదీప్ రాథోడ్ అనే యువకుడు గుర్రం ఎక్కడని కిందపడేసి కొట్టి చంపారు. మణిపూర్ లో ఇద్దరు ఆదివాసి గిరిజన మహిళలను బట్టలూడదీసి నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారన్నారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నాలలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తుంది. 3000 కిందటి మనస్మృతిని ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్ట చూస్తుంది. బిజెపి అగ్ర నాయకులు మాట్లాడుతూ 400 సీట్లు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బహిరంగంగా చెప్పడం అంటే పూర్తిగా రాజ్యాంగాన్ని రద్దు చేయడానికే పెద్ద ఎత్తునకుట్ర పన్నుతున్నారు. రాబోయే లోక్సభ ఎన్నికలలో మతోన్మాద పార్టీ బిజెపిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక కన్వీనర్ ఆర్ రాజేశం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్, మల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సుధీర్ , రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సంకే రవి, దళిత ఉద్యమ నాయకులు దేవి పోచం , కనకరాజు సమతా సైనిక రాష్ట్ర నాయకులు దుర్గం సిద్దార్థ రామ్మూర్తి, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్. బహుజన నాయకులు దుర్గం స్వామి. వృత్తిదారుల సమన్వయ కమిటీ నాయకులు బొడెంకి చందు, రాములు. కెవిపిఎస్ జిల్లా నాయకులు మంజూరు గోపి. మాల మహానాడు రాష్ట్ర నాయకులు పుట్ట మధుకర్ దేవనపల్లి మధుకర్ కారం కిష్టం రాజు. తదితరులు పాల్గొన్నారు.

# నామ ప్రచారానికి అనూహ్య స్పందన



**ఖమ్మం, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సోమవారం రాత్రి ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముస్లిం సోదరులు నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. మసీదులో ప్రార్థనలు కోసం వచ్చిన ముస్లిం సోదరులు ఆప్యాయంగా నామని ఆలింగనం చేసుకొని పలకరించారు. ఈ ఎన్నికల్లో మీకే పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెప్పారు. పార్లమెంట్లో నామ ప్రజా సమస్యలపై మాట్లాడుతుండగా తామందరం ఇక్కడ చూసి ఎంతో సంతోషించామని, మళ్లీ నామనే ఎంపీగా గెలవాలని ముస్లిం సోదరులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నామ అక్కడే జరుగుతున్న ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రతి ఒక్క ముస్లిం సోదరుడికి స్వయంగా భోజనం వడ్డించారు.

# కాసుల రమణపై విచారణ

- వివరాలు సేకరిస్తున్న డీపిఓ కార్యాలయ అధికార వర్గాలు



**రఘునాథపాలెం, ఏప్రిల్ (జనంసాక్షి):** రఘునాథపాలెం మండల పరిధిలోని పాపటపల్లి గ్రామ కార్యదర్శి వెంకటరమణ అవినీతి బాగోతంపై డిపిఓ కార్యాలయ అధికార వర్గాలు విచారణ ప్రారంభించాయి. ఇప్పటివరకు అతను చేసిన అవినీతి, అక్రమాలు, గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ జరుగుతున్న పట్టించుకోకుండా వ్యవహరించిన తీరుపై వివరాలు సేకరిస్తున్నారు. దీంతోపాటు గతంలోనూ ఆయన వ్యవహార శైలి, పలుమార్లు విధుల నుండి తొలగించబడిన విధానం తదితర విషయాలపై సమగ్ర విచారణ జరుపుతున్నారు. ఇందుకు విచారణ అధికారిగా డిఎల్పిఓ ప్రభాకర్ ను నియమించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే వెంకటరమణ చేసిన అవినీతిపై ఆ గ్రామస్తులు కొంతమంది డిపిఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతోపాటు గతంలో వివాహం జరిగినప్పటికీ కల్యాణ లక్ష్మి చెక్కుల కోసం అడ్డదారి తొక్కిన విషయాలను ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. అలాగే ఆన్ లైన్ కాని ఇంటి నెంబర్ల పై ఇంటిపన్నులు వసూలు చేసి తన జేబులో వేసుకున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి..రమణ అవినీతి వ్యవహారశైలి పై విచారణ అధికారి ని నియమించడంతో కాసుల రమణ అవినీతి బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. విచారణ నిష్పక్షపాతంగా జరిగితే కార్యదర్శి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటారు. ఇతని అవినీతిపై విచారణ జరిపి తీసుకొనే చర్యలు మిగిలిన వారు ఇలాంటి అవినీతి అక్రమాలు చేయాలంటే భయపడే విధంగా ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**తుమ్మలకు ఫిర్యాదు**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో అడ్డగోలు అవినీతి పనులు చేసిన కాసుల వెంకట రమణ పై చర్యలు కోసం గ్రామ కాంగ్రెస్ నాయకులు సీరియస్ గా ఉన్నారు .స్థానికంగా నిత్యం గ్రామస్థులకు అందుబాటులో ఉండాల్సిన కార్యదర్శి రకరకాల వ్యాపకాలతో స్థానికులు గ్రామానికి అడపా దడపా వస్తున్నాడని ఆరోపణలున్నాయి.. వెంకటరమణ అవినీతి అక్రమ వ్యవహారాలను త్వరలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి కి తీసుక వస్తామని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
09 ఏప్రిల్ 2024

# ప్రెస్‌క్లబ్‌కు శాశ్వత భవనాన్ని నిర్మిస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ



**హైదరాబాద్, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** ప్రెస్‌క్లబ్ హైదరాబాద్‌కు అన్ని హంగులతో అద్భుత భవనాన్ని నిర్మించి ఇస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ సోమవారం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నూతన భవన నిర్మాణం కోసం గత ప్రభుత్వానికి జర్నలిస్టులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని తాము ఈ ఏడాది చివరి నాటికే కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. రూ.20 కోట్లు ఖర్చు అయినా సరే పాత్రికేయుల కోసం అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించి ఇస్తామని ఆయన వెల్లడించారు. ప్రజల పక్షాన పని చేసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రెస్ క్లబ్ లో మహిళల సౌకర్యం కోసం నిర్మిస్తున్న భవనానికి తన స్వచ్ఛంద సంస్థ అయిన ప్రతీక్ ఫౌండేషన్ నుంచి 5 లక్షల నగదు సహాయం అందిస్తాననీ మంత్రివెల్లడించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు, ప్రధాన కార్యదర్శి రవికాంత్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులతో కలిసి క్లబ్‌ను పరిశీలించారు. గత దశాబ్ద కాలంగా ప్రెస్‌క్లబ్‌లో పెండింగ్‌లో ఉన్న ప్రెస్‌క్లబ్ భవన్ నిర్మాణం గురించి జర్నలిస్ట్ లు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి.. క్లబ్ కార్యవర్గంతో చర్చించి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి తో సమావేశం నిర్వహించి జీ ం4గా ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి కావాల్సిన బడ్జెట్ ను మంజూరు చేసి అద్భుతమైన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేశామని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అద్భుతమైన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు.మంత్రి గారి స్పందన పట్ల జర్నలిస్ట్ లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి దానం నాగేందర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల నాయుడు, రవి కాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, సి వనజ, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరి ప్రసాద్, కోశాధికారి రాజేష్, ఈసీ మెంబర్లు శ్రీనివాస్, వసంత్ కుమార్, బి.గోపరాజు, సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్, యూసుఫ్ బాబు, ఆజం ఖాన్ తదితరులు హాజరయ్యారు. ముస్లిం మతగురువు సయ్యద్ షా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.






# పడిపోతున్న భూగర్భ జలాలు

## నీటిని పొదుపుగా అవసరానికి తగ్గట్టు వాడుకోవాలి

## మేడ్చల్ జిల్లా భూగర్భజల అధికారి రేవతి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** భూగర్భ జల మట్టములు మేడ్చల్ మల్కాజిరి జిల్లాలో మార్చి 2024 మాసమునకు 12.45 మీ. లు నమోదు కాగా, గత సంవత్సరము మార్చి మాసమునకు 9.50 మీ"లు నమోదు అయినది. 2.95 మీ.లు జిల్లా సరాసరి నీటి మట్టములు తగ్గడము జరిగినదని మేడ్చల్ జిల్లా భూగర్భజల అధికారి రేవతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరము మార్చి మాసము వరకు వర్ష పాతము సాధారణము కన్న 48% ఎక్కువ నమోదు అవడము, అదే విధముగా ఈ సంవత్సరము మార్చి మాసము వరకు వర్ష పాతము సాధారణము కన్న 6% ఎక్కువ నమోదు అవడము వలన, భూగర్భ జల మట్టములు తగ్గుదల పడ్డాయి. రైతన్నలకు ఇంతకు ముందు పంట మార్పిడి అవలంబించాలి అని సూచించడము జరిగినది. జిల్లా వాసులు అందరము వాల్టా చట్టము ప్రకారము బోరు బావులు నిర్మించుటకు, అనుమతి తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడిని అధిగమించడానికి, నీటిని పొదుపుగా అవసరానికి తగ్గట్టు వాడుకోవాలి. విధిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి.జి.ఓ 15 తెలంగాణ రాష్ట్ర భూగర్భ జలాల వెలికితీత నియమాలు, "తెలంగాణ రాష్ట్ర భూగర్భ జలాల వెలికితీత నియమాలు, 2023 రాష్ట్రంలో భూగర్భ జలాల వెలికితీతను నియంత్రించడానికి, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు లోని మార్గదర్శకాలకు అనుగుణంగా జూన్ 2023 "నోటిఫికేషన్లోని పేర్కొన్న నిబంధన ప్రకారం, నివాస అపార్ట్మెంట్లు, గ్రూప్ హౌసింగ్ సొసైటీలు, వాణిజ్య వినియోగం, పారిశ్రామిక, ఎంఎస్ఎంఈ మౌలిక సదుపాయాల వినియోగం, మైనింగ్ ప్రాజెక్టు, ప్యాకేజ్డ్ వాటర్ సప్లై, బల్క్ వాటర్ సప్లై కోసం వినియోగానికి జిల్లా భూగర్భజల అధికారి నుండి ఎన్ఓసి పొందడం తప్పనిసరి. టిఎస్ వాల్టా 2002 చట్టం ప్రకారం ఏప్రిల్ .2024 నుండి బోర్వెల్ డ్రిల్లింగ్ కోసం దరఖాస్తును, టిఎస్ ఐపాస్ వెబ్పోర్టల్లో ఆన్లైన్ ద్వారా మాత్రమే సమర్పించాలి. రిగ్గులు అన్ని కూడా భూగర్భ జల శాఖ యందు రిజిస్టర్ అయిఉండాలి అన్ని భూగర్భజల అధికారి తెలిపారు.

## ప్రజలకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్నివర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు అండగా నిలిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పల చూసుకునే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ప్రాణాపాయంలో ఉన్న ఓ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచాడు. తుక్కుగూడ సభకు వచ్చిన సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన కొమ్ము భిక్షం.. సభ అనంతరం సూర్యాపేటకు వెళ్తూ ఎల్.బీ.నగర్ హెచ్.డీ.ఎఫ్.సీ బ్యాంకు వద్ద భోజనం కోసం రోడ్డు దాటుతుండగా మద్యం మత్తులో ఉన్న వ్యక్తి పల్సర్ బైక్‌తో వచ్చి ఢీకొట్టడంతో భిక్షం తలకు తీవ్రమైన గాయం అవడంతో పాటు ఎడమ చెవి పూర్తిగా తెగిపోయింది. భిక్షంను ఎల్.బీ.నగర్ వద్ద ఉన్న కామినేని హాస్పిటల్ చేర్చారు. అయితే.. కొమ్ము భిక్షం తలకు తీవ్రమైన గాయం కావడంతో పలుమార్లు శస్త్రచికిత్సలు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇప్పటికే మూడు సర్జరీలు జరగగా.. ఇప్పుడు మరోసారి సర్జరీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. కొమ్ము భిక్షం పరిస్థితిని స్థానిక నాయకులు మంత్రి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి తనవంతు భరోసానిచ్చారు.













# కదం కదం కదులుదాం..

**హైదరాబాద్/పరిగి (జనంసాక్షి) :** బూత్ కార్యకర్తలే రాబోయే ఎన్నికల క్షేత్రంలో నిజమైన సైనికులు అని, కదనంలో కదం కదం కదులుదాం అని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ చేవెళ్ల గడ్డ మీద కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం అని కోరారు. పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలోని బూత్





కార్యకర్తల సమావేశంలో చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జీ వేం నరేందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులతో పాల్గొన్నాను.

# ఉగాది పర్వదినాన వెల్లివిరియాలి సంతోషం

### ప్రజలందరికీ శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు

### జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



**సిటీబ్యూరో (జనంసాక్షి) :** ఉగాది పర్వదినం సందర్భంగా ఇంటింటా సంతోషం వెల్లివిరియాలని జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నేత మోతే శోభన్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలతోపాటు గ్రేటర్ హైదరాబాద్ వాసులందరూ శ్రీ క్రోధినామ తెలుగు నూతన సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. పాశ్చాత్య సంస్కృతి విస్తరిస్తున్న తరుణంలో తెలుగు ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర విశిష్టతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు నెలవు ఉగాది పండుగ అని, ఈ ఏడాది శ్రీ క్రోధి నామ సంవత్సరమంతా ప్రజలకు సిరిసంపదలు తూలతూగాలని ఆకాంక్షించారు. తెలుగు నూతన సంవత్సర సాంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని, తెలుగుదనం ఉట్టిపడేలా పండుగను జరుపుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కూడా కులమతాలకతీతంగా పండుగలు నిర్వహిస్తుందని చెప్పారు. ఉగాది పచ్చడి వలే సగటు మనిషి జీవితం కూడా షడ్రుచుల సమ్మేళనంగా సాగాలని అన్నారు.

# చేవెళ్ళ గడ్డపై అభివృద్ధి, అభ్యర్థే ప్రామాణికం

- హస్తం గూటికి చేరికలు.. కాంగ్రెస్‌కు ఇప్పుడదే బూస్టింగ్
- ప్రస్తుత ఎంపీ రంజిత్ రెడ్డి వేగానికి ప్రతిపక్ష అభ్యర్థుల పరుగులు
- రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమంటున్న విశ్లేషకులు





**రంగారెడ్డి/చేవెళ్ల (జనంసాక్షి) :** డబ్బులు ఊరికే రావు.. ఒక ప్రఖ్యాత ఆభరణాల సంస్థ వ్యాపార ప్రకటన ఇది. అచ్చం అదే తరహాలో పార్టీల్లో చేరికలు ఊరికే ఉండవంటున్నారు మేధావులు, పాత్రికేయులు, సామాజిక విశ్లేషకులు. ఆరు గ్యారంటీలు అంటూ అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపు చేవెళ్ళ ప్రజలు నిలుస్తున్నారు. అధికార కాంగ్రెస్ వైపునకు నేతల చూపు పెద్ద ఎత్తున మళ్లింది. ఈ మళ్ళింపు చేవెళ్ళలోనే రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నది. బీఆర్ఎస్ సీనియర్ నేతలు కడియం శ్రీహరి, కే కేశవరావు, ఆయన కూతురు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి సహా పలువురు బీఆర్ ఎస్ నేతలు హస్తం గూటికి చేరిపోయారు. ఈ వలసల జోరు ఇంకా కొనసాగుతునే ఉంది. రానున్న కాలంలో తమ గ్రామం, మున్సిపాల్టీ, కార్పొరేషన్ లేదా జిల్లా అభివృద్ధి కావాలంటే అధికార పార్టీలో చేరాలనే భావన నేతల్లో బలంగా పెరిగిపోతోంది. దీంతో కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు నాయకులు, కార్యకర్తలు తహతహలాడుతున్నారు.

తాజాగా చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ ఎస్ నేతలు సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం సంఘం ఉపాధ్యక్షుడు, గాజీపూర్ ఎంపీటీసీ వెంకటేశ్ చారి, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మెన్ విజయలక్ష్మి తదితరులు హస్తం గూటికి చేరిపోయారు. వీరందరూ అభివృద్ధి కోసమే తాము అధికార పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. దీంతో చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి మీద ఉన్న నమ్మకం, విశ్వాసమే తమను హస్తం పార్టీలోకి రప్పించినట్టు వారు చెబుతున్నారు. గత ఐదేండ్ల నుంచి ఎంపీగా ఇటు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించటంతోపాటు, అటు ప్రజా ప్రతినిధిగా నియోజకవర్గ సమస్యలపై లోక్‌సభలో అనునిత్యం గళమెత్తటం ఆయన శైలి. ఈ ప్రత్యేకతే ఆయన్ను ప్రజల్లో బలమైన నాయకుడిగా నిలబెట్టింది. నీతివంతమైన రాజకీయాలు, నిష్కల్మషమైన మనస్తత్వం, పార్టీలకతీతంగా అందర్నీ అక్కున చేర్చుకోవటం, ఎవరు ఏ సమస్యపై వచ్చినా కాదనకుండా ఓపిగ్గా సమాధానం చెప్పటం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనాలు. ఇవే రంజిత్ రెడ్డిని ప్రజలకు చేరువ చేసిన అంశాలు. మారుతున్న రాజకీయ పరిణామాలు, భౌతిక పరిస్థితులు, ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు తన పంథాను మార్చుకుని ముందుకెళుతుంటారు. అందుకే ఆయన ప్రస్తుతం అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా చేవెళ్ల బరిలో నిలిచారు. ఈ క్రమంలో ఇటు కాంగ్రెస్ అభివృద్ధి నినాదం, రంజిత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌లోకి నేతలు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో జీఆర్ఆర్ (గడ్డం రంజిత్ రెడ్డి) గెలుపు తథ్యమనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

# ఇంట్లోకి చొరబడి బంగారు బిస్కెట్లు, 50 వేల నగదును ఎత్తుకెళ్లిన దుండగుడు

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 08 (జనం సాక్షి) :**
ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిచెన్ కిటికీని తొలగించి ఇంట్లోకి చొరబడి 100 గ్రాముల చొప్పున బరువు బంగారు బిస్కెట్లు, 50 వేల రూపాయల నగదు, చెవి కమ్మలు వంటి బంగారు ఆభరణాలను ఓ దుండగుడు తస్కరించిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనంగా మారింది. మియాపూర్ ఏసిపి పి. నరసింహారావు సోమవారం పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం... టోలిచౌకి పారామౌంట్ కాలనీకి చెందిన మీరు ఖాజం అలీ అలియాస్ సూర్య అన్న, అలియాస్ సూర్య భాయ్ (30) టోలిచౌకిలో హెూటల్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మార్చి 22న మియాపూర్ ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో మొవ్వ సాయి కృష్ణ తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. కాగా మార్చి 20వ తేదీన పనిమీద అతని శ్రీమతి, కుమార్తె విజయవాడకు వెళ్లగా 22వ తేదీన ఆఫీసు పని నిమిత్తం మువ్వ సాయి కృష్ణ ముంబై వెళ్ళాడు. అతను తిరిగి రాత్రి 11 గంటల 15 నిమిషాలకు ఇంటికి రాగా కిచెన్ కిట్ కి తెరవబడి ఉండి ఇంట్లోనే బీరువా తలుపులను పగలగొట్టి ఉండడాన్ని గమనించి దొంగతనం జరిగిందని అంచనాకు వచ్చి తెల్లవారుజామున 2 గంటల సమయంలో మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో 20 క్యారెట్ల విలువచేసే 100 గ్రాములున్న నాలుగు బంగారు బిస్కెట్లు, 50వేల రూపాయల నగదు, చిన్న చిన్న గోల్డ్ రింగులు అపహరణకు గురైనట్లుగా ఫిర్యాదు చేశారు. దీంతో కేసుల సవాలుగా తీసుకున్న పోలీసులు మాదాపూర్ డిసిపి నేతృత్వంలో మాదాపూర్ అడిషనల్ డిసిపి ఎస్. జయరాం పర్యవేక్షణలో మాదాపూర్ సిసిఎస్ బృందం మాదాపూర్ ఏసిపి పి. నరసింహారావు, మియాపూర్ ఏసిపి శశాంక్ రెడ్డిల మార్గదర్శకంలో పనిచేసి మాదాపూర్ ఇన్స్పెక్టర్, మియాపూర్ ఇన్స్పెక్టర్లు మీర్ ఖాజం అలీని అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాన్ని అంగీకరించాడు. కాగా ఇతను కరడు కట్టిన నేరస్తుడని ఇంతకుముందే ఇతనిపై హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 88 కేసులు నమోదయి ఉన్నాయని, సైబరాబాద్ కమిషనర్ పరిధిలో ఇప్పటికే 12 కేసులలో ఇతను దోషిగా రుజువయ్యాడని ఏసిపి నరసింహారావు తెలిపారు. ఈ వేలకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# సెబీ నిబంధనలపై పెట్టుబడిదారులకు అవగాహన ఉండాలి

**ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ సంజీవ్ బర్వాల్**

**ఖైరతాబాద్, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :**
సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ), (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 రెగ్యులేషన్ 8 షెడ్యూల్ త్రీతో చదివిన రెగ్యులేషన్ 30 ప్రకారం, సెబీ (ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిషేధం) రెగ్యులేషన్స్, 2015 ద్వారా పెట్టు బడిదారులు అవగాహన పెంచుకునేందుకు గాను తమ బ్యాంకు ద్వారా సమాచారం ఇస్తున్నట్టు ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ సంజీవ్ బర్వాల్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన త్రైమాసికం సం.కి సంబం ధించిన ముఖ్య వ్యాపార ముఖ్యాంశాలు నివేదిక విడుదల చేశారు. సిఎఎస్ఎ డిపాజిట్లు నిష్పత్తి మెరుగు పడటం కొనసాగుతోందని అన్నారు. క్యూ 4 ఎఫ్‌వై 24కి సంబంధించిన సమాచారం తాత్కా లికమైనదని అన్నారు. బ్యాంక్ చట్టబద్ధమైన ఆడి టర్‌ల ఆడిట్‌కు లోబడి ఉంటుందనిపై విషయాలను సంబంధిత అందరి దృష్టికి తీసుకు రావాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమాచారం బ్యాం క్ వెబ్‌సైట్లో అందుబా టులో ఉంటుందని తెలిపారు.

# మాకు ఫ్రీ స్కీమ్స్ వద్దు..!

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మధు యాష్కి గౌడ్ ముఖంపై చెప్పిన పూలు, పండ్ల వ్యాపారి


పూలు పండ్లు యాపరి జయకు సునీతా మధు యాష్కి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు కర పత్రం ఇచ్చి వాటి

**ఎల్బీ నగర్ ఏప్రిల్ 8(జనం సాక్షి)**
ఓ చిరు వ్యాపారి నాయకులు ముఖంపై నిరుమొహమాటంగా చెప్పి అక్కడ ఉన్న నాయకులను అచ్చర్య పరిచింది. సోమవారం ఉదయం మల్కాజ్గిరి కాంగ్రెస్అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి పీసీసీ ప్రచార కమిటీ ఛైర్మెన్ మధు యాషకి వనస్థలిపురంలోని పార్కులలోని వాకర్స్‌ను కలసి ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలి అని వేడుకొన్నారు. అలాగే వంస్థలిపురం రైతు బాజర్‌లో మరియూ బైట ఎన్నికల ప్రచారం నిర్వహించచారు. ఈసందర్భంగా ఫలితాలు మీకు అందయ అని అడిగారు. అప్పుడు యాపారి జయ మాట్లాడుతూ అన్న అమ్మ మాకు ఫ్రీ బస్సు స్కీమ్ పెట్టడం వల్ల బస్సు లో సిట్స్ దొరక్కా జుట్లు పట్టుకొని కొట్లాడుకోవాలసిన పరిస్థితి ఏర్పడ్డది. మినిమం చార్జెస్ పెట్టీ రవాణా సదుపాయాలు కల్పించాలి ఫ్రీ ఏది ఇవ్వదు నిత్య అవసర వస్తువులు తినే పదర్థాలు ఇతర వస్తువులు ఇలా ఏది అయినా ఫ్రీ ఇవ్వొదని గట్టిగ సెప్పింది. సిలెండర్ సబ్సీడీ ఉచిత విద్యుత్ అందిందా అని అడగ్గా నాకు ఫ్రీ వద్దు అని జయ చెప్పడంతో కాంగ్రెస్ నాయకులు అసంతృప్తితో అక్కడి నుండి వెళ్ళిపోయారు. ప్రచారంలో ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, పోచబోయిన ఈశ్వర్ అమ్మాయాదవ్, మకుటం సదాశివుడు షాలిని రవి, మాధవి, ఉమేష్ గౌడ్, రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇసుక అక్రమ రవాణా సమర్థవంతంగా అరికట్టాలి



**జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, మార్చి 8 (జనం సాక్షి)**
జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవరం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా ఇసుక నిర్వహణ టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పీ రితి రాజ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ, జిల్లాలో ఉన్న ఇసుక రీచ్లకు సంబంధించిన సమస్యల గురించి చర్చించారు. పోలీస్, రెవెన్యు, మైనింగ్ అధికారులు సమన్వయము చేసుకొని ఇసుక సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణా కు కమిటీ ఏర్పాటు చేయాలని, మండలాల వారిగా సిసి కెమెరాల వివరాలను అడిగి తెల్సుకున్నారు. సి.సి కెమోరాల నిఘాతో వాహనాల తణిఖీ జరగాలని జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై కూడా నిఘా పెంచాలన్నారు. ఆయా మండలాల పరిధిలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరిగినా తహాసిల్దారులు, ఎస్ఐలు వెంటనే స్పందించి అరికట్టాలని సూచించారు. మండలాల తహసిల్దార్‌లతో ఇసుక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పోలీస్, రెవెన్యు ఇసుక వాహనాలను తనిఖీ చేసి అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. తహసిల్దార్ పరిధిలో పట్టుకున్న వాహనాలకు తప్పని సరిగా జరిమానా విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రామచందర్, అడిషనల్ ఎస్పీ శేఖర్, డిఎస్‌పి సత్యనారాయణ, మైనింగ్ ఎడి బివి రమణ ,డి.జి.డబ్లు.ఓ మోహన్, డిఐఓ ఇరిగేషన్ శ్రీనివాస్, డిఐఓ గద్వాల వెంకటేశ్వర్ రావు, తహసిల్దార్ మంజుల, హరిక్రిష్ణ, సి.ఐ లు, ఎస్ఐ.లు తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనంపై నుండి జారిపడ్డ మహిళా

**అక్కడికక్కడే మృతి**

**బషీరాబాద్, ఏప్రిల్ 08 (జనం సాక్షి)**
బషీరాబాద్ మండల పరిధిలోని ద్విచక్ర వాహనంపై నుండి జారిపడ్డ మహిళా అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన నవల్గా గ్రామం దగ్గర చోటు చేసుకుంది. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తౌర్య నాయక్ తాండాకు చెందిన తారీ బాయి భర్త జాదవ్ సంజీవ్‌తో కలిసి తల్లి ఇంట్లో పూజ కోసం ఆదివారం రోజున మధ్యాహ్నం రెండు బైకులపై వెళ్తుండగా తౌర్య నాయక్ తాండా, నవల్గా గ్రామ మార్గ మధ్యలో అజాగ్రత్తగా తన రెండు చేతులతో హనుమాన్ మందిరానికి మొక్కుతుండగా బైక్‌పై నుండి జారి పడింది. తలకు గాయం అయ్యి, అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతురాలి భర్త జాదవ్ సంజీవ్ తెలిపారు. భర్త ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్.ఐ రమేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# మల్కాజ్గిరి చేవెళ్ల అభ్యర్థులను గెలిపించాలి

**మద్ది కర్ణాకర్ రెడ్డి**

**ఎల్బీనగర్, ఏప్రిల్ 8 (జనం సాక్షి)**
చంపాపేట్ డివిజన్‌లోని మాధవ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రంగారెడ్డి జిల్లా కబడ్డీ ఛైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డిని చంపాపేట్ డివిజన్ సీనియర్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంల మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినందున వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోయిలకొండ సునీల్ కుమార్, నోముల రవీందర్ గౌడ్, గ్యారాల శ్రీకాంత్ గౌడ్,ఉమేష్ బాబు, లక్ష్మణ్ యాదవ్, విజయ్, నరసింహ రెడ్డి, సంధిప రెడ్డి, సాయి రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కర్మాన్ఘాట్ ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రెటరీ రమాకాంత్ గుప్తా, వెంకటేష్, దిలీప్ రెడ్డి పాల్గొని శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పార్లమెంటు ఎన్నికల్లో సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మద్ది కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో నడుస్తున్న ఇండియా కూటమి ఏ అధికారంలోకి వస్తుందని తెలంగాణలో 14 పైగా ఎంపీ సీట్లు గెలుచుకుంటామని అన్నారు. మల్కాజ్గిరి చేవెళ్ల ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

# కేబుల్ బ్రిడ్జి వద్ద సెల్ఫీలు దిగితే 1000 రూపాయల ఫైన్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :**
మాదాపూర్ పరిధి దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వద్ద ఇష్టానుసారంగా వచ్చి ఎవరైనా సెల్ఫీలు దిగినా..ట్రాఫిక్కు అంతరాయం కలిగించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు కారణమైనా అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలతో పాటు 1000 రూపాయల జరిమానాన్ని విధించడం జరుగుతుందని మాదాపూర్ పోలీస్ అధికారులు తెలిపారు. ఈ మేరకు సోమవారం కేబుల్ బ్రిడ్జి పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మార్చ్ ఫాస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దుర్గం చెరువు, కేబుల్ బ్రిడ్జి అందాలను వీక్షించడానికి వస్తున్న ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడపడితే అక్కడ సెల్ఫీలు దిగుతూ తోటి ప్రయాణికులను ఇబ్బందులకు, అసహనానికి గురి చేస్తున్నారని... అంతేకాకుండా నడిరోడ్డు మీద వాహనాలను నిలిపివేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. మొన్న అర్ధరాత్రి జరిగిన ఘటనలో సెల్ఫీలు దిగుతున్న ఓ వ్యక్తి దుర్మరణం చెందగా, మరో వ్యక్తి గాయాలపాలైన విషయాన్ని గుర్తు చేస్తూ కేబుల్ బ్రిడ్జి పై సూచికలను ఏర్పాటు చేయడం జరిగిందని... ప్రతి ఒక్కరూ నిబంధనలను కచ్చితంగా పాటించి తీరాల్సిందేనని, లేనిపక్షంలో చట్టానికి లోబడి శిక్షార్హులవుతారని అధికారులు హెచ్చరించారు. కేబుల్ బ్రిడ్జి కి దూరంగా ఉన్న కోహినూర్ హెూటల్ వద్ద వాహనాలను నిలుపుదల చేసి జాగ్రత్తగా నడుచుకుంటూ వచ్చి దుర్గం చెరువు అందాలను తిలకించవచ్చని, కానీ రోడ్డు ప్రమాదాలను, ట్రాఫిక్ రద్దీ నీ దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అలసత్వాన్ని సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు. ఈరోజు నుండే నిబంధనలు అమలులోకి వచ్చాయని... ఎవరు కూడా వాటిని అతిక్రమించకూడదని, ప్రజలు ఈ విషయాలను జాగ్రత్తగా గమనించాలని, గమనంలో పెట్టుకోవాలని మాదాపూర్ పోలీస్ అధికారులు పునరుద్ఘాటించారు.





# శిక్షణకు హాజరు కాని సిబ్బందిపై కఠిన చర్యలు

- పోలింగ్ శిక్షణకు హాజరు కాని పిఓ, ఏపిఓలు, ఓపిఓలకు ఈ నెల 10న శిక్షణ
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పిఓ, ఏపిఓ, ఓపిఓలకు ఎన్నికల శిక్షణా తరగతులు ఈ నెల 6,7,8 తేదీల్లో నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు. జిల్లాలో 4727 మంది ఎన్నికల సిబ్బందికి శిక్షణా ఉత్తర్వులు అందచేయగా ఇందులో 160 మంది పిఓ, ఏపిఓ, ఓపిఓలు గైర్హాజరు అయ్యారని, హాజరు కాని వారికి చివరి అవకాశంగా ఈ నెల 10న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎస్.డిగ్రీ కళాశాలలోని రూం నంబర్ 1లో నిర్వహించనున్నట్లు తెలిపారు. చివరి అవకాశంలో కూడా హాజరు కాని సిబ్బందిపై ఎన్నికల నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి రవి నాయక్ హెచ్చరించారు.


# నూతన ఉత్సాహాలకు నాంది మన తెలుగు వారి ఉగాది






- చైర్మన్ బాలాజీ రాజ్ పుట్
- బిల్లీ బీర్స్ పాఠశాలలో ముందస్తుగా ఉగాది వేడుకలు

**కీసర, ఏప్రిల్ 08 (జనం సాక్షి)**
ప్రకృతిలోని మార్పులకు అనుగుణంగా తెలుగు నెలలు ఏర్పడ్డాయని, రుతువులకు అనుగుణంగా మన జీవన విధానం కొనసాగుతున్నదని, ఉగాది తెలుగు లోగిళ్లలో నవకాంతులను నింపుతుందని బిల్లీ బీర్స్ పాఠశాల చైర్మన్ బాలాజీ రాజ్ పుట్ అన్నారు. నాగారం మున్సిపల్ బాబురెడ్డి నగర్ కాలనీలోని బిల్లీ బీర్స్ పాఠశాలలో సోమవారం ముందస్తుగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణను మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా దుస్తులు ధరించి హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పండుగలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఉగాది వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం కరస్పాండెంట్ సంధ్యా రాజ్ పుట్, ప్రిన్సిపాల్ మాలతీ, ఉపాధ్యాయులు తేజస్విని, అపర్ణ, శిరీష, ఆసియా, బిజీయా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీ పుత్రునికి స్వర్ణ పథకం

**వైద్యరంగంలో బంగారు పతకం సాధించిన సుశ్రుతుడు**

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8 (జనం సాక్షి)**
తల్లిదండ్రులు అతనికి పెట్టిన పేరును అక్షరాల నిజం చేశాడు. వైద్యరంగంలో డిఎం కార్డియాలజీలో బంగారు పతకం సాధించి నలుగురికి ఆదర్శంగా నిలిచాడు. భారతదేశంలో మొట్టమొదటి శస్త్ర చికిత్స చేసిన సుశ్రుతుని పేరును పెట్టినందుకు తల్లిదండ్రులకు బంగారు పథకాన్ని కానుకగా ఇచ్చాడు. వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట కు చెందిన బండారు శ్రీనివాస్, ధనలక్ష్మి దంపతుల కుమారుడు డాక్టర్ సుశ్రుత్ మొదటి నుండి వైద్య విభాగాలలో ఉత్తమ ర్యాంకులను సాధించుకుంటూ తన సత్తా చాటుతూ వచ్చాడు. ఎంబిబిఎస్ నుండి మొదలుకొని, డిఎం కార్డియాలజీ వరకు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. 2023 సంవత్సరంకి అత్యధిక మార్కులు సాధించిన అతనికి సురకంటి కృష్ణారెడ్డి మెమోరియల్ డిఎం కార్డియాలజీ తరపున బంగారు పథకానికి ఎంపిక చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ చేతుల మీదుగా బంగారు పతకం, సర్టిఫికెట్ను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల డాక్టర్లు, తోటి వైద్య విద్యార్థులు డాక్టర్ సుష్రుతును అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తేరాలశ్రీనివాస్ గుప్తా, జై కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# తారా నగర్‌కు కదిలిన అధికార యంత్రాంగం

**'జనంసాక్షి'కి స్పందన...!**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :**
ఎట్టకేలకు లింగంపల్లి తారా నగర్‌కు సోమవారం జిహెచ్ఎంసి అధికార యంత్రాంగం కదిలింది. జెసిబి తదితర మిషనరీ, యుజిడి సిబ్బందితో పనులను ప్రారంభించింది. వివరాల్లోకి వెళితే... గత మూడు నెలలుగా లింగంపల్లి తారా నగర్ పరిధిలో తుల్జా భవాని మాత ఆలయం వద్ద డ్రైనేజీ మురుగునీరు పొంగిపొర్లుతూ స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. బిహెచ్ఇఎల్ - లింగంపల్లి రైల్వే స్టేషన్ రహదారి కావడం... పక్కనే తుల్జాభవాని మాత ఆలయం ఉండడంతో ఓవైపు ప్రయాణికులు, మరోవైపు భక్తులు మురుగునీటి దుర్గంధంతో ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారు. విషయం తెలుసుకున్న 'జనంసాక్షి' ఈనెల 5న అధికారులను మేలుకొలిపేలా "మూన్నెళ్లుగా మురుగు" అనే ప్రధాన శీర్షికతో సందేశాత్మక కథనాన్ని ప్రచురించి. దీంతో జిహెచ్ఎంసి యంత్రాంగం దిగివచ్చి మురుగునీటి సమస్యకు చెక్ పెట్టడానికి పనులను ప్రారంభించింది. దీంతో స్థానికంగా తారా నగర్ వాసులు, ప్రయాణికులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తుండగా.. మరోవైపు జనం సాక్షి దినపత్రిక సామాజిక బాధ్యతకు శేరిలింగంపల్లి ప్రజలనుండి అభినందనలు వెల్లువెత్తుతుండడం విశేషం!






## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గర నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలకు ఏ ఆటంకం కలగ కుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఈద్గా ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఈద్గా కమిటీ సభ్యులతో కలిసి ఈద్గా దగ్గర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే ప్రత్యేక ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, అవేజ్, ఫయీమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జేజేఆర్ ఫంక్షన్ హాల్ లో మహబూబ్ నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడతూ ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. జిల్లాలో మసీదుల అభివృద్ధితో పాటు దర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు, స్మశాన వాటికలకు కూడా స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులతోపాటు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.


జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
09 ఏప్రిల్ 2024
తెలంగాణ

# ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి నిర్మాణాలు జరగరాదు

**క్షేత్ర స్థాయిలో ప్రజలకు నమ్మకం కలిగేలా టౌన్ ప్లానింగ్ అధికారుల పని తీరు ఉండాలి : జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్**





**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 08 (జనంసాక్షి):**
ప్రజలకు నమ్మకం కలిగేలా టౌన్ ప్లానింగ్ శాఖ అధికారుల పనితీరు ఉండాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు.సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం 7వ అంతస్తు మీటింగ్ హాల్ లో టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులతో ఆయా అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత అధికారులకు తగు సూచనలు,ఆదేశాలను జారీ చేశారు. బిల్డింగ్ పర్మిషన్ లకు సంబంధించి టీ ఎస్ బి పాస్ లో ఏ దరఖాస్తును అయినా 21 రోజులలోగా పరిష్కరించాలి. నిర్ణీత కాల వ్యవధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనల మేరకు అర్హత గల దరఖాస్తులను అప్రూ చేయడం, లేని వాటిని రిజెక్ట్ చేయాలి.

**పెండింగ్ కేసులకు సంబంధించి కౌంటర్ వేయాలి**
గ్రీవెన్స్ లో ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో వచ్చిన అన్ని దరఖాస్తులను పరిష్కరించడం పై దృష్టి సారించాలి. తమ తమ గ్రీవెన్స్ లాగిన్ లో ఉన్న పెండెన్సీ దరఖాస్తులన్నీ వారంలోగా క్లియర్ చేయాలి. కోర్టు కేసుల విషయంలో అశ్రద్ధ వహించవద్దని, టైం బాండ్ కేసులలో వెంటనే చర్యలు చేపట్టాలని, జోన్, సర్కిల్ వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి కౌంటర్ వేయాలి.

**శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి**
మాన్సూన్ యాక్షన్ ప్లాన్ చేసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి ఎలాంటి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి. జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ ప్లాన్స్ సిద్ధం చేయాలి. మైనర్/మేజర్ జంక్షన్ కు సంబంధించి తమ తమ సర్కిల్ లో గల ఇబ్బందులను గుర్తించి, ఎలాంటి ఆస్తులకు నష్టం జరగకుండా జంక్షన్ ఇంప్రూవ్ మెంట్స్ కొరకు ప్రతి సర్కిల్ నుండి పది జంక్షన్ సంభందించిన ప్రాపర్ ప్లాన్స్ సిద్ధం చేసి అందజేయాలి.

లేక్స్ ప్రొటెక్షన్ వాట్సాప్ గ్రూప్ లలో టౌన్ ప్లానింగ్ వారిని చేర్చాలి
జిహెచ్ఎంసి పరిధిలో గల నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి ఆక్రమణలు, నిర్మాణాలు జరగరాదు. లేక్స్ ప్రొటెక్షన్ వాట్సాప్ గ్రూప్ లలో టౌన్ ప్లానింగ్ వారిని చేర్చాలి. న్యాక్ ఇంజనీర్లు అనుమతులు లేని నిర్మాణాలను గుర్తించాలని, సుమోటో గా ఫిర్యాదులకు సంబంధించిన వాటిపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలి. ఈ సమీక్షా సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ సిసిపి లు, సి పీ లు, ఏసీపీలు, న్యాక్ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.










# ఐఐటి స్టడీ సర్కిల్ హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లో సీటు సాధించిన ఆదివాసీ ముత్యాలు..

**ఆశ్రమ పాఠశాల లక్ష్మీనగరం - హర్షం వ్యక్తం చేసిన ఏటిడిఓ అధికారి**



**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 08(జనంసాక్షి ):**
మండల కేంద్రంలోని గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల యందు పదవ తరగతి పరీక్షలు రాసి పై చదువు ఇంటర్మీడియట్ లో ప్రవేశం కొరకు టిటి డబ్ల్యూ ఆర్ ఇ ఐ ఎస్ సి ఓ ఈ పరీక్షలు రాశారు. అందులో మొదటి ఫేస్ -1 రిజల్ట్ లో 17మంది విద్యార్థులు సిటు సాధించారు. 11మంది విద్యార్థుల వేరు వేరు కళాశాలలో సీటు సాధించారు. వీరిలో ఐఐటీ స్టడీ సర్కిల్ రాజేంద్రనగర్ (హైదరాబాద్ )నందు 03విద్యార్థులు వారి పేర్లు తురస గణేష్, వై విష్ణు, కె జస్వంత్,ఖమ్మం సిఓఇ (కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ )నందు 02విద్యార్థులు, వరంగల్ సి ఓ ఇ నందు 02విద్యార్థులు, దమ్మపేట సి ఓఇ నందు 02విద్యార్థులు, మెదక్ సిఓఇ కళాశాలలో 01విద్యార్థి, నల్గొండ సిఓఇ కళాశాల లో 01విద్యార్థి సీటు సాధించారు. బైపీసీ నందు 10మంది విద్యార్థులు, ఎంపీసి నందు 01సీటు సాధించారు. ఫేస్ -2 లో ఇంకా కొంత మంది విద్యార్థులకు సీటు వచ్చే అవకాశం ఉందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. లక్ష్మి నగరం ఆశ్రమ పాఠశాల విద్యార్థులను అభినందించడానికి ఏ టీడీఓ ములుగు అధికారి దేశీ రాం పాఠశాలకు విచ్చేసి విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు ఎస్ సావిత్రి, డిప్యూటీ వార్డెన్ కె నాగరాజు, ఉపాధ్యాయులు జి ఆనందరావు ఎస్ ఏ(ఈ ), బి జంకిలాల్ ఎస్ ఏ%గూ%(బీ ఎస్ ), బి జాను ఎస్ ఏ(ఏస్ ఏస్ ), వి కుమార్ స్వామి ఎస్ ఏ (ఎం ), విటివి రమణ రావు( పి డి ), కె రామూర్తి ఎస్ జి టీ , కె రామయ్య (ఏల్ ఏఫ్ ఏల్ హ్ఛ్ ఎం )ఆర్ బుల్లి బాబు ఎస్ జి టీ , డి సత్యవతి (పి ఈ టీ ), విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా, విక్రయాల నిర్మూలనకు
# పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

**మల్టీజోన్ -1 ఐజీపీ ఏవి. రంగనాథ్**



**ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 8 (జనంసాక్షి):**
వివిధ జిల్లాల పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటర్ డిస్ట్రిక్ట్/ స్టేట్ సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారుల సమన్వయం, సమాచార మార్పిడితో గంజాయి అక్రమరవాణా లింక్ లను బ్రేక్ చేయాలని అన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధానంగా గంజాయి మూలాలను కనిపెట్టి కట్టడి చేయడంతో పాటు వివిధ మార్గాలలో చేస్తున్న రవాణాపై దృష్టి సారించి తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందుతులకు న్యాయస్థానంలో పడిన శిక్షలను పరిగణంలోకి తీసుకొని దర్యాప్తులో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో 170 కేజీల గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన కేసులో పకడ్బంది చార్జ్ షీట్ తో నలుగురికి ఇరువై ఏళ్ల జైలు శిక్ష,జరిమానా పడేలా చేసిన ఖమ్మం జిల్లా పోలీసులను ఐజీపీ అభినందించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లాఅండ్ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, ఏసీపీలు రమణమూర్తి, బోజరాజు, మల్లయ్య, సిఐలు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ లో ఈవీఎంలు కట్టుదిట్టమైన భద్రత..




**తాండూరు ఏప్రిల్ 8 (జనంసాక్షి):**
మే 13న నిర్వహించబోయే పార్లమెంటు ఎన్నికలకై తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు అవసరమగు ఈవిఎం యంత్రాలు మరియు రిజర్వ్ ఈవీఎం యంత్రాలు మొత్తం బియుఎస్ 346,సీయు.ఎస్ 346,వివిపిఏటిఎస్ 387సోమవారం ఉదయం వికారాబాద్ లోని ఈవీఎం గోడౌన్ నుండి తాండూర్ లోని సెయింట్ మార్క్ పాఠశాలలో ని స్ట్రాంగ్ రూమ్ కు పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు.పోలీసు, పారా మిలిటరీ బృందం ఆధ్వర్యంలో తగు రక్షణ కల్పించి సీసీ కెమెరాల యుక్తముగా స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజుగౌడ్, కాంగ్రెస్ నాయకులు, తహసీల్దార్ తారాసింగ్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# పనుల్లో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొర్రూరు టౌన్ ఏప్రిల్ 8 (జనంసాక్షి):**
నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు పారదర్శకంగా జరగాలని అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.సోమవారం పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో నిర్మాణంలో ఉన్న మినీ ట్యాంక్ బండ్ పనులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ ట్యాంక్ నిర్మాణం కోసం రూ.3 కోట్ల 50 లక్షలు మంజూరు అయిందని, కాంట్రాక్టర్ ఇరిగేషన్ లో ఫిల్లర్లు కట్టి పనులు పూర్తి చేయకుండా వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మినీ ట్యాంక్ బండ్ పనులను నాణ్యత లేకుండా చేపట్టిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనుల్లో అవకతవకలు చేసిన వారిపై చర్యలు చేసి చర్యలు తీసుకొని ఆ పనులు రద్దుచేసి కొత్త టెండర్లు వేసి పనులు మొదలు పెట్టాలని అధికారులను సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ టీపీసీసీ సభ్యుడు కాంగ్రెస్ నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు భూసాని రాము, కర్నే నాగజ్యోతి, కొలుపుల శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు విజయ పాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,ప్రసాద్ రెడ్డి, బిక్షం గౌడ్, జలకం శ్రీనివాస్, నరేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,శ్రావణ్ కుమార్, ధరావత్ సోమన్న,దొంగరి శంకర్, అనిల్, నల్లపురాజు, ముద్దసాని సురేష్, మనోహర్, కిషన్ యాదవ్, అనిల్, వరప్రసాద్, వెంకన్న యాదవ్, రాజేష్, వినోద్ కుమార్,మహేష్ యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన మాజీ వార్డు సభ్యులు



**కీసర, ఏప్రిల్ 08 (జనంసాక్షి)**
అన్ని వర్గాలకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్ అన్నారు. కీసర మండలం లోని నర్సంపల్లి గ్రామం మాజీ వార్డు సభ్యులు గుండె కుమార్ కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామీడి విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కీసర మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ శర్మ, నర్సంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠా అరెస్టు

- ఆరుగురు పై కేసు నమోదు..
- చట్ట వ్యతిరేకంగా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం..
- సిఐ సర్వయ్య..



**డోర్నకల్/కురవి, ఏప్రిల్ 8 (జనంసాక్షి):**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తాట్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల తండాలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం వైద్యశాఖ అధికారులు, కురవి పోలీసులు భూక్య శివ అనే వ్యక్తి ఇంటి వద్ద స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తుండగా చాకచక్యంగా వ్యవహరించిన ఆరుగురు నిందితుల వివరాలు భూక్య శివ, సాంపేట అశోక్, పులి వీరభద్రం, పిట్టల మహేందర్, ముఠాలోని నలుగురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోగా ఇద్దరు ఆర్ఎంపీలు ధరావత్ విక్రమ్, కత్తి యుగంధర్ పరారీలో ఉన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కాన్ మిషన్, నాలుగు సెల్ ఫోన్లతో పాటు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా ఒక్కో స్కానింగ్ కి 6 నుంచి 8 వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. గతంలో వీరు మీద ఖమ్మం సూర్యాపేటలో ఇదే తరహాలో కేసులు నమోదు అయినట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈ దందా ఎప్పటినుండి నడుస్తుంది? ఇప్పటివరకు ఎంతమందికి లింగ నిజమైన చేశారు? అనే కోణంలో పోలీసులు కూపి లాగుతున్నారు. చాకచక్యంగా వ్యవహరించిన ఈ దాడిలో పాల్గొన్న డీఎంహెచ్ఓ కళావతి బాయి, స్థానిక పిహెచ్సి వైద్యురాలు స్రవంతి, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ, ఎస్సై గోపి, సిబ్బందిలను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అభినందించారు.

# 13 మంది గుడుంబా విక్రయేతరులు బైండోవర్..

**ఏటూరునాగారం,ఏప్రిల్ 08(జనంసాక్షి).**
గుడుంబా నియంత్రణలో భాగంగా ఏటూరునాగారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెంకటాపురం మండలంలో మొర్రవానిగూడెం, పాత్ర పురం, వెంకటాపురం, బెస్తగూడెం, మంగపేట మండలంలో కోటిపల్లి, రాజుపేట, బోరునర్సాపురం అలాగే ఏటూరునాగారం మండలంలో ముళ్లకట్ట గ్రామానికి చెందిన గతంలో మరియు ప్రస్తుతం కేసులో నమోదు అయినటువంటి 13 మంది వ్యక్తులన ఏటూరునాగారం, మంగపేట, వెంకటాపురం మండలాల తహసీల్దార్ల ముందు హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగింది. వారు ఇకముందు గుడుంబా తయారు చేసే అమ్మిన బైండోవర్ నిబంధనలు ఉల్లంఘున కింద వారిని రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల జరిమానా విధించబడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ రామకృష్ణ, స్టేషన్ కానిస్టేబుల్స్ నవీన్, వీరన్న శ్రీనివాస్,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మేడి గడ్డపై న్యాయ విచారణ జరపాలి..

**దోషులను శిక్షించాలి..**



**మహదేవపూర్ ఏప్రిల్ 8 (జనంసాక్షి):**
కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ల కుంగుబాటుపై న్యాయ విచారణ చేసి దోషులను శిక్షించాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య. రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు ఎస్ వీరయ్య మేడిగడ్డ( లక్ష్మి) బ్యారేజ్ పిల్లర్ల కుంగుబాటుపై పరిశీలించారు. ప్రెస్ మీట్ లో పెట్టి పాత్రికేయుల సమక్షంలో అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య. రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు ఎస్ వీరయ్య మాజీ ఎమ్మెల్యే జూ కంటి రంగారెడ్డి. మాట్లాడుతూ చరిత్రలోని అత్యధిక ఖర్చు 18 వేల కోట్ల రూపాయల మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజ్ కి ఖర్చుపెట్టింది. ఆరు టీఎంసీల నీళ్లు నిల్వ ఉంచాల్సిందని. ప్రాజెక్టు నిర్మాణంజరిగి నాలుగు దినాలు కూడా కాలేదు ఇంతలోనే కృంగి పోవడం జరిగిందని అత్యధిక బాధ్యత రహితంగా నిర్మాణం అవినీతి వల్ల ఈ లోపం జరిగిందని. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడడం వల్ల లక్షల కోట్లు దండుకోవడానికి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినారు తప్ప నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఇంజనీర్లు కాంట్రాక్టర్లు కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని నిర్మాణ లోపాలు కావచ్చు డిజైన్ లోపాలు కావచ్చు ఇంత తొందరగా బ్యారేజ్ కుంగిపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడ్డదని కేంద్ర నిపుణుల సలహాల మేరకు తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రాజెక్టుపై దృష్టి పెట్టి రైతులకు నీటిని అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వ్యవస్థాపక సభ్యులు పి సాగర్. జిల్లా కార్యదర్శి బి సాయిలు. జిల్లా కార్యవర్గ సభ్యులు పి రాజేందర్. జిల్లా కార్యవర్గ సభ్యులు జి రాజయ్య. శంకర్ శ్రీకాంత్ మల్లన్న ఎం శ్రీధర్ పాల్గొన్నారు.

# పెళ్లి కొడుకు తో పాటు ఐదుగురిపై కోడిపందాల కత్తులతో దాడి



**చెన్నూర్, ఏప్రిల్, 8 (జనంసాక్షి):**
పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కాలనీలో ఆదివారం రాత్రి 12 గంటల ప్రాంతంలో నె న్నెల కిరణ్ రిసెప్షన్ వేడుకల్లో తాగిన మైకంలో అదే కాలికి చెందిన ఆకుల శ్యామ్ కోడి పందాలు కత్తులతో దాడి చేయడం జరిగింది. డాన్స్ వేడుకలో తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి పెండ్లి కుమారుని తో సహా అడ్డు వచ్చిన మరో ఐదుగురిపై దాడి చేయడంతో కత్తిపోట్లకు గురై రక్తస్రావం తో ఉన్న వారిని చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడిలో తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మంచిర్యాల తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారిని అదుపులోనికి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది..

- యువతను, విద్యార్థులను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి..
- బీజేపీ, బీఆర్ఎస్ హటావో
- దేశ్ బచావో నినాదంతో ఎన్నికల ప్రచారం..
- కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..

**గోదావరిఖని, ఏప్రిల్ 8, (జనంసాక్షి):**
త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో యువతను, విద్యార్థులను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్ ను ఓడిద్దామని, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని,బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం గోదావరిఖని లోని భాస్కర్ రావు భవన్ లో జిల్లా అధ్యక్షుడు మానస్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లిఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్రలి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓట్ల కోసం బీజేపీ మతోన్మాద ఆటను తీవ్రతరం చేస్తోందని, మత విద్వేషాలు రెచ్చగొట్టి మూడవ సారి అధికారం లోకి వచ్చేందుకు పావులు కదుపుతోందన్నారు. 'వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో 400 సీట్లిస్తే రాజ్యాంగాన్ని హిందువులకు అనుకూలం గా మార్చేస్తాం' అంటూ మతాల మధ్య చిచ్చురేపే ప్రకటనలను బీజేపీ నాయకులు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. హిందువుల ఓట్లను కొల్లగొట్టేందు కు రాజకీయాలను అంటకడుతోందన్నారు. చాలా తెలివిగా హిందు మతంలో ఉన్న కులాల మధ్య అసమానతలను ప్రస్తావించకుండా.. మతాన్ని మాత్రమే ప్రస్తావిస్తోందన్నారు. తద్వారా మనుస్మృతిని అమలు చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. అదే జరిగితే దేశంలోని అణిచివేయబడిన కులాలకు రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమ న్యాయం దొరకనట్టే. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవన ప్రమాణాలు ప్రమాదంలో పడటం ఖాయమని వారు అన్నారు. హిందువుల లోని అధిపత్య వర్గాలు మినహా ఈ దేశంలో మిగతా కులాలు, మతస్థులు ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవించే విధంగా చేస్తున్న బీజేపీ కుటిల నీచ రాజకీయాలను దేశ పౌరులు తిప్పికొట్టాలని అన్నారు. బీజేపీ పూర్తి మెజార్టీతో అధికారంలోకి వస్తే హిడెన్ ఎజెండాగా మనుస్మృతి అమలు పార్లమెంటరీ వ్యవస్థలో ద్విసభా విధానానికి బదులుగా త్రిసభ విధానం సాధువులు, సన్యాసులతో అత్యున్నత సభగా గురుసభ ఏర్పాటు చేయడానికి దుష్ట పన్నాగాలు పన్నుతున్నారని, ఎన్నికలకు ముందు సీఏఏ అమలు చేయడమే అందుకు నిదర్శనమన్నారు.యువతను,విద్యార్థులను మోసం చేయడంలో బీజేపీ, బీఆర్ఎస్ లు సిద్ధహస్తులయ్యారని విమర్శించారు. ఒక వైపు మే నెలలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ దేశ విచ్ఛిన్నకర విధానాలను ఓటర్లపై రుద్ది మళ్ళీ అధికారాన్ని పొందాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ గత 10సంవత్సరాల కాలంలో దేశంలో ఎటువంటి మార్పులు రాలేదని, కేవలం మతోన్మాదం, కార్పొరేట్ శక్తుల అంశాలపైనే దృష్టి సారించారన్నారు. ఈ దశాబ్ద కాలంలో నిరుద్యోగం భర్తీ చేయలేనంతగా పెరిగిందని దీనికి దేశ ప్రధాని మోడీ నిరంకుశ విధానాలే కారణమని వారు దుయ్యబట్టారు. ఈ సందర్భంగా లిఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగం రవిలి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సమగ్ర యువజన విధానాన్ని అమలు చేయాలని,అందరికీ విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేస్తున్న మోడీను గద్దె దింపుదామని, మత విద్వేషాలు రెచ్చగొడుతున్న ఆర్ఎస్ఎస్, బిజెపి రాజకీయాలను ఎండగడదామని, పౌర హక్కులు కాలరాస్తూ సిబిఐ, ఇడి లను రాజకీయాలను స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్న బిజెపికి వ్యతిరేకంగా పోరాడుదామని, ఫెడరలిజం స్ఫూర్తిని దెబ్బతిస్తున్న దళిత, మైనారిటీ, ఆదివాసీ, మహిళా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న మోడీ, షాలను ఓడిద్దామని, విభజన హామీలను నెరవేర్చని మోడీని ఓడించాలన్నారు. అదే విధంగా లిఏ ఐ వై ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి మానస్ కుమార్, మార్కపూరి సూర్యలి లు సంయుక్తంగా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగులకు అన్ని రకాలుగా అన్యాయం చేసిందని, బీజేపీ బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అందుకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారన్నారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే బీజేపీ కి ఓటేసినట్టేనని వారు ఉద్ఘటించారు. రాష్ట్రంలో మత రాజకీయాల పట్ల యువత, విద్యార్థులు సైద్ధాంతిక అవగాహనను పెంపొందించుకోవాలని వారు సూచించారు. ఈ ప్రధాన డిమాండ్ల తో ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓడించడం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు.ఈ సమావేశంలో ఏ ఐ వై ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి మానస్ కుమార్, మార్కపూరి సూర్యలి రాష్ట్ర సమితి సభ్యులు తాళ్లపల్లి సురేందర్, జిల్లా సమితి సభ్యులు ఆసాల నవీన్, సాదుల శివ, దుర్గం విజయ్ కుమార్, గోషిక పవన్, ప్రీతమ్, రానవేణి సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ కోర్సుల్లో చేరితే చాలు

**ఉద్యోగ, ఉపాధి, ఉన్నత విద్య అవకాశాలు మెండు**

**బిసీ గురుకుల్లాల్లో వృత్తి విద్యాకోర్సులకు పెరుగుతున్న డిమాండ్**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** బిసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలోని సృజనాత్మకత ను వెలికితీసే కోర్సులను, ఉపాధి అవకాశాలు కల్పించే వృత్తి విద్యా కోర్సులను మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అందిస్తున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ఈ కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12వ తేదీ చివరి తేదీ. బిసి గురుకుల జూనియర్ కాలేజీల సంఖ్య పెరగడం, కొత్తగా జూనియర్ కాలేజీలు రావడంతో విద్యార్థుల అభిరుచులకు, ఆసక్తికి అనుగుణంగా, ఉపాధి అవకాశాలు కల్పించేలా వివిధ కోర్సులను ప్రవేశపెట్టారు. 2024- 2025 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ లో రెగ్యులర్ కోర్సులతో పాటు ఒకేషనల్ కోర్సులకు మంచి డిమాండ్ ఉంది. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాలేజీ నుంచి సరాసరి కార్పోరేట్ సంస్థల్లో ఉద్యోగాల్లో చేరేలా ఈ కోర్సులను రూపొందించారు.

ఇంటర్ లో అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు

- ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ (PSTT)
- కంప్యూటర్ గ్రాఫిక్స్ & యానిమేషన్ (CGA)
- అగ్రికల్చర్ & క్రాప్ ప్రొడక్షన్ (ACP)
- కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ (CGT)
- మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (MPHW)
- మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (MLT)
- ఫిజియోథెరపీ (PT)
- టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (T&H)

**ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ (PSTT)**

ప్రీ-స్కూల్ టీచర్ ట్రైనింగ్ గ్రాడ్యుయేట్లు ప్రైవేట్ పాఠశాలలు, డే కేర్ సెంటర్‌లు, ఇతర బాల్య విద్యా కార్యక్రమాలలో ఉపాధిని పొందవచ్చు. ఈ కోర్సులు అత్యంత లాభదాయకంగా ఉంటాయి. ప్రైవేట్ విద్యా రంగంలో టీచర్ ఉద్యోగాలకు పోటీ ఎక్కువగా ఉంటుంది. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ రంగంలో, ప్రీ-స్కూల్ టీచర్ ట్రైనింగ్ గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ పాఠశాలలు, ప్రీప్రైమరీ, క్రెచ్ మరియు ప్రభుత్వం నిర్వహించే ఇతర విద్యా కార్యక్రమాలలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కేవలం ఉపాధి మార్గం గానే కాకుండా టీచింగ్ రంగంలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే వారికి ప్రీ-స్కూల్ టీచర్ కోర్సు ఉపయోగపడుతుంది.

భారతదేశంలోని అనేక విశ్వవిద్యాలయాలు బాల్య విద్య, బ్రిడ్జ్ కోర్సుతో కూడిన కమ్యూనిటీ సైన్స్, చైల్డ్ సైకాలజీ మరియు సంబంధిత రంగాలలో అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తున్నాయి. ఈ కోర్సులు ఎంచుకున్న విద్యార్థులు జ్ఞానం, నైపుణ్యాలను పొందేందుకు వీలుగా కరిక్యులం ఉంటుంది. ఈ కోర్సు అధునాతన కెరీర్ అవకాశాలను కొనసాగించడానికి అవకాశాన్ని అందిస్తాయి. అంతేకాదు మాంటిస్సోరి ఎడ్యుకేషన్, వాల్డోర్ఫ్ ఎడ్యుకేషన్ మరియు రెగ్గియో ఎమిలియా ఎడ్యుకేషన్ వంటి ప్రత్యేక రంగాలలో అనేక సర్టిఫికేషన్ మరియు డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. టీచర్ రంగాన్ని కెరీర్‌గా



ఎంచుకోవాలనుకునేవారికి ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్‌ను మించిన కోర్సులేదు.

**కంప్యూటర్ గ్రాఫిక్స్ & యానిమేషన్ (CGA)**

కంప్యూటర్ గ్రాఫిక్స్ అండ్ యానిమేషన్ రంగం అత్యంత ఆశాజనకమైన, డైనమిక్ పరిశ్రమ, ఇది ఇటీవల మన దేశంలో అద్భుతమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో ఇంటర్మీడియట్ వృత్తి విద్య అనేది అనేక రకాల కెరీర్ అవకాశాలను కొనసాగించడానికి అవసరమైన నైపుణ్యం, జ్ఞానంతో వ్యక్తులను సన్నద్ధం చేస్తుంది. కంప్యూటర్ గ్రాఫిక్స్ అండ్ యానిమేషన్‌లో ఇంటర్మీడియట్ వృత్తి విద్య తర్వాత గ్రాడ్యుయేట్‌లకు విస్తృతమైనవి, వైవిధ్యమైనవి కెరీర్ అవకాశాలు ఉన్నాయి. ఈ కోర్సు పూర్తి చేసిన వారు UI/UX డిజైనర్లు, యానిమేటర్లు, గ్రాఫిక్ డిజైనర్లు, వెహికల్ డిజైనర్లు, ప్రొడక్ట్ డిజైనర్లు, ఇంటీరియర్ డిజైనర్లు మరియు ఆర్ట్ డైరెక్టర్లుగా ఉద్యోగాలను పొందవచ్చు. అడ్వర్ టైజ్ మెంట్, చలనచిత్రం ,టెలివిజన్, వీడియో గేమ్ డెవలప్‌మెంట్, వెబ్‌సైట్ డిజైన్‌తో సహా అనేక రకాల పరిశ్రమల్లో నిపుణులకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయి. ఈ రంగంలో ఉన్నత విద్యను అభ్యసించ డానికి ఆసక్తి ఉన్నవారు, బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (BFA), ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (IITలు) అందించే ప్రత్యేక కోర్సులతో సహా అనేక విశ్వ విద్యాలయ స్థాయి కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

కంప్యూటర్ గ్రాఫిక్స్ మరియు యానిమేషన్‌లో ఇంటర్మీడియట్ వృత్తి విద్య అనేక రకాల కెరీర్‌లకు తలుపులు తెరుస్తుంది. ఉపాధి అవకాశాలు, విశ్వవిద్యాలయ స్థాయి కోర్సుల పరిశ్రమలోని ప్రత్యేక ప్రాంతంలో తమ నైపుణ్యాలను మరియు నైపుణ్యాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంలో సహాయపడతాయి. ఈ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం డిమాండ్ పెరుగుతూనే ఉంది, ఇది డిజిటల్ ఆర్ట్స్‌లో కెరీర్‌పై ఆసక్తి ఉన్న ఎవరికైనా పరిగణించదగిన ఉత్తేజకరమైన మరియు లాభదాయకమైన రంగంగా మారుతుంది. IITS UI/UX డిజైన్, యానిమేషన్, విజువల్ మీడియా, ప్రోడక్ట్ డిజైన్ మరియు ఇండస్ట్రియల్ డిజైన్‌తో సహా UCEED పరీక్ష ద్వారా IIT డిజైనింగ్‌కు సంబంధించిన ప్రత్యేక కోర్సులలో చేరవచ్చు. డిజైన్, యానిమేషన్ వృత్తిని కొనసాగించాలనే ఆసక్తి ఉన్నవారికి ఇది అద్భుత మైన ఎంపిక. గ్రాఫిక్ డిజైన్ మరియు ఇలస్ట్రేషన్‌పై దృష్టి పెడతాయి. ప్రోగ్రామ్ 3D మోడలింగ్, గేమ్ డిజైన్ మరియు వర్చువల్ రియాలిటీ తదితర వివిధ అంశాలలో నైపుణ్యం పెంచుకోవచ్చు.

**అగ్రికల్చర్, క్రాప్ ప్రొడక్షన్ (ACP)**

వ్యవసాయ రంగంపై యువతలో పెరుగుతున్న ఆసక్తి మేరకు ఈ కోర్సును రూపొందించారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి బిఎస్సీ అగ్రికల్చర్ చేసేందుకు అవకాశం ఉంటుంది. అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ లో అనేక ఉద్యోగాల్లో చేరేందుకు అర్హత సాధిస్తారు.

**కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ (CGT)**

కమర్షియల్ గార్మెటంట్ టెక్నాలజీ కోర్స్ పూర్తి చేసిన తర్వాత అనేక ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటాయి. సొంతంగా బొటిక్ ఏర్పాటు చేసుకోవచ్చు. సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్‌గా టైలరింగ్ యూనిట్స్ ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఫ్యాషన్ డిజైనింగ్ కెరీర్ పై ఆసక్తి ఉన్నవారు ఉన్నత విద్య కోర్సుల్లో బి ఎఫ్ టి (ఫ్యాషన్ టెక్నాలజీ), బిఈడి (బ్యాచిలర్ ఆఫ్ డిజైనింగ్ ), కమ్యూనిటీ సైన్స్ కోర్సులో చేరవచ్చు. కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ పూర్తి చేసిన తర్వాత ప్రవేట్ , గవర్నమెంట్ సెక్టార్ లో కూడా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయి

**మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (MLT)**

మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్య కోర్సుల్లో చేరవచ్చు. మెడికల్ స్ట్రీమ్ కోర్సులో ప్రవేశం సులభం అవుతుంది. బి డి ఎస్ వెటర్నరీ, ఫార్మసీ కోర్సు, బిఎస్సి నర్సింగ్ కూడా చేయొచ్చు దాంతో పాటు బీఎస్సీ కోర్సెస్ జనరల్ కోర్సెస్ కూడా చేయొచ్చు.

**మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (MPHW)**

ఈ కోర్సు పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్య కోర్సు బి.ఎస్సీ(నర్సింగ్) జనరల్ నర్సింగ్ కోర్సుల్లో చేరవచ్చు. ప్రైవేట్, గవర్నమెంట్ సెక్టార్ లో ఎఎన్ఎం గా చేరవచ్చు. వీటితో పాటుగా ఫిజియోథెరపీ (PT), టూరిజం & హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (T&HM) తదితర కోర్సులు ఉపాధి, ఉన్నత విద్య అవకాశాలను అందించేందుకు వీలుగా రూపొందించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో అత్యధిక డిమాండ్ ఉన్న ఈ కోర్సులను బిసీ జూనియల్ గురుకుల కాలేజీల్లో అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా ఉపయోగించుకోవచ్చు. ఈ కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్ష రాసేందుకు వీలుగా ఆన్లైన్ https://mjptbcwreis.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 040 - 23328266 నెంబర్ ను సంప్రదించాలి.

## ఈ నెల 10న 2కె రన్

**హైదరాబాద్, ఏప్రిల్8 (జనంసాక్షి) :** ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ఓ టర్లలో అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగం పల్లి జోన్ లో ఈనెల 10న 2కె రన్ నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఏప్రిల్ 10న ఉదయం 6 గంటలకు 2కె రన్ కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ నుండి ప్రారంభమై, హైటెక్స్ రోడ్ మెటల్ చార్మినార్ వరకు వెళు తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా 2కె రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటాలని, వివిధ శాఖల అధికారులతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 2కె రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని జోనల్ కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో సి ఇ ఓ వికాస్ రాజ్, జి హెచ్ ఏం సి కమిషనర్ రోనాల్డ్ రోస్, జాయింట్ సి ఇ ఓ సర్ఫరాజ్ అహ్మద్ ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, తదితరులు పాల్గొంటారని జోనల్ కమిషనర్ తెలిపారు.



**తెలంగాణ సచివాలయంలో విధ్యా శాఖ సెక్రెటరీ బుర్రా వెంకటేశంని కలిసి కాకతీయా యూనివర్శిటీ కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యకు పరిష్కారం కోరారు. ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ కూడా వివరించారు.**

## అత్తాపూర్లో రెచ్చిపోయిన గంజాయి గ్యాంగ్

**ఇంటి పరిసరాల్లో గంజాయి సేవించొద్దు అన్నందుకు రాళ్లతో , కర్రలతో దాడి**



**రాజేంద్రనగర్, ఎప్రిల్ 8(జనం సాక్షి) :** మా ఇంటి పరిసర ప్రాంతాల్లో గంజాయి సేవించోద్దు అని అనడంతోనే అన్నదమ్ములైన ఇరువురిపై రెచ్చిపోయిన గంజాయి గ్యాంగ్. ఈ సంఘటన ఆదివారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ హాసన్ నగర్, మహమ్మద్ నగర్, బిస్మిల్లా హెూటల్ పరిధిలో చోటుచేసుకుంది. హసన్ నగర్ లోని ఓ ఇంటి వద్ద కాలక్షేపంగా గడుపుతూ గంజాయి సేవిస్తూ ఉండడం గమనించిన ఇద్దరు అన్నదమ్ములు గంజాయి గ్యాంగ్ ను ఇక్కడ గంజాయి సేవించోద్దు అని నిలదీయడంతో వెంటనే కొద్దిసేపట్లోనే గంజాయి మత్తులో వీరంగం. రాళ్లతో, కర్రలతో వారి ఇంటి పై , వారిపై దాడి చేసి వీరంగం సృష్టించి భయభ్రాంతులకు గురి చేశారు. దీంతో బాధితులు అత్తాపూర్ పిఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ గంజాయి గ్యాంగ్ పై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు : బాధితులు**

హసన నగర్లో అడ్డగోలుగా గంజాయి సేవిస్తున్నా కేటుగాళ్లు అడ్డు అదుపు లేకుండా రోడ్ల పైనే గంజాయి సేవిస్తున్న రౌడీ గ్యాంగ్ పట్ల గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోకుండా వ్యవహరించారని బాధితులు వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఇప్పటికైనా పోలీసులు గంజాయి గ్యాంగ్ పై దృష్టి సారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు వాపోయారు.

## విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు

**ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలి**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**




**మేడిపల్లి (జనంసాక్షి) :**


తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా దోపిడీ చేస్తున్నాయని ఫీజుల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నరని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు. సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం ఉప్పల్ డిపో కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చిన్న అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందని ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు,ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజులంటు లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని తెలంగాణ లో కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ, ఇతర విద్యాసంస్థలకి విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడం ద్వారా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా విద్యా వ్యాపారం చేస్తున్నారని, ఒకే కళాశాల అనుమతి పేరు మీద పదుల సంఖ్యలో కళాశాలలు నడుపుతున్నారని, ఇప్పటికే ఇంటర్ బోర్డు విద్యార్థులకు సెలవులు ప్రకటించినప్పటికీ , వారి ఆదేశాలను తుంగలో తొక్కుతూ .. కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు పూర్తిగా వారి కబంధ హస్తాల్లో చిక్కుకొని వారు చేస్తున్న ఆగడాలకు మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం పటిష్ఠంగా అమలు చేయకుండా గత ప్రభుత్వం కాలయాపన చేయడం జరిగింది. పాఠశాల విద్య ఫీజుల నియంత్రణపై తిరుపతి రావు కమిటీ వేసి దాని విషయాలు బహిర్గతం చేయలేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థని పూర్తి ప్రక్షాళన చేసి, ఫీజుల నియంత్రణపై, కార్పోరేట్ విద్యాసంస్థల ఆగడాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, ఆఫీస్ బేరర్లు అరవింద్, సాయి పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కాలేజిల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోండి

**చివరి తేదీ ఏప్రిల్ 12.. ఏప్రిల్ 28న ప్రవేశ పరీక్ష**

**విద్యార్థులకు ఉచిత విద్యా, భోజనవసతి ఉంటుంది**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ మహాత్మా జ్యోతిబాపులే బీసీ సంక్షేమ (ఎంజేపీటీబీసీడబ్ల్యూ), ఎస్సీ (టీఎస్‌డబ్ల్యూ) సంక్షేమ, ఎస్టీ (టీటీడబ్ల్యూ) సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందుకు సంబంధించి డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష- ఆర్‌డీసీ సెట్-2024 నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ద్వారా డిగ్రీ కోర్సుల కు అడ్మిషన్లు జరుగుతాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన అభ్యర్థులు ఏప్రిల్ 12వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. బి.సి. సంక్షేమ గురుకుల సొసైటీలో 15 బాలుర కళాశాలలు, 15 మహిళా కళాశాలలు, ఎస్సీ సంక్షేమ గురుకుల సొసైటీలో 26 మహిళా కళాశాలలు, ఎస్టీ సంక్షేమ గురుకుల సొసైటీలో 6 బాలుర కళాశాలలు, 15 మహిళా కళాశాలలు కలవు. 2024 వ సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ఈ పరీక్ష రాయడానికి అర్హులు. డిగ్రీలో ప్రవేశం కొరకు ఆయా కళాశాలలో B. A.(HPS, EPSPA, EPH, HEP, EPP, HPE, HES, IREP, PPGEP), B.Com( CA, BA, G), B.Sc (MPC, MPCs, MSCs, BZC, MBZC, MPG, MSDs, BZG, BTBCC, MECs, BBCC, NZC, MSAI&ML,



MBZG, BBTC, ANPHBC) కోర్సులు కలవు. వీటితో పాటు BHMCT, BBA, BFT కోర్సులు కూడా అందుబాటులో కలవు. ప్రతి కోర్స్ లో 40 సీట్లు కలవు. ఈ గురుకుల కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు పూర్తి ఉచితంగా విద్యా, భోజన వసతి అందిస్తారు. అలాగే యూనిఫామ్స్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ మొదలైన సదుపాయాలు అందించబడును. దాంతో పాటు కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యావకాశాలు అందుకునేలా విద్యార్థులను సంసిద్ధులుగా చేస్తారు. అలాగే ప్రాంగణ నియామక అవకాశాలు కల్పించడం జరుగుతుంది. కావునా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఆయా కోర్సులలో చేరుటకు విద్యార్థులు ఆన్లైన్ లో tsrdccet.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏప్రిల్ 21 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. TGRDC CET 2024 ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న జరగనుంది.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



**హైదరాబాద్ బ్యూరో (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని కోరుకుంటున్నట్లు కాసాని తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్రం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆకాంక్షించారు.

## సీఎం కాన్వాయ్ కారు టైర్ పగిలింది



**మొయినాబాద్, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లోని ఒక వాహనానికి త్రుటిలో ప్రమాదం తప్పింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి కోడంగల్ వెళ్లే సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడ సమీపంలోకి రాగానే సీఎం కాన్వాయ్‌లోని ఓ ల్యాండ్ క్రూజర్ కార్ టైర్ పగిలింది. పగిలిన టైరు మార్చి మళ్లీ వాహనాన్ని కొడంగల్ పోనించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## నగర ప్రజలకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :**

తెలుగు సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపాలని నగర ప్రజలు ఆనందోత్సవాల తో క్రోధి నామ సంవత్సరంలో ప్రశాంతంగా జీవించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రార్థించారు.

# రూ.11-62,203 విలువ గల ఇతర వస్తువులు సీజ్

**జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ఓ టర్లలో అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగం పల్లిజోన్‌లో ఈనెల 10న 2కె రన్ నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఏప్రిల్ 10న ఉదయం 6 గంటలకు 2కె రన్ కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ నుండి ప్రారంభమై, హైటెక్స్ రోడ్ మెటల్ చార్మినార్ వరకు వెళుతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా 2కె రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటాలని, వివిధ శాఖల అధికారులతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 2కె రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని జోనల్ కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో సి ఇ ఓ




వికాస్ రాజ్, జి హెచ్ ఏం సి కమిషనర్ రోనాల్డ్ రోస్, జాయింట్ సి ఇ ఓ సర్ఫరాజ్ అహ్మద్ ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, తదితరులు పాల్గొంటారని జోనల్ కమిషనర్ తెలిపారు. జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాల ద్వారా ఆదివారం ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం ఆరు గంటల వరకు గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 7,30,400/- నగదు, 11,62,203/- రూపాయల విలువ గల ఇతర వస్తువులను, 386.73 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. నగదు, ఇతర వస్తువుల పై 8 పిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కరించినట్లు, 4 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. 12 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 12 కోట్ల 69 లక్షల 71 వేల 620 రూపాయల నగదు, ఒక కోటి 85 లక్షల 22వేల 705 రూపాయల విలువ గల ఇతర వస్తువులు పట్టుకుని సీజ్ చేసినట్లు రోనాల్డ్ రోస్ తెలిపారు. 19,767.6 లీటర్ల మద్యం పట్టుకుని 144 కేసులు నమోదు చేసి 138 మందిని అరెస్ట్ చేశామని, నగదు ఇతర వస్తువులపై 288 ఫిర్యాదులు రాగా పరిశీలించి పరిష్కరించామని,189 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేశారని , 2421 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 2,77,88,800/-, పోలీస్, ఐటీ వారు రూ. 9,76,03,130/-, ఎస్ ఎస్ టీ బృందాల ద్వారా 15 లక్షల 79 వేల 690 రూపాయల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
9 ఏప్రిల్ 2023
తెలంగాణ















Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370